## అయ్యప్పమాల ధరించిన ఎస్సైకి మెమో

అయ్యప్ప మాల ధరించిన ఎస్సైకి మెమో జారీ చేయడంపై గోషామహల్ శాసనసభ్యుడు రాజాసింగ్ తీవ్రంగా స్పందించారు. పోలీసు శాఖపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అయ్యప్ప దీక్ష సమయంలోనే పోలీసులకు నియమ నిబంధనలు గుర్తుకు వస్తాయా అని ప్రశ్నించారు. ముస్లిం పోలీసులకు ఇచ్చిన స్వేచ్ఛ హిందూ పోలీసులకు ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు.


# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక






సూర్యాపేట | బుధవారం | 26-11-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:304 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## ఢిల్లీలో వాయు కాలుష్యం

- ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం
- కాలుష్యానికి కారణమయ్యే వాహనాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశం
- విద్యుత్ వాహనాలను విస్తృతపరిచే చర్యలు ముమ్మరం చేయాలని సూచన

న్యూఢిల్లీ,నవంబర్25,(నిజం చెప్తుతాం)
దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం తీవ్ర స్థాయికి చేరుకోవడంపై ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) ఆందోళన వ్యక్తం చేసింది. ఢిల్లీలో వాయు నాణ్యత ప్రమాదకరంగా పడిపోతున్న నేపథ్యంలో పీఎంవో రంగంలోకి దిగింది.




## టీ20 వరల్డ్ కప్ షెడ్యూల్ విడుదల

- భారత్, శ్రీలంక సంయుక్త ఆతిథ్యం
- ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు మెగా టోర్నీ
- గ్రూప్-ఏలో భారత్, పాకిస్థాన్ జట్లు

న్యూఢిల్లీ,నవంబర్25,(నిజం చెపుతాం)
ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న టీ20 ప్రపంచకప్ 2026 షెడ్యూల్‌ను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మంగళవారం అధికారికంగా ప్రకటించింది. భారత్, శ్రీలంక దేశాలు సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న ఈ మెగా టోర్నమెంట్, 2026 ఫిబ్రవరి 7వ తేదీన ప్రారంభమై మార్చి 8న జరిగే ఫైనల్‌తో ముగియనుంది.ఇటీవలే 2024లో ఛాంపియన్‌గా నిలిచిన భారత జట్టు, డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో ఈ టోర్నీలో అడుగుపెట్టనుంది.




## రాష్ట్రంలో 'ఏపీ-లింక్' ఏర్పాటు

- ఏపీ లాజిస్టిక్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపీ-లింక్) ఏర్పాటుకు సీఎం ఆమోదం
- పోర్టులు, ఎయిర్‌పోర్టులు, రోడ్లు సహా ఐదు కీలక రంగాల అనుసంధానం

అమరావతి,నవంబర్25,(నిజం చెప్తుతాం)
ఆంధ్రప్రదేశ్‌లో లాజిస్టిక్స్ రంగాన్ని బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. "ఏపీ లాజిస్టిక్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్" (-ఏపీ లింక్) ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మంగళవారం నాడు సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఈ మేరకు ఆయన ఆమోదం తెలిపారు.



### అయోధ్యలో వైభవంగా రామాలయ

# ధ్వజారోహణం

### ప్రధాని మోదీ, భగవత్ చేతుల మీదుగా ధ్వజారోహణం

- అయోధ్య రామ మందిరంపై కాషాయ పతాకం ఆవిష్కరణ
- ప్రధాని మోదీ, మోహన్ భగవత్ చేతుల మీదుగా ధ్వజారోహణ ఉత్సవం
- పారాచ్యూట్ నిపుణుడిచే ప్రత్యేకంగా తయారైన 22 అడుగుల జెండా
- మందిర నిర్మాణ పూర్తికి గుర్తుగా ఈ కార్యక్రమం
- రామ దర్బార్, సప్త మందిరాల్లో ప్రధాని ప్రత్యేక పూజలు

రామజన్మభూమి ఆలయ నిర్మాణం పూర్తి కావడంతో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) చీఫ్ మోహన్ భగవత్ ఇవాళ ఆలయ శిఖరంపై పవిత్ర కాషాయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ 'ధ్వజారోహణ్ ఉత్సవ్' కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా పాల్గొన్నారు.

నవంబర్25,(నిజం చెపుతాం)
ఈ వేడుకతో ఆలయ నిర్మాణ ప్రక్రియ సంపూర్ణమైంది.ఆలయం కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ జెండా 22 అడుగుల పొడవు, 11 అడుగుల వెడల్పు ఉంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు చెందిన ఒక పారాచ్యూట్ నిపుణుడు దీన్ని తయారు చేశారు. సుమారు 2 నుంచి 3 కిలోల బరువుండే ఈ జెండా, ఎత్తైన ప్రదేశాల్లో బలమైన గాలులను సైతం తట్టుకునేలా రూపొందించబడింది. శ్రీరాముడి సూర్యవంశ వారసత్వానికి ప్రతీకగా సూర్యుడి చిహ్నంతో పాటు ఓం, కోవిదార వృక్షం గుర్తులు ఈ జెండాపై ఉన్నాయి.అంతకుముందు ప్రధాని మోదీ, భగవత్ వేద మంత్రోచ్చారణల మధ్య శ్రీరామ దర్బార్ గర్భగృహంలో శ్రీరామ లల్లాకు ప్రత్యేక పూజలు చేశారు. అయోధ్యకు చేరుకున్న ప్రధానికి ఘన స్వాగతం లభించింది. సాకేత్ కాలేజీ హెలిప్యాడ్ వద్ద సీఎం యోగి ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ప్రధాని రోడ్‌షోలో పాల్గొని ఆలయ ప్రాంగణానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా ప్రధాని ఆలయ ప్రాంగణంలోని సప్త మందిరాలను కూడా సందర్శించారు. మహర్షి వశిష్ఠ, విశ్వామిత్ర, అగస్త్య, వాల్మీకి, అహల్య, నిషాదరాజ గుహ, మాతా శబరిలకు అంకితం చేసిన ఈ ఆలయాల్లో ప్రార్థనలు చేశారు.

### ఆఫ్ఘనిస్థాన్‌పై

# పాకిస్థాన్ దాడులు

### మళ్లీ భగ్గుమన్న ఆఫ్ఘన్-పాక్ సరిహద్దు- పది మంది మృతి




నవంబర్25,(నిజం చెపుతాం)
ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ మధ్య మరోసారి ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. నిన్న అర్ధరాత్రి ఆఫ్ఘన్‌లోని ఖోస్ట్ ప్రావిన్స్‌పై పాకిస్థాన్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ డ్రోన్ దాడుల్లో నివాస గృహాలు ధ్వంసం కాగా, 9 మంది చిన్నారులు సహా మొత్తం 10 మంది మరణించినట్లు తాలిబన్ ప్రభుత్వం ధ్రువీకరించింది.

### డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్

# సమావేశాలు

### ఈ నెల 30న అఖిలపక్ష భేటీ

- పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు సర్వం సిద్ధం
- సభ సజావుగా సాగేందుకు కేంద్రం కసరత్తు
- ఓటర్ల జాబితా సవరణ అంశంపై కేంద్రాన్ని నిలదీసేందుకు సిద్ధమవుతున్న ప్రతిపక్షాలు



న్యూఢిల్లీ,నవంబర్25,(నిజం చెపుతాం)
డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. సభా కార్యకలాపాలు సజావుగా సాగేలా చూసేందుకు అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చింది. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు నవంబర్ 30వ తేదీన ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ భేటీలో ప్రభుత్వం చర్చకు తీసుకురావాలనుకుంటున్న బిల్లులు, ఇతర ముఖ్యమైన అంశాలపై విపక్షాలకు వివరించి, వారి సహకారం కోరనుంది. డిసెంబర్ 1 నుంచి 19వ తేదీ వరకు జరగనున్న ఈ శీతాకాల సమావేశాల్లో మొత్తం 15 సిట్టింగ్‌లు ఉంటాయి.

## దూసుకొస్తున్న 'సెన్యార్' తుపాను

బంగాళాఖాతంలో మరో తుపాను ముంచుకొస్తోంది. మలేషియా, మలక్కా జలసంధి పరిసరాల్లో ఏర్పడిన అల్పపీడనం రానున్న 48 గంటల్లో దక్షిణ బంగాళాఖాతంలో తుపానుగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) మంగళవారం ప్రకటించింది. ప్రస్తుతం పశ్చిమ వాయవ్య దిశగా కదులుతున్న ఈ వ్యవస్థ, రాబోయే 24 గంటల్లో అండమాన్ సముద్రంలో వాయుగుండంగా బలపడనుంది.



## హిడ్మా ఎన్‌కౌంటర్‌పై ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు

- ఈ ఘటనపై పిటిషన్ దాఖలు చేసిన న్యాయవాది కె.విజయ్ కిరణ్
- నవంబర్ 18న మారేడుమిల్లిలో ఘటన

ఆంధ్రప్రదేశ్‌లోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఈ నెల 18న జరిగిన హిడ్మా ఎన్‌కౌంటర్ ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌పై సమగ్ర విచారణ జరపాలని కోరుతూ న్యాయవాది కె. విజయ్ కిరణ్ జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ)ను ఆశ్రయించారు.



### తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత

# మనపై ఉంది

- రూ.4 లక్షల కోట్లకు పైగా భూకుంభకోణం చేయాలని చూస్తున్నారని ఆరోపణ
- రేవంత్ రెడ్డి తన మునిమనవలు కూర్చుని తిన్నా తరగని ఆస్తి వెనుకేసుకోవాలని చూస్తున్నారని విమర్శ
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,నవంబర్25,(నిజం చెపుతాం)
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకే దెబ్బతో అదానీ, అంబానీలను దాటిపోవాలని చూస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పారిశ్రామిక వాడల భూములను విక్రయించి రూ. 4 లక్షల కోట్లకు పైగా భూకుంభకోణానికి పాల్పడాలని చూస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి తమ మునిమనవలు, వారి మునిమనవలు కూడా కూర్చుని తిన్నా తరగని ఆస్తిని వెనుకేసుకోవాలనే దురుద్దేశంతోనే ఈ భూకుంభకోణానికి తెరలేపారని అన్నారు.తక్కువ ధరకు 9,292 ఎకరాలను ధారాదత్తం చేసే కుట్రలు జరుగుతున్నాయని ఆయన ధ్వజమెత్తారు.




### తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు

# నోటిఫికేషన్

- వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని
- నేటి నుంచి అమల్లోకి ఎన్నికల నియమావళి
- డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్

హైదరాబాద్,నవంబర్25,(నిజం చెపుతాం)
తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని సాయంత్రం మీడియా సమావేశంలో ఎన్నికల వివరాలను వెల్లడించారు. మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. నోటిఫికేషన్ విడుదలైనందున తక్షణమే ఎన్నికల నియమావళి అమల్లోకి వస్తుందని ఆమె స్పష్టం చేశారు. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్ జరుగుతుందని ఆమె తెలియజేశారు.ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరుగుతుందని, ఆ తర్వాత మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతామని ఆమె అన్నారు.

# డి.సి.సీ.లో బీసీ ఎస్‌సిలకు అన్యాయం

**- బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకేట పోశెట్టి**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 25 (నిజం చెపుతాం)ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షపదవిలో బీసీ, ఎస్ సి. సామాజిక కులాల వారికి తీవ్ర అన్యాయం జరిగినది. మొత్తం నాలుగు జిల్లాలో ఇద్దరు ఒకరు ఆదివాసీ మహిళా మరొకరు గిరిజన లంబాడీ సామాజిక కులాలకు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నాము. అదే కోణంలో మిగతా రెండు జిల్లాల్లో బీసీ కి ఒకటి ఎస్ సి కి ఒకటి ఇవ్వాలి కానీ మిగతా రెండు జిల్లాల్లో బీసీలు ఎస్ సి లు లేరని కాంగ్రెస్ పార్టీ వాళ్ళు నిర్ధారించుకున్నారు.కావున మనల్ని విస్మరించిన కాంగ్రెస్ పార్టీ కి మనం కూడా విస్మరిద్దాం ఓట్లద్వార మనల్ని అవమాన పరచిన అధికార పార్టీ కి స్తానిక ఎన్నికలల్లో 42 శాతం రిజర్వేషన్ల కూడా ఇవ్వకుండా అన్యాయం చేసినందుకు,అదే విధంగా బీసీలో ఉప వర్గీకరణ చేస్తామని బీసీలోని అన్ని సేవా కులాలు వృత్తి కులాల వారిని ఐతే మొత్తం గా మరిచి పోయింది మనలని గుర్తించే పార్టీలకు మనం గుర్తిద్దాం,లేని ఎడల జనరల్ సీట్లలో మనమే స్వతంత్రంగా పోటీ చేసి గెలిచి మన ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పుద్దాం అని తెలంగాణ బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకేట పోశెట్టి ఇరోజు పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఒక వేల కాంగ్రెస్ పార్టీ కి బీసీల మీద నిజాయతీ చిత్త శుద్ధి ఉంటె ఎన్నికలను వాయిదా వేసి, డిసెంబర్ నెలలో జరగనున్న శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో బీసీ బిల్లు పెట్టమని అఖిల పక్ష నాయకులను డిల్లీకి తీసుకెళ్లి 9వ సెడ్యూల్ లో చేర్చిన తర్వాతే స్తానికఎన్నికలు నిర్వహించాలని, సుంకేట పోశెట్టి డిమాండ్ చేశారు

# సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత - ఆడే గజేందర్



నేరడిగొండ నవంబర్ 25(నిజం న్యూస్, ప్రతినిధి )సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు మంగళవారం ఆడే గజేందర్ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ మండల కేంద్రానికి చెందిన వేముల సంధ్య రాణి గారికి రూ. 60,000/-, గుడిహత్నూర్ మండలంలోని డొంగర్గవ్ గ్రామానికి చెందిన దశరథ్ గారికి 60,000/-, నేరడిగొండ మండలంలోని కుప్టి గ్రామానికి చెందిన పుష్పాల 40,000/-, వాగ్దారికి చెందిన చౌహాన్ బిక్కు కి 20,000/-, వాంకిడికి చెందిన ఫిర్దోష్ బేగంకు 40,000/-, ఇచ్చోడ మండలంలోని మల్యాలకు చెందిన భూతి రుచితకు 10500/- కు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను ఆడే గజేందర్ అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆడే వసంతరావు కుమారి పిఏసిఎస్ చైర్మన్ మందుల రమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, శ్రీరామోజీ నారాయణ మురళిగౌడ్, మాధవ్ ససాని మారుతి కుర్మే మహేందర్,భోజన్న, నాగేందర్, గజ్జల అశోక్, షేక్ అలీ,ఎండి సద్దాం, నాయకులు తదితరులున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా కృషి చేస్తా**
**- పుట్టిన ఊరు బిడ్డగా గ్రామ అభివృద్ధి నా బాధ్యత**



నేరడిగొండ నవంబర్ 25( నిజం న్యూస్, ప్రతినిధి ):నెరడిగొండ మండలంలోని రాజురా గ్రామంలో ఈరోజు ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ మరియు ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు హాజరయి 54 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. అదేవిధంగా మండల మహిళ సంఘాలకు రూ. 3,03,00,000/- ల వడ్డీ లేని రుణాల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. ఎవరు అధైర్యపడొద్దని ఊరి బిడ్డగా అందరికి అండగా ఉంటానని తన కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంచాయతీ రిజర్వేషన్‌లో బీసీలకు తీవ్ర అన్యాయం



నేరడిగొండ నవంబర్ 25 (నిజం న్యూస్ ప్రతినిధి ): పంచాయతీ రిజర్వేషన్ లలో నేరడిగొండ మండలంలో గల 32 స్థానాలకు గాను ఎస్టీలకు 18, ఎస్సీలకు 02, జనరల్ 12 స్థానాలు కేటాయించగా బీసీలకు ఒక్క స్థానాన్ని కూడా కేటాయించకుండా తీవ్ర అన్యాయం జరిగిందని బీసీ నాయకులు మండిపడ్డారు. మంగళవారం నేరడిగొండ మండలంలో వారు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సాబ్లే సంతోష్ సింగ్ మాట్లాడుతూ ఇటీవల కేటాయించిన పంచాయతీ రిజర్వేషన్ లలో 23% రిజర్వేషన్ ప్రకారం గతంలో బీసీలకు మండలంలో 8 స్థానాలు కేటాయించగా, నేడు 42% అని చెప్పి ఒక్క స్థానం కూడా కేటాయించకుండా,ఉన్న స్థానాలను తీసివేశారని, ఇది బీసీల పట్ల జరుగుతున్న అన్యాయానికి నిదర్శనమన్నారు. నేరడిగొండ మండలంలోనే కాకుండా జిల్లాలోని బజార్ హత్నూర్, మావల, సాత్నాల, సోనాల, సిరికొండ మండలాల్లో కూడా ఒక్క గ్రామపంచాయతీ కూడా బీసీలకు కేటాయించలేదన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే ఈ రిజర్వేషన్ల అంశాన్ని పునః పరిశీలించి, సవరించాలని తమకు చట్టబద్ధంగా కేటాయించాల్సిన 23 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు సాబ్లే సంతోష్ సింగ్, దిలీప్, మనోజ్, భావ్ సింగ్, ప్రశాంత్, దుర్గేష్ తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి నవంబర్ 25 (నిజం చెపుతాం)నారాయణఖేడ్ మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో మంగళవారం రోజు మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి ధ్యేయంగా ఇందిరా మహిళా శక్తి పథకం కింద తెలంగాణ మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...

తెలంగాణలో కోటి మంది మహిళలకు కోటి చీరలను పంపిణీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది నవంబర్ 19( ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు ఈ చీరలు రాజన్న సిరిసిల్ల కరీంనగర్ హనుమకొండ జిల్లాలోని చేనేత కార్మిక సంఘాల ఇందిరా మహిళ శక్తి చొరవ కింద తయారు చేస్తున్నాయి స్థానిక చేనేత పరిశ్రమ ఉపాధి కల్పిస్తున్నాయి 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు (రేషన్ కార్డుతో సంబంధం లేకుండా) ఆధార్ కార్డు ప్రణాళికంగా పంపిణీ చేస్తున్నారు మహిళా సంఘాల సభ్యులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కోటి మంది మహిళలకు కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో స్వయం ఉపాధితో పాటు వ్యాపారంగంలో మహిళలకు సహకారం అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, తుర్కపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాలకవీడు మండల రిజర్వేషన్ల పట్ల పునఃపరిశీలన చేయాలి



హుజూర్ నగర్ నవంబర్ 25 నిజం చెపుతాం న్యూస్ నల్ల కండువాలతో మోకాళ్లపై ధర్నా చేసిన బీసీ నేతలు

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా ఇటీవల ఆర్డిఓ కార్యాలయం కేంద్రంగా ఏర్పాటు చేసిన రిజర్వేషన్ల ప్రక్రియలో బీసీలకు జరిగిన అన్యాయం పట్ల అధికారులు పునః పరిశీల చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు మంగళవారం నాడు హుజూర్నగర్ లోని ఆర్డీవో కార్యాలయం ముందు బీసీ హక్కుల సాధన సమితి మరియు బీసీ జేఏసీల ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణ రాష్ట్రంలోని పలు బీసీ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు జరుపుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం 22 శాతం బీసీ రిజర్వేషన్తో ముందుకెళ్లాలని నిర్ణయించిన నేపథ్యంలో అప్పటికే బీసీ లకు ఎంతో అన్యాయం జరుగుతున్నప్పటికీ బీసీలు నిరసన తెలియజేస్తూ ఆందోళన కొనసాగిస్తూ జీవో నెంబర్ 46 ప్రతులను దగ్ధం చేస్తూ తమ అభిప్రాయాన్ని వెల్లడిస్తున్న తరుణంలో సూర్యాపేట జిల్లా పాలక వీడు మండలంలో మరింత చిత్రమైన పరిస్థితి నెలకొన్నదని మండలంలో 22 గ్రామపంచాయతీలు ఉండగా కనీసం బీసీలకు ఒక్క స్థానాన్ని కూడా రిజర్వేషన్ ద్వారా కేటాయించలేదని అందువల్ల చేసిన తప్పిదాన్ని గమనించి జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని పాలకవీడు మండల రిజర్వేషన్లు మరొకసారి పునః పరిశీలన చేయాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ.... బీసీలు చేస్తున్న ధర్మ పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తప్పనిసరిగా ఈ విషయంలో విజయం సాధించి తీరుతామని మండల వ్యాప్తంగా ఒక బీసీ కి కూడా రిజర్వేషన్ కేటాయించకపోవడం ఏమిటని అసలు ఏం జరిగిందో ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య, జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ బీసీ జేఏసీ నాయకులు అవిరేండ్ల నాగేంద్రబాబు, బీఎస్పీ నాయకులు కొండమీది నరసింహారావు అమరారపు వెంకటేశ్వర్లు కొండా నాయక్ సజ్జాపురం మాజీ సర్పంచ్ నరసింహ బీసీ హక్కుల సాధన సమితి పాలకీడు మండల అధ్యక్షుడు పేరూరి నాగయ్య సోమగాని కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# గంట్లవెల్లి గ్రామంలో అట్టహాసంగా ఇందిరమ్మ చీరల పంపిణీ






షాద్ నగర్ నవంబర్ 25 (నిజం చెపుతాం)

ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని గంట్లవెల్లి గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్య క్రమాన్ని స్థానిక మహిళ సంఘాల నేతల కాంగ్రెస్ నేతలు, అధికారులు, తో కలిసి ఇందిరమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కు గ్యాస్ సిలిండరు, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు ఇప్పటికే అమల్లో ఉన్నాయని వివరించారు. కోటి మహిళలను కోటీశ్వరులు చేయడం లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని, మహిళలను ఆర్థికంగా మరింత బలపడేలా ప్రభుత్వ ప్రణాళికలు చేస్తోందని వెల్లడించారు. మహిళలకు వడ్డీలేని రుణాలు, పెట్రోల్ బంకుల యాజమాన్యం, సోలార్ ప్లాంట్లు, ఆర్టీసీ బస్సుల యాజమాన్యం వంటి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. 18 ఏళ్లు దాటిన అర్హులైన ప్రతి మహిళకు చీర అందేలా పర్యవేక్షణ జరుగుతోందన్నారు.ఈ కార్యక్రమంలో గంట్లవెల్లి గ్రామ సంఘం అధ్యక్షురాలు మిద్దె నవనీత, బుక్ కీపర్ పబ్బుల లక్ష్మి,మాజీ ఉప సర్పంచ్ మూడవత్ భాస్కర్, మాజీ వార్డ్ నెంబర్ %వీణ% బాబా,గ్రంధాలయ కమిటీ డైరెక్టర్ ఎంబడి అనిల్ కుమార్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ %ూ జ% సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చారకొండ యాదయ్య,%వీణ% తోఫిక్,, చారకొండ నర్సిములు, , బాదేపల్లి మధు, సాదిక్ అలీ, సిరిగి ఆంజనేయులు తదితరులు పాలుగోన్నారు..

# రంగారెడ్డి జిల్లా నుంచి యువతకు జాతీయ గౌరవం'యూనిటీ మార్చ్' కోసం రాజు శెట్టి కురుమ, అవినాష్ రెడ్డి ఎంపిక



శేరిలింగంపల్లి,నవంబర్ 25 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - యువజన శక్తి, జాతీయ ఏకతను ప్రతిబింబించే ప్రతిష్టాత్మక 'యూనిటీ మార్చ్'కు రంగారెడ్డి జిల్లా నుంచి రాజు శెట్టి కురుమా మరియు అవినాష్ రెడ్డి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వ యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహిస్తోంది. దేశం యొక్క గొప్ప సంస్కృతి, సంప్రదాయ వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తూ "యూనిటీ ఇన్ డైవర్సిటీ %-% ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" సందేశంతో ఈ యాత్ర చేపట్టబడుతోంది. ఈ ప్రతిష్టాత్మక మార్చ్ మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో జరుగనుంది. ఈ యాత్రకు మరింత ప్రతిష్టను తీసుకురావడానికి, పాల్గొనబోయే యువతతో పాటు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా భాగస్వామ్యం కానున్నారు. దీనివల్ల దేశ వ్యాప్తంగా యువతకు ఇది అరుదైన, జీవితాంతం గుర్తుండిపోయే అవకాశం అవుతుంది. రంగారెడ్డి జిల్లాను ప్రాతినిధ్యం వహిస్తూ ఎంపికైన రాజు శెట్టి కురుమ మరియు అవినాష్ రెడ్డి, ఈ అవకాశంపై ఆనందం వ్యక్తం చేస్తూ, జాతీయ ఏకత సందేశాన్ని ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు.

# నేలకు వరిగున విద్యుత్ స్తంభాలు

**- పొంచి ఉన్న ప్రమాదం**
**- అధికారులకు మొరపెట్టుకున్న స్పందన కరువు**



కేశంపేట నవంబర్ 25 (నిజం చెపుతాం)కేశంపేట గ్రామానికి వెళ్లే ప్రధాన విద్యుత్తు లైన్ స్తంభాలు నేలకు వరిగి ప్రమాద భరితంగా మారడంతో స్థానిక విద్యుత్ అధికారులకు మొరపెట్టుకున్న స్పందన కరువైనదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మండల పరిధిలోని బొదునంపల్లి గ్రామానికి వెళ్లే 11 కెవి విద్యుత్ లైన్ కేశంపేట నుండి గ్రామానికి వచ్చే మార్గంలో చాలా స్తంభాలు నేలకు వరిగి ప్రమాద భరితంగా ఉండడంతో గ్రామస్తులు స్థానిక విద్యుత్ అధికారులకు సరిచేయాలని మొరపెట్టుకున్నారు. ఈ సంవత్సరం వర్షాకాలంలో భారీ వర్షాలకు విద్యుత్ స్తంభాలు విరిగిపోయి గ్రామానికి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. గ్రామానికి విద్యుత్తు సరఫరా అయ్యే విద్యుత్ లైన్ ను సరిచేయాలని నాటి నుండి గ్రామస్తులు అధికారులను కోరుతున్న పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. గత 40 సంవత్సరాల క్రితం భోదునం పల్లి, లే మామిడి, నిడుద వెల్లి గ్రామాలకు విద్యుత్ లైన్ ను ఏర్పాటు చేశారు. స్తంభాలు పురాతనం కావడంతో మాటిమాటికి విరిగిపోతున్నట్లు ఆరోపిస్తున్నారు. పురాతన స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులను ఎమ్మెల్యే ఆదేశించిన పనులు ప్రారంభం కాకపోవడంతో గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామానికి సరఫరా అయ్యే విద్యుత్ కు అంతరాయం కలగకుండా చూడాలని కోరుకుంటున్నారు.

# తోట దేవి ప్రసన్నకు శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ వినోద్



భద్రాచలంనవంబర్ 25 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,కాంగ్రెస్ కమిటీ జిల్లా కాంగ్రెస్ నూతన అధ్యక్షురాలిగా తోట దేవి ప్రసన్న ఎన్నికైన సందర్భంగా భద్రాచలం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు మార్కెట్ వినోద్ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం కొత్తగూడెంలోని దేవి ప్రసన్న నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ పార్టీ ఆశయాల కోసం నిజాయిగా నిరంతరం ఒక సైనికురాలిగా కష్టపడిన ఒక మహిళను పార్టీ గుర్తించి ఎంతో ప్రతిష్ట గల జిల్లా బాధ్యతలు అందించడం అభినందనీయమన్నారు. ఆయన వెంట యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళ ఉన్నతి -తెలంగాణ ప్రగతి, ఇందిరా మహిళా శక్తి

**- వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే**

భద్రాచలం నవంబర్ 25(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం మండలం, గిరిజన అభ్యుదయ హాల్ నందు ఏర్పాటు చేసిన గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (డి.ఆర్.డి.ఏ) ఆధ్వర్యంలో మహిళలు ఉన్నతి – తెలంగాణ ప్రగతి, ఇందిరా మహిళా శక్తి ద్వారా నియోజకవర్గ స్థాయి వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిరుపేద మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో మంచి పథకాలను అందిస్తుంది. భద్రాచలం నియోజకవర్గంలో మహిళలకు స్వయం సహాయక సంఘాల ద్వారా బ్యాంకు లింకేజీ ద్వారా రుణాల పంపిణీ భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాలకు అక్షరాల 1 కోటి 51 లక్షలు (1,51,00,000) రూ,,లు, వెంకటాపురం , వాజేడు మండలాలకు 16 లక్షల 63 వేల 938 (16,63,938) రూ,,లు చెక్కులను మహిళ సంఘాలకు అందజేశారు.మన నియోజకవర్గ డ్వాక్రా మహిళలందరి తరుపున రాష్ట్ర ముఖ్యమంత్రి




ఎనుముల రేవంత్ రెడ్డి,కి, ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లుభట్టి విక్రమార్క,కి, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ(సీతక్క)కి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,ని స్థానికులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అడవిని దారుణంగా ధ్వంసం చేస్తూ రహదారి నిర్మాణం

**- అధికారులు మౌనం ఎందుకు?**
**- లింగంపల్లి రమేష్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగూరు నవంబర్ 25 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం కమలాపురం గ్రామం నుండి హనుమాన్ ఆలయం వరకు రథం గుట్ట వెంబడి అడవిని కొల్లగొడుతూ అక్రమంగా రహదారిని నిర్మిస్తున్నారని స్థానిక నాయకుడు లింగంపల్లి రమేష్ తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రహదారిని నిర్మిస్తోంది ఎవరు? వారికి అండగా నిలుస్తున్నది ఎవరు? ఇంత భారీ స్థాయిలో జరుగుతున్న అడవి నరికి, విధ్వంసంపై అధికారులు మరియు ప్రజాప్రతినిధులు మౌనం పాటించడానికి అసలు కారణం ఏమిటని ప్రశ్నలు లేవనెత్తారు. లింగంపల్లి రమేష్ మాట్లాడుతూ“అడవి చట్టాలు సాధారణ ప్రజలకు మాత్రమేనా? నిరుపేదలు పుల్లల కోసం అడవికి వెళ్లి చిన్న చెట్టును నరికినా ఫారెస్ట్ అధికారులు వెంటనే కేసులు పెడుతున్నారు. అయితే ఇంత భారీగా అడవిని నరికేస్తున్న వారిపై చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది” అని మండిపడ్డారు.ఈ అడవి ధ్వంసం వెనుక బడా రాజకీయ నాయకుల ప్రమేయం ఉందా? లేక అధికారులు స్వయంగా నిర్లక్ష్యం వల్ల చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారా? అనే విషయంపై మండల ప్రజల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఇప్పటికైనా అధికారులు



అప్రమత్తమై అడవి నరికించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ధ్వంసమైన ప్రాంతంలో వెంటనే పునర్వనీకరణ (ప్లాంటేషన్) చేపట్టాలని రమేష్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ విషయాన్ని కేంద్ర అటవీ శాఖ మంత్రి సురేష్ ప్రభు దృష్టికి తీసుకెళ్లేందుకు, ప్రజల సహకారంతో పెద్ద స్థాయిలో ఉద్యమాలు చేపట్టేందుకు భారతీయ జనతా పార్టీ సిద్ధంగా ఉందని హెచ్చరించారు.

# ఐటీడీఏ భద్రాచలం ఎదుట నిరసన ప్రదర్శనను విజయవంతం చేయండి


**- బి.రాజు టి.పి.టి.ఎఫ్**
**- రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి**
**- తెలంగాణ ప్రోగ్రెస్ వ్ టీచర్స్ ఫెడరేషన్ సహకారంతో**

భద్రాచలం నవంబర్ 25(నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఏ జి హెచ్ ఎస్ కే రేగి పల్లి 1.దుమ్ముగూడెం నందు ది. 25/ 11/ 2025 మధ్యాహ్నం భోజనం గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ పని చేసిన పండిట్ పీటలకు అప్గ్రేడేషన్ చేయాలని ప్రమోషన్ ఇవ్వాలని సి ఆర్ టి లకు మరియు డైలీ వేజ్ వర్కర్లక మినిమం టైం స్కేల్ ఇవ్వాలని ఫ్లెక్సీ తో నిరసన ప్రదర్శన చేయడం జరిగింది ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ సభ్యులు హిందీ పండిట్ గ్రేడ్ 2 గూగులోత్. నరేష్ గారు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి పరిధిలోని తెలుగు పండిట్ మరియు హిందీ పండిట్లకు వ్యాయామ ఉపాధ్యాయులకు అప్డేట్రేషన్ పూర్తయి సంవత్సరకాలం అయినా గాని గిరిజన సంక్షేమ శాఖలో పండిట్ పీఈటీల వ్యాయామ ఉపాధ్యాయుల ఆఫ్ గ్రేడేషన్ చేయకపోవడం చాలా బాధాకరమని ట్రైబల్ వెల్ఫేర్ టీచర్లు కూడా తెలంగాణ రాష్ట్రంలోనే పనిచేస్తున్నామని ఈ రాష్ట్రంలో ఏ ప్రభుత్వ జీవో





విడుదలైన విద్యా శాఖలో అందరికీ వర్తించేలా ఉన్నప్పటికీ ట్రైబల్ వెల్ఫేర్ లో వర్తింప చేయడానికి వచ్చిన ఇబ్బంది ఏమిటో అర్థం కావట్లేదని ఇప్పటికైనా గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు ట్రైబల్ మినిస్టర్,చొరవ తీసుకుని సమస్యలు పరిష్కరించాలని కోరారు అదేవిధంగా సమస్యల పరిష్కారం కోసం జరిగే నిరసన ప్రదర్శనకు పండిట్స్ మరియు పిఈటిలు సి ఆర్ టి లు డైలీ వేజ్ వర్కర్లు 26 నవంబర్ 2025 ఉదయం 10 గంటల ప్రారం భం సకాలంలో హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జి లతా, డి సుజాత,మురళి, ఉమామహేశ్వరరావు, పి శ్రీనివాసరావు, ఐ సరిత, భీముడు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వృక్షాన్ని రాత్రికి రాత్రే మాయం చేశారు



**- నిద్రావస్థలో పంచాయతీ అధికారులు..**

చర్ల నవంబర్ 25 (నిజం చెపుతాం) పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అంటూ మొక్కలు పెంచేందుకు ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చిస్తుంటే వాటి సంరక్షణ చూసుకోవాల్సిన పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే అరోపణలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.. అధికారుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో ఈ సంఘటన చూస్తే ఇట్టే అర్థమవుతుంది..రాత్రి 10 గంటల వరకు కనిపించినచెట్టు తెల్లవారిసరికి హతమయిపోయింది ఇంత జరుగుతున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోలేదంటే విదల పట్ల ఎంత నిర్లక్ష్యం చూపుతున్నారు అర్థమవుతుంది. అది ఎక్కడో కాదు అంబేద్కర్ సెంటర్ టీ స్టాల్ పక్కన ఉన్న 15 సంవత్సరాల క్రితం నాటిన మొక్క పెద్ద వృక్షమై ప్రజలకు నీడనిస్తోంది అలాంటి చెట్టును నిర్ధాక్షణంగా నరికి వేశారు అయినా పంచాయతీ అధికారులు ఇప్పటివరకు దానిపై దృష్టి పెట్టక పోవడంలో అంతర్యాయం ఏమిటో అర్థం కాని పరిస్థితి అధికారులకు పోన్ చేసి చెప్పితే తప్ప పట్టించుకోరా విధి నిర్వహణలో నిర్లక్ష్యం చూపుతున్నారు దీన్నిబట్టి అర్థం అవుతోంది అధికారులు విధుల నిర్వాహణ తీరు అర్థమవుతోంది ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి తోకల సురేష్. మండల



పంచాయతీ అధికారి ఎంపిఓ హజరత్ వలీకి ఫోన్ చేసిన సమాధానం లేకపోవడంతో మండల పరిషత్ అధికారి ఎంపీడీవో ఈదయ్యను ఫోన్ ద్వారా వివరన అడగగా. మా దృష్టికి రాలేదని వెంటనే

చెట్టు నరికిన వారిపై చర్యలు తీసు ఉంటామని నోటీస్ పంపిస్తామని నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు 15 సంవత్సరాలు ప్రజలకు నీడనందిస్తున్న చెట్టును నరికినందుకుగాను చెట్టుకు బదులు ఐదు మొక్కలు నాటే విధంగా ఐదువేల రూపాయలు జరిమానా విధిస్తామని వారిపై చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు.

# మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకించండి

**- నవంబర్ 26న నిరసన ర్యాలీలు జయప్రదం చేయండి...**
**- కేంద్ర కార్మిక రైతాంగ వ్యవసాయ కార్మిక సంఘాలు..**

భద్రాచలం నవంబర్ 25(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, వ్యవసాయ కార్మిక విధానాలకు వ్యతిరేకంగా అమలు చేస్తున్న విధానాలను ఖండించాలని, ఇటీవల తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లు వలన కార్మికులు నష్టపోతారని దీనికి వ్యతిరేకంగా దేశంలో ఉన్న కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి బండారు శరత్ బాబు, ఐ ఎన్ టి యు సి నాయకులు సింగు, ఏఐటీయూసీ నాయకులు మా రెడ్డి శివాజీ, పి ఓ డబ్ల్యు నాయకులు కెచ్చల కల్పన లు కోరారు. సిపిఐఎం కార్యాలయంలో జరిగిన అఖిలపక్ష కార్మిక, రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు సమావేశం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ చట్టాల వలన ఇప్పుడున్న ఎనిమిది గంటల పని విధానం స్థానంలో 10 నుంచి 12 గంటలో పనిచేయవలసి వస్తుందని అదేవిధంగా ఉద్యోగ భద్రత కోల్పోతారని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని,కనీస మద్దతు ధర చట్టం చేయాలని



డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు సమగ్ర శాసనం చట్టం తీసుకురావాలని అన్నారు.ఈ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వామపక్ష కార్మిక , మరియు ఐ ఎన్ టి యు సి, టిఆర్ఎస్ కార్మిక సంఘం మరియు ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రేపు నవంబర్ 26వ తారీఖున నిరసన ప్రదర్శనలు చేయాలని పిలుపు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా రేపు భద్రాచలం పట్టణంలో అంబేద్కర్ సెంటర్ నుంచి అఖిలపక్ష కార్మిక సంఘాల, వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించి సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించడం జరుగుతుంది. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ నాయకులు ఎర్రం శెట్టి వెంకట రామారావు, నకరికంటి నాగరాజు, సంద్రా భూపేందర్, టిఆర్ఎస్ కార్మిక విభాగం నాయకులు చిట్టి మల్ల అనిల్ పాల్గొన్నారు.

# ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కి మోక్షం ఎప్పుడో.

**- అల్లాడి పౌల్ రాజ్**



భద్రాచలం నవంబర్ 25(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:స్థానిక గోల్డ్ స్మిత్ కాలనీ నందు నిర్మాణం చేపట్టిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ కి మోక్షం ఎప్పుడో అని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా భద్రాచల పట్టణంలో గోల్డ్ స్మిత్ కాలనీ నందు నిర్మిస్తున్న ఎస్సీ కమిటీ హాల్ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ సున్నం రాజయ్య, ప్రత్యేక నిధులతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ పనులు చేపట్టి ఇప్పటికి సంవత్సరాలు గడుస్తున్న పూర్తి కాకపోవడం బాధాకరమని అన్నారు. ఎస్సీ కమ్యూనిటీ ప్రజలు శుభకార్యాలు చేసుకోవాలంటే బయట ఫంక్షన్ హాల్ లో వేలాది రూపాయలు ఖర్చు అవుతుందని, ఎస్సీ కమ్యూనిటీ ప్రజలు వేలాది రూపాయల ఖర్చుతో ఫంక్షన్ చేసుకునే పరిస్థితి లేదు కాబట్టే ప్రభుత్వం ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు నిధులు కేటాయించిందని, త్వరగా యస్సీ కమ్యూనిటీ హాల్ పూర్తి చేయమని కాంట్రాక్టర్లకు చెప్పిన కాంట్రాక్టర్ డబ్బుల ఆశతో కమ్యూనిటీ హాల్ పూర్తి చేయకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎస్సీ కమ్యూనిటీ హాల్ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కమ్యూనిటీ హాల్ ముందు నిరసన దీక్షలకు సిద్ధమత్వాన్ని హెచ్చరించారు.

# కళ్యాణ్ లక్ష్మి,షాదీముబారక్, చెక్కులను పంపిణీ చేసిన :అంబటి వెంకటేశ్వరరావు.

చింతకాని నవంబర్ 25 నిజం చెపుతాం తెలంగాణ ఉప ముఖ్యమంత్రి స్థానిక శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫారసుతో మంజూరైన కళ్యాణ లక్ష్మి,ముబారక్ చెక్కులను చింతకాని మండల పరిషత్ కార్యాలయంలో.. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 40 మందికి, నాలుగు లక్షల రూపాయల చెక్కలను మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం అంబటి వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో మహిళలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. ఆర్టీసీ ఉచిత బస్సు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళా సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం పని చేస్తుందని, తెలంగాణలో 18 సంవత్సరాల నిండిన అక్క, చెల్లెమ్మలకు చీరలు పంపిణీ చేస్తుందన్నారు. ఈ ప్రజాపాలన



ప్రభుత్వాన్ని ఆదరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో.. ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు, తహసిల్దార్ బాబ్జి ప్రసాద్, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బందెల నాగార్జున,ఎస్కె కాసిం, మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్లు కొప్పుల గోవిందరావు, కూరపాటి తిరీష, రెవెన్యూ సిబ్బంది ఆర్.ఐ లు జగదీష్, ఏకవీర, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# సుచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 28వ తేదీన ‘సంకల్ప్ దివాస్’...

**-ఫారెస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియా” పద్మశ్రీ జాదవ్ పయెంగ్ కు సంకల్ప్ కిరణ్ పురస్కారం.**
**-ఈ వేడుకకి మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.**

సోమాజిగూడ, నవంబర్ 25(నిజం చెప్తాం): సుచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 28వ తేదీన ‘సంకల్ప్ దివాస్’ కార్యక్రమం జరగనుంది. మానవతావాది, వ్యాపారవేత్త లయన్ డాక్టర్ వై. కిరణ్, ప్రతి సంవత్సరం నవంబర్ 28న ‘సంకల్ప్ దివాస్’ను నిర్వహిస్తున్నారు. అదే ఆనవాయితీని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నారు. సమాజ సేవే లక్ష్యంగా ‘సుచిరిండియా ఫౌండేషన్’ను స్థాపించింది సుచిరిండియా గ్రూప్. ఈ సంస్థ ఎన్నో గొప్ప కార్యక్రమాలు నిర్వహిస్తూ, సమాజానికి తమ వంతు సేవ చేస్తుంది. అలాగే సమాజానికి విశేష సేవ చేస్తున్న ప్రముఖులని గుర్తించి, వారిని సత్కరించడంలోనూ సుచిరిండియా ఫౌండేషన్ ముందుంటుంది. సుచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే ‘సంకల్ప్ దివాస్’కి ఎంతో విశిష్టత ఉంది. ఈ కార్యక్రమం ద్వారా ప్రముఖుల సేవలను గుర్తించి వారిని ‘సంకల్ప్ కిరణ్ పురస్కారం’తో సత్కరిస్తుంటారు. దాదాపు రెండు దశాబ్దాలుగా, ప్రతి ఏడాది గొప్ప మానవతా వాదులను గుర్తించి వారిని సత్కరిస్తున్నారు. వారిలో అన్నా హజారే, కిరణ్ బేడీ, సుందర్‌లాల్ బహుగుణ, సందీప్ పాండే, జోకిన్ అర్పుతం, మేరీ కోమ్ వంటి ఎందరో ప్రముఖులు ఉన్నారు. ఈ సంవత్సరం ‘సంకల్ప్ దివాస్’లో “ఫారెస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియా” పద్మశ్రీ జాదవ్ పయెంగ్ ను ‘సంకల్ప్ కిరణ్ పురస్కారం’తో సత్కరించనున్నారు. నవంబర్ 28వ తేదీన సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ లోని మౌంటైన్ హైట్స్, శిల్పారామం, హైటెక్ సిటీ లో ‘సంకల్ప్ దివాస్’ కార్యక్రమం ఘనంగా జరగనుంది. ఈ వేడుకకి మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. లయన్ డాక్టర్ వై. కిరణ్ ప్రతి ఆలోచన, ప్రతి అడుగు సమాజ సేవ గురించే ఉంటుంది. ఆయన ఆలోచన నుంచి పుట్టినదే ‘సంకల్ప్ దివాస్’. ‘సుచిరిండియా ఫౌండేషన్’ తలపెట్టిన ‘సంకల్ప్ దివాస్’ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం.. ఆపదలో ఉన్న వారిని ఆదుకొని, వారికి మెరుగైన జీవితాన్ని అందించడం. ప్రస్తుత ఆకలిని తీర్చే నిత్యావసర వస్తువులను అందించడం మొదలుకొని, భవిష్యత్ కి బాటలు వేసే వస్తులను అందించడం వరకు ‘సంకల్ప్ దివాస్’ చేస్తోంది. అనాథ పిల్లలను, బాల కార్మికులను, పేద విద్యార్థులను గుర్తించి వారి చదువుకి కావాల్సిన సహాయసహకారాలను అందిస్తుంది. లయన్ డాక్టర్ వై. కిరణ్ ప్రతి ఆలోచన, ప్రతి అడుగు సమాజ సేవ గురించే ఉంటుంది. ఆయన ఆలోచన నుంచి పుట్టినదే ‘సంకల్ప్ దివాస్’. ‘సుచిరిండియా ఫౌండేషన్’ తలపెట్టిన ‘సంకల్ప్ దివాస్’ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం.. ఆపదలో ఉన్న వారిని ఆదుకొని, వారికి మెరుగైన జీవితాన్ని అందించడం. ప్రస్తుత ఆకలిని తీర్చే నిత్యావసర వస్తువులను అందించడం మొదలుకొని, భవిష్యత్ కి బాటలు వేసే వస్తులను అందించడం వరకు ‘సంకల్ప్ దివాస్’ చేస్తోంది. అనాథ పిల్లలను, బాల కార్మికులను, పేద విద్యార్థులను గుర్తించి వారి చదువుకి కావాల్సిన సహాయసహకారాలను అందిస్తుంది.

# సేవ్ భీమన్న గుట్ట" నినాదంతో నిర్మల్‌లో ముదిరాజుల రిలే నిరాహార దీక్ష





– పవిత్ర భీమన్న గుట్ట రక్షణ కోసం సమాజం ఏకతాటిపై అధికారుల స్పందన కోరుతూ నిరసన

నవంబర్ 25 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)భీమన్న గుట్ట అనేది పూర్వం నుండి తాత తండ్రులు ముదిరాజులు సాగు చేసుకునే గుట్టపై పండ్లు ఫలహాలు పండిస్తూ గుట్టను ఆధారంగా చేసుకున్న ముద్దిరాజులు ఈరోజు అన్యాక్రాంతానికి గురైందని రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు

నిర్మల్ జిల్లా ముదిరాజు సమాజంలో అత్యంత పుణ్యస్థలంగా భావించే భీమన్న దేవుడు కొలువైన నిర్మల్ భీమన్న గుట్ట ఇటీవల అన్యాక్రాంతిలో పడిపోతుందన్న ఆరోపణలతో ఉద్రిక్తత నెలకొంది. కొంతమంది వ్యక్తులు గుట్టను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తూ, జెసిబితో మట్టిని తొలగించడం, అడవి మార్గాలను తవ్వి చెరిపివేయడం వంటి చర్యలు చేపడుతున్నారని ముదిరాజు సంఘాలు ఆరోపిస్తున్నాయి.

ఈ సమస్యను ఇప్పటికే ఎన్నోసార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా పూర్తి పరిష్కారం లభించకపోవడంతో ముదిరాజు సమాజం నిర్మల్ ఆర్డీవో కార్యాలయం ముందు శాంతియుత రిలే నిరాహార దీక్ష ప్రారంభించింది

అధికారుల హామీలే గాని, పరిష్కారం లేదని ఆరోపణ:

కలెక్టర్, ఆర్డీవో,ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సహా పలువురికి సమస్య గురించి వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ, హామీలు తప్ప చర్యలు కనిపించడం లేదు"అని సంఘ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

దీక్ష స్థలానికి చేరుకున్న పతన సీఐ ప్రవీణ్ కుమార్, ముదిరాజు నాయకులతో చర్చించారు. సమస్యను శాంతియుత చర్చల ద్వారా పరిష్కరించేందుకు పై అధికారులకు నివేదిక అందిస్తాం. త్వరలో సానుకూల చర్యలు తీసుకునేలా చూస్తాం" అని ఆయన హామీ ఇచ్చారు.

న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది: ముదిరాజు నాయకులు

సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ భీమన్న గుట్ట మా ఆరాధ్య స్థలం, మా సమాజ ఆత్మగౌరవ ప్రతీక. ఎన్నిసార్లు అధికారులకు వివరించినా సమస్యను సీరియస్‌గా తీసుకోలేదు. అందుకే మేము శాంతియుత నిరాహార దీక్షను ప్రారంభించాం న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు" అని స్పష్టం చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో ప్రముఖులు, నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాటకారి సాయన్న ముదిరాజ్, జిల్లా నాయకులు సుంకరి సాయి, సుంకరి రాజేష్, దొంతుల చంద్రశేఖర్, సుంకరి ఆనంద్, మొగిలి రాములు, బోదారపు నరేష్, దాసరి శంకర్, ఏపూరి ప్రమోద్, తెంబుర్ని మాజీ సర్పంచ్ దత్తు, ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో హాజరై ముదిరాజుల పోరాటానికి సంఘీభావం తెలిపారు.

సమాధానమే లక్ష్యం ప్రజల ఆవేదనకు స్పందించాలి:

భీమన్న గుట్ట రక్షణ కోసం సమాజం మొత్తం ఒకటై పోరాడుతుండగా, ఈ సమస్యపై అధికారులు త్వరితగతిన స్పందించాలని, పవిత్ర స్థలాన్ని కాపాడాలన్నది ముదిరాజుల డిమాండ్. ఈ నిరాహార దీక్ష కొనసాగుతుండగా, సమస్య పరిష్కారంపై ఇప్పుడు అందరి దృష్టి నిలిచింది.

# అవార్డు పొందినందుకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుభాభినందనలు తెలిపిన జిల్లా ఎస్పి జి జానకి షర్మిల

నవంబర్ 25 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)అవార్డు పొందినందుకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌ను అభినందించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్జలసంచాయ్%–%జనభాగీదారీ అవార్డును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఇటీవల న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ చేతుల మీదుగా స్వీకరించిన సందర్భంగా, గురువారం సాయంత్రం కలెక్టరేట్ చాంబర్‌లో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీ ఫైజాన్ అహ్మద్‌ను కూడా ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కేక్ కట్ చేయించి అభినందనలు తెలిపారు. జిల్లాకు ఇలాంటి ప్రతిష్టాత్మక అవార్డు లభించడం పట్ల ఎస్పీ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి దిశగా ఇటువంటి విజయాలు



మరింత వేగం తీసుకొస్తాయి. ముమ్ముందు ఇంకా రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తూ, జిల్లా ప్రతిష్టను మరింత ఎత్తుకు తీసుకెళ్లేందుకు పోలీసు శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తాం" అని తెలిపారు.

# బతకడని ఆశలు వదిలేసారు..

**- యువ డాక్టర్లు బ్రతికించారు..**

**- బతుకునిచ్చిన వైద్యులకు దండాలు..ఆశలు వదిలేశారు**



చర్ల నవంబర్ 25( నిజం చెపుతాం) కుటుంబ సభ్యులు బంధువులు బతకడని ఆశలు వదిలేసిన చర్ల చి.హెచ్. సి వైద్యుల లు నన్ను బతికించారని. చర్ల మండలంలోని జిపి పల్లి గ్రామానికి చెందిన విస్సా రంగారావు తెలిపారు. వైరల్ ఫీవర్. కిడ్నీలు పూర్తిగా పాడై కామెర్లు రక్త కణాలు తగ్గిపోవడంతో కోమాలోకి పోవడంతో ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు వారం రోజులుగా వైద్యులు సాయి వర్ధన్. రామ్




కుమార్ వైద్య చికిత్సలు నిర్వహించి ఎట్ట కేలకు బ్రతికించారని రోగి విస్సా రంగారావు తెలిపారు.– బతుకు నిచ్చిన వైద్యులకు దండాలు..– కుటుంబ సభ్యులు బంధువులు హైదరాబాద్ ఖమ్మం ఆసుపత్రులకు తరలించి లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి బతకడని ఆశలు వదిలి వేసారు చర్ల సిహెచ్ సి బతికించిన వైద్యులకు దండాలని వైద్యులు నన్ను బతికించారని బతికించిన వైద్యులకు దండాలని విస్సారంగ రావు తెలిపారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు




**- ఇనప బీరువా వాటర్ ఫిల్టర్ బహుకరణ**

నేరేడుచర్ల, నవంబర్ 25/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల మండలం, పెంచికల్ దిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంగళవారం వివిధ రకాల వస్తువులు అందించి దాతలు వితరణ చూపారు. 2005 – 2006 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల బృందం 20000 రూపాయల ఖర్చు చేసే రెండు ఇనుప బీరువాలను పాఠశాలకు బహూకరించారు.హైదరాబాదులో స్థిరపడిన పెంచికల్ దిన్నె గ్రామానికి చెందిన రిటైర్డ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిరికొండ కృష్ణ వారి తల్లిదండ్రులైన సిరికొండ వెంకటలక్ష్మి, తిరుపతయ్య గార్ల జ్ఞాపకార్థం పదివేల రూపాయల ఖరీదు చేసేహొహొవాటర్ డిస్పెన్సర్ నుహొహొబహుకరించారు. ఈ సందర్భంగా దాతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పల్లెపంగు నాగరాజు, షేక్ గౌస్,షహొప్పల్లి రాజశేఖర్, సిరికొండ కృష్ణ, గ్రామ పెద్దలు వల్లంశట్ల లచ్చయ్య, ధూపాటి శ్రావణ సంధ్య, నర్సింగ్ స్వాతి, ఉపాధ్యాయులు టి రాఘవరెడ్డి, ఎల్ గోపయ్య, కె ఆర్ శ్యాంసుందర్రావు, ఎస్ అనిల్ కుమార్,కె సైదులు, బి లింగయ్య, ఎం శ్రీనివాసరెడ్డి, బోధ నేతల సిబ్బంది నవీన్ కుమార్, బాబా తదితరులు పాల్గొన్నారు.

# ప్యాడీ డ్రైయ్యర్ ధాన్యం అరబెట్టే యంత్రమ ట్రయల్ రన్ ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ విజయలక్ష్మి నర్సింహా రావు

నేరేడుచర్ల, నవంబర్ 25/నిజం చెపుతాం న్యూస్: వ్యవసాయ మార్కెట్ కమిటీ మార్కెట్ యార్డు నేరేడుచర్ల ఆవరణలో మంగళవారం ప్యాడీ డ్రైయ్యర్ (ధాన్యం ఆరబెట్టే యంత్రము) యొక్క ట్రయల్ రన్ ప్రకాష్ అగ్రి టూల్స్ హైదరాబాద్ ప్రొప్రయిటర్: చంద్ర మోహన్ రెడ్డి వారి టెక్నీషియన్ నిర్వహించబడింది. ఈ ట్రయల్ రన్ లో ఒక బ్యాచ్ వరి ధాన్యము అనగా 2.5 టన్నులు డ్రై చేయడం జరిగింది. ఒక బ్యాచ్ వరి ధాన్యము డ్రై చేయుటకు 2 గంటల సమయం పడుతుంది 20 లీటర్ల డీజిల్ ఇంధనం ఖర్చు అవుతుంది. ఇట్టి కార్యక్రమములో వ్యవసాయ మార్కెట్ కమిటీ నేరేడుచర్ల చైర్ పర్సన్ శ్రీమతి బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహ రావు వైస్ చైర్మన్ తాళ్ల సురేశ్ రెడ్డి, కార్యదర్శి సన్నీ మార్కెట్ సిబ్బంది



రైతులు ఆర్. కిరణ్, ఉపేందర్, వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్లు, పగిడి నవీన్, సమత, పి. అమృతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమికోన్నతస్థాయిపాఠశాలల కాంప్లెక్స్ సమావేశం

నేరేడుచర్ల, నవంబర్ 25/నిజం చెపుతాం న్యూస్: మూడు మండలాల పరిధి ఉన్నత పాఠశాలల భౌతికశాస్త్ర ఉపాధ్యాయ కాంప్లెక్స్ సమావేశం పిఎంశ్రీ జిల్లాపరిషత్‌ఉన్నత పాఠశాల నేరేడుచర్లనందు మంగళవారం నిర్వహించారు ఇట్టి సమావేశంలో ప్రధానంగా ప్రయోగశాల కృత్యాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు పాఠ్యాంశాల్లోని ప్రయోగాలను విద్యార్థులతో ప్రభావంతంగా నిర్వర్తింపజేసేందుకు ఉపాధ్యాయులు చర్చించారు ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ ప్రయోగశాల కృత్యాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయని అన్నారు కార్యక్రమంలో ఆర్పీలు ఎం సైదులు ఎం ఉమాపతిరెడ్డి



భౌతికశాస్త్ర ఉపాధ్యాయని ఉపాధ్యాయులుహొహొ శ్రీదేవి ఎం భానుమతి స్వప్న నారాయణమ్మ ఎం కొండయ్య ఆర్ శ్రీనివాస్ జనార్దన్ జానకిరాములు తదితరులు పాల్గొన్నారు

# లాక్రోస్లో రాష్ట్ర జట్టుకు ఎంపికైన మచ్చ పరమేష్

నేరేడుచర్ల, నవంబరు25 /నిజం చెపుతాం న్యూస్: ఒలంపిక్లో నిర్వహించే లాక్రోస్ ఆటకు రాష్ట్ర జట్టుకు నేరేడుచర్లకు చెందినమచ్చ పరమేష్ ఎంపికయ్యాడు. ఇటీవల హైద్రాబాద్లోని పఠాన్చెరువులోని మైత్రి గ్రౌండ్స్లో నిర్వహించిన రాష్ట్ర పోటీలలో నల్గొండ జిల్లా జట్టు మొదటి స్థానం దక్కించుకోగా, సూర్యాపేట జిల్లా జట్టు రెండవ స్థానం కైవసం చేసుకుంది. సూర్యాపేట జిల్లా జట్టు కెప్టెన్ పరమేష్ తెలంగాణ జట్టులోకి ఎంపికయినట్లు తెలంగాణ లాక్రోస్ కోచ్ భానుచందర్ ప్రకటించాడు. ఈ సందర్భంగా మచ్చ పరమేష్ మాట్లాడుతూ తాను ఈ ఆటలో కష్టపడి రాణించానని, ప్రస్తుతం జిల్లా జట్టు నుంచి తాను రాష్ట్ర జట్టులో చోటు దక్కించుకున్నట్లు తెలిపాడు. డిసెంబర్ 5 నుంచి 7 వరకు జమ్మూకాశ్మీర్ లో నిర్వహించే జాతీయ పోటీలలో




పాల్గొననున్నట్లు తెలిపారు. మచ్చ పరమేష్ జట్టుకు ఎంపిక కావడం పట్ల తోటి జట్టు సభ్యులు, తల్లిదండ్రులు రాంబాబు, స్వరాజ్యం, పట్టణ ప్రముఖులు అభినందనలు తెలి పారు.

# బీజేపీపార్టీకార్యాలయంలోపట్టణ,మండల కమిటిసమావేశం.

**- అధ్యక్షులు కొణతం.నాగిరెడ్డి,చింతకుంట్ల రాజేష్ రెడ్డి.**

నేరేడుచర్ల, నవంబర్ 25/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల నుండి బీజేపీ జిల్లా కమిటీ లో జిల్లా కోశాధికారి,ఐటీ సెల్ ఇంచార్జి గా నియమించ బడ్డ తాళ్ల నరేందర్ రెడ్డి,చిలకరాజు కరుణాకర్ లకు సన్మానం చేయడం జరిగింది. మంగళవారం పట్టణ మండల కమిటీ సమావేశం లో వారు మాట్లాడుతు జిల్లా అధ్యక్షులు చల్లా.శ్రీలత రెడ్డి మా మీద నమ్మకం తో అప్పగించిన ఈ పదవులకు న్యాయం చేస్తామని పార్టీ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తామని మాట్లాడారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలవాలని కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలోకి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వ పతకాల గురించి వివరించాలని అధ్యక్షులు కోరారు.కార్యక్రమం లో జిల్లా కార్యవర్గ సభ్యులు సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి,ప్రధాన కార్యదర్శులు



ఏమిరెడ్డి.శంకర్ రెడ్డి,కాలం.నాగయ్య,ఉపాధ్యక్షులు గంధం.శావయ్య,ఉరిమల్ల.రామూర్తి,,భైరెడ్డి.శ్రీనివాస్ ెం డ్డి , అ ం బ టి . లౌ ని న్ , ం ా ఎా ని ఉదయ్,దేవిరెడ్డి.నాగిరెడ్డి,కాల్వ.సైదులు,మెట్టు.మధుసూదన్రెడ్డి,,శ్రీనం,ప్రశాంత్,నర్సిరెడ్డి తదితరులు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# సర్దార్ 150వ జయంతి సందర్భంగా యూనిట్ మార్చ్

కోదాడ, నవంబర్ 25 ( నిజం చెపుతాం ) జాతీయ సమైక్యత, దేశభక్తి ని పెంపొందించడం, ప్రత్యేకించి జాతిని ఏకీకృతం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర మరువలేనిదని జాతీయ స్థాయిలో జరిగే యూనిటీ మార్చ్ లో కూడా పాల్గొనాలని అని కోదాడ డిఎస్పీ మామిళ్ళ శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా ప్రజలలో జాతీయ సమైక్యతను, దేశభక్తిని పెంపొందించేందుకుగాను కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మై భారత్ మరియు ఎన్ఎస్ఎస్ సంయుక్తంగా జిల్లా యంత్రాంగం మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో కోదాడ జడ్పీ హెచ్ ఎస్ మైదానంలో ఏర్పాటు చేసిన "సర్దార్ 150 యూనిట్ మార్చ్" ను ఆయన ప్రారంభించారు. పటేల్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఎం ఈ ఓ సలీం షరీఫ్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్పూర్తితో జాతి నిర్మాణంలో యువతను ప్రోత్సహించడం ద్వారా విక్షిత్ భారత్ ఏ2047 లక్ష్యాన్ని సాధించావచ్చని తెలిపారు.అలాగే జిల్లా యువజన అధికారి, మై భారత్ కో ఆర్డినేటర్ రాజేష్ మాట్లాడుతూ యువత ఆలోచనల ను ఆచరణలో పెట్టి దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా యూనిట్ మార్చ్ కు హాజరైన వెంకటేష్,నామినేటెడ్ ఇంచార్జ్ మన్మథరెడ్డి, వి శ్రీనివాసులు, %గ్రూాను%ఉపాధ్యాయులు,విద్యార్థులు ,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆత్మనిర్భర్ భారత్ ప్రమాణం విద్యార్థులతో చేయించారు యూనిట్ మార్చ్ %గ్రూాను% బాయ్స్ నుండి బయలుదేరి రంగా థియేటర్ వరకు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కిట్స్ కళశాల ప్రిన్సిపాల్ గాంధీ, మై భారత్ స్టాఫ్ నాయక్,మధు, సంపత్, సైదవాలి, వివిధ పాఠశాలల ఉ




పాధ్యాయులు విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# దళితుల భూముల్లో డ్రైనేజీ నిర్మాణం సరికాదు

**- డ్రైనేజీ నిర్మాణం పనులను నిలిపివేయాలి-**
**- డ్రైనేజీ నిర్మాణ పనులు ఆపాలంటూ వినతిపత్రం అందజేత...**



కోదాడ, నవంబర్ 25 ( నిజం చెపుతాం ) కోదాడ పట్టణ పరిధిలోని అనంతగిరి రోడ్డు చెరువు సమీపంలో మున్సిపాలిటీ అధికారులు దళితుల భూముల్లో డ్రైనేజీ నిర్మాణం చేపట్టడం సరికాదని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షులు చింతాబాబు మున్సిపల్ అధికారులను కోరారు. మంగళవారం కోదాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు మేనేజర్ ను కలిసి సమస్యను వారికి వివరించి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ ఇచ్చిన మాన్యం పట్టాలతో దళితులు సాగు చేసుకుని ఉపాధి పొందుతున్నారని అదేవిధంగా పక్కన ఉన్న పట్టాభూమి కలిగిన ఇతరుల ఫ్లాట్ ల మధ్యలో నుండి డ్రైనేజీ నిర్మించే నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. రోడ్డు కు ఇరుపక్కల నిర్మిస్తే ఎవరికీ ఎటువంటి అభ్యంతరం ఉండదని తెలిపారు. వెంటనే కలెక్టర్ ఆర్ డి ఓ కమిషనర్ జోక్యం డ్రైనేజీ నిర్మాణ పనులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో వారి వెంట ఈశ్వర్ ముస్లిం మైనార్టీ నాయకులు అన్ను, చింత సహదేవ, రాంబాబు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్లో క్రీడల నైపుణ్యాన్ని గుర్తించాలి

**- క్రీడలు మానసిక, శారీరక దృఢత్వాన్ని తోడ్పడుతాయి**



ఆగస్టు 25 నిజం చెపుతాం (సూర్యాపేట) కె.నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లాఅగర్తల పట్టణంలో జరిగే జాతీయస్థాయి క్రీడా చేస్ పోటీలకు సూర్యాపేట పట్టణానికి చెందిన రాడికల్ చెస్ అకాడమీ విద్యార్థినిని మాస్టర్ ఇందిర ఎంపికైన సందర్భంగా చెస్ అకాడమీ నిర్వాహకులు అనిల్ కుమార్ విద్యార్థులతో కలిసి జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారిని జిల్లా పోలీస్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. 17 సంవత్సరాల విభాగంలో జాతీయస్థాయి చెస్ క్రీడా పోటీలకు ఎంపికైన మాస్టర్ ఇందిర ను జిల్లా ఎస్పీ గారు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు జాతీయ స్థాయిలో విజయం సాధించి జిల్లాకు పేరు తేవాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పిల్లల్లో నైపుణ్యాన్ని తల్లిదండ్రులు విద్యార్థులు గుర్తించాలని నైపుణ్యం ఉన్న రంగంలో ప్రోత్సహించాలని అన్నారు. క్రీడలు మానసిక శారీరక దృఢత్వానికి మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి అని తెలిపినారు. విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల వైపు దృష్టి సారించాలని అన్నారు.

# రైతులు గోదాములను సద్వినియోగం చేసుకోవాలి

**- ప్రభుత్వం రైతుల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుంది- ఉత్తమ్ పద్మావతి రెడ్డి.**



కోదాడ రూరల్, నవంబర్ 25 ( నిజం చెపుతాం )తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధికి సమక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని కోదాడ శాసన సభ్యురాలు నలమాధ పద్మావతి రెడ్డి అన్నారు మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో 38.50 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన గోదాములను స్థానిక నాయకులు అధికారులతోకలిసి ప్రారంభించారు అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన దాన్యములను గోదాములలో నిల్వ ఉంచుకొని ప్రభుత్వం నిర్మించిన గోదాములను సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో నిధులను మంజూరు చేసి గుడిబండ గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేశానని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత విద్యుత్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత కరెంట్, ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న మహిళలకు మహిళా శక్తి ఇందిరమ్మ సీరియల్ పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మహిళలకు అనేక సమక్షేమ పథకాలు అందజేస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు పిఏసిఎస్ చైర్మన్ ఓరిగంటి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించినఈ కార్యక్రమంలో కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి ,ఉపాధ్యక్షులు ఇర్ల సీతారాం రెడ్డి, ఇర్ల నరసింహ రెడ్డి, జిల్లా సహకార శాఖ ఆఫీసర్ పాల్వాయి ప్రవీణ్ కుమార్ ఏఆర్ పద్మజ కోదాడ ఎం డి సి సి బ్యాంక్ మేనేజర్ కృష్ణ, నాగిరెడ్డి ,ఎస్ కే ఖాజామియా ,ఎండి రఫీ, ఎండి బాహూద్దన్ ,హసన్ హలీ తదితరులు పాల్గొన్నారు.

# చెల్లంపల్లిలో చీరల పంపిణీ

నిజం చెబుతాం నవంబర్ 25 కడ్తాల్ : మండల పరిధిలోని చలం పల్లి గ్రామపంచాయతీ చల్లంపల్లి వంపుగూడ లో ఇందిరా మహిళా శక్తి యోజన ద్వారా గ్రామంలోని ఆడపడుచులకు చీరలు పంపిణీ చేశారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లా సురేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని పత్తి ఆడపడుచుకు కాంగ్రెస్ ప్రభుత్వ సారి అందుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాయిని నరేందర్ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కడ్తాల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్ చల్లంపల్లి గ్రామ అధ్యక్షులు తిరుపతి రెడ్డి కిసాన్ సెల్ గ్రామ అధ్యక్షులు నారాయణ రెడ్డి కానం శివకుమార్ దామోదర్ రెడ్డి రోల్లు శేఖర్ గాజుల రాంరెడ్డి గోపాల్ రెడ్డి జైపాల్ రెడ్డి పోతుగంటి జంగయ్య మహిళా సంఘం అధ్యక్షురాలు లక్ష్మమ్మ గుర్కా పరేషా గడ్డ మల్లేష్ గడ్డం దశరథ్ గార్లపాటి రమేష్ శ్రీనివాస్ చారి రాయికంటి నరేష్ గ్రామంలో అడపడుచులు పాల్గొన్నారు.





# యూనిటీ మార్చ్ కి రేండ్లగూడ వాసి ఎంపిక!!



జన్నారం,నవంబర్ 25,(నిజం చెపుతాం న్యూస్) సర్దార్ వల్ల భాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా భారత ప్రభుత్వం దేశమంతా నిర్వహిస్తున్న యూనిటీ మార్చుకు జిల్లా నుండి జన్నారం మండలం రేండ్లగూడ గ్రామానికి చెందిన సందవేణి పవన్ ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాదులోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో ప్రారంభమైందని యూనిటీ మార్చ్ నాగపూర్ ఇండోర్ విధిగా గుజరాత్ లోని ఐక్యత విగ్రహం వద్ద ముగుస్తుంది అన్నారు.జిల్లా నుంచి తనను ఎంపిక చేసిన బీజేపీ రాష్ట్ర నాయకత్వానికి,జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# హనుమాన్ స్వాముల ఇరుముడి పూజలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ జెడ్పీటిసి దశరథ్ నాయక్



నిజం చెబుతాం నవంబర్ 25 కడ్తాల్: కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో మద్దిమడుగు జయరాం స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ ఇరుముడి పూజా లో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎల్ హెచ్ పి హెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరామచంద్రుడికి నమ్మిన బంటు హనుమాన్ అని ఆయన మాల ధరించి భక్తి భావాన్ని చాటుకోవాలని తెలిపారు. మండలం తో పాటు ప్రతినిత్యం భక్తి భావంలో మునిగి తేలాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వీరయ్య మాజీ ఎంపిటిసి మంజుల చంద్రమౌళి మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ నాయకులు కృష్ణయ్య శ్రీనివాస్ రాజా గోపాల్ కళ్యాణ్ అయ్యప్ప స్వాములు ఆంజనేయ స్వాములు నాయకులు పాల్గొన్నారు

# హైకోర్టులో న్యాయవాదిగా పట్టా పత్రం అందుకున్న ఉడుముల వెంకట రవీందర్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి పినపాక నవంబర్ 25 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడుల్ల బయ్యారం కొత్త రెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఉడుముల వెంకట రవీందర్ రెడ్డి న్యాయవాదిగా కొత్త అధ్యాయాన్ని ఆరంభించారు. శనివారం హైదరాబాదులోని తెలంగాణ హైకోర్ట్లో స్టేట్ బార్ కౌన్సిల్ అధికారులు ఆయనకు న్యాయవాది ఎన్రోల్మెంట్ పత్రం మరియు గుర్తింపు కార్డు అందజేశారు. వెంకట రవీందర్ రెడ్డి తండ్రి చిన్న సుబ్బారెడ్డి, తల్లి రామ సుబ్బులు. న్యాయ విద్య పూర్తి చేసిన అనంతరం ప్రజలకు చట్టబద్ధమైన సహాయం అందించాలనే సంకల్పంతో న్యాయవాద వృత్తిలో అడుగుపెట్టినట్టు తెలిపారు.“ప్రజలు ఎదుర్కొనే చట్టబద్ధమైన సమస్యలకు సత్వర న్యాయం అందించేందుకు నా వంతు కృషి చేస్తాను. ఈ ప్రయాణంలో నాకు తోడైన కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక ధన్యవాదాలు,” అని వెంకట రవీందర్ రెడ్డి తెలియజేశారుగ్రామస్తులు, బంధువులు, స్నేహితులు ఆయనకు అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో ప్రజల పక్షాన న్యాయపరమైన సేవల్లో అగ్రగామిగా నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# చిమిర్యాల గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం

**- పాల్గొన్న మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి**



సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 25,(నిజం చెపుతాం):మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో చిమిర్యాల గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద మహిళలకు ప్రభుత్వం అందించిన నాణ్యమైన చీరల పంపిణీ కార్యక్రమం చిమిర్యాల మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి,వి.ఓ.ఏ. లలిత ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలకు చీరలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనలో భాగంగా మహిళల అభివృద్ధిలో కొరకై మహిళా సంఘాలకు ఉపాధి నిమిత్తం బ్యాంకు రుణాలు,మహిళలకు ఉచిత బస్సు,500 రూపాయలకు కు సిలిండర్,అనేక రకమైనటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని రాబోవు రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సంఘబంధం అధ్యక్షురాలు సుర్వి అనిత,మోగుదాల నరేష్,సుర్వి నరేష్,సుర్వి ముత్యాలు,బత్తుల బాలయ్య,ఎర్పుల నర్సింహ్మా,గ్రామ ప్రజలు,పంచాయతీ సిబ్బంది,తదితరులు,పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీలేని రుణాలు పంపిణీ

**- అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ దమ్మపేట మండలం: నవంబర్ 25 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలో మహిళల సాధికారత దిశగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా దమ్మపేట మండలం పట్వారిగూడెం గ్రామంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించబడింది. గ్రామంలోని చెలికాని ఆదెమ్మ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, మహిళలు, సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున హాజరై వేదికను సందడితో నింపారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విచ్చేసి మహిళలకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి, స్వావలంబనను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటుందని, డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు వ్యాపారాలు, ఉపాధి రంగాల్లో ముందుకు రావడానికి ఈ వడ్డీలేని రుణాలు గొప్ప తోడ్పాటును అందిస్తాయని పేర్కొన్నారు. మహిళలు చిన్న వ్యాపారాలు, పశుపోషణ, హస్తకళలు, సూక్ష్మ పరిశ్రమల వంటి రంగాల్లో ఎదగాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తోందని అన్నారు. “ప్రతి ఇంటి అభివృద్ధి మహిళ చేతుల్లోనే ఉంది. మహిళలు బలపడితే గ్రామాలు బలపడతాయి, రాష్ట్రం బలపడుతుంది” అని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాన్ని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అదే విధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. నియోజకవర్గంలో 60కి పైగా సర్పంచ్ స్థానాలను మహిళలకు కేటాయించడం కాంగ్రెస్ ప్రభుత్వ మహిళా శక్తీకరణకు నిదర్శనం అన్నారు. స్థానిక పాలనలో మహిళల పాత్ర పెరిగితే గ్రామాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయని, గ్రామ అభివృద్ధి%-%మహిళా అభివృద్ధి ఒకే దారిలో నడవాలని ఆయన అభిప్రాయపడ్డారు.ఎన్నికల నేపథ్యంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ%ొ% “కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల, రైతుల, మహిళల కోసం పని చేస్తుంది. ఈ నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా ప్రతి కార్యక్రమం అమలు అవుతోంది” అని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని డ్వాక్రా సంఘాల మహిళలు తమకు అందుతున్న వడ్డీలేని రుణాల ద్వారా చిన్న వ్యాపారాలను విస్తరించే దిశగా ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంపై సంతోషం వ్యక్తం చేశారు. మహిళల ఆర్థిక బలోపేతానికి ఈ కార్యక్రమాలు దోహదపడుతున్నాయంటూ పలువురు అభిప్రాయపడ్డారు.అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, దమ్మపేట మండలం అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. సమగ్రంగా చూస్తే%ొ% పట్వారిగూడెంలో మహిళా సాధికారత పండుగలా ఈ కార్యక్రమం మారి, గ్రామంలో మహిళల ఉత్సాహాన్ని పెంచింది.ఈ.కార్యక్రమంలో అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# “గ్రామాభివృద్ధే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయం”

**- ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్**



చింతపల్లి నవంబర్ 25 నిజం చెపుతాం.మండలంలోని కుర్మేడ్ గ్రామంలో 1.91కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబోయే 33/11కేవీ నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు సంబంధిత అధికారులతో కలిసి శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... “పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేవలం స్వప్రయోజనాల కోసం కొన్ని గ్రామాలకు మాత్రమే అభివృద్ధి చేశారని, మారుమూల గ్రామాల్లో ప్రజల అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ ఆరోపించారు.దేశాభివృద్ధిలో గ్రామాలే కీలకమని నమ్మే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్, గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక చొరవ చూపుతుందని అన్నారు.గతంలో గ్రామాలలో సబ్ స్టేషన్లు దూరంగా ఉ ఒడటం వల్ల విద్యుత్ అంతరాయం ఏర్పడి, వృద్ధులు, చిన్న పిల్లలకు ఇబ్బందులు ఎదురయ్యేవని గుర్తు చేశారు.ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామంలో విద్యుత్ అంతరాయం ఉ ఒడకూడదనే తపనతో మారుమూల గ్రామాలలో సబ్ స్టేషన్ నిర్మాణాలను చేపట్టి, ఉచిత విద్యుత్ అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పారు. ఇప్పటికే గృహజ్యోతి పథకం ద్వారా పేదలకు 200 యూనిట్ల వరకు ఉ చిత విద్యుత్తును అందిస్తుందంటే అది కాంగ్రెస్ పార్టీ గొప్పతనమేనని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యాదగిరి రావు,విద్యుత్ శాఖ డి ఈ విద్యాసాగర్,ఏ డి ఈ సైదులు, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపిడిఓ సుజాత, మండల ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ నాయకులు,కుర్మేడ్ మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం,తాజా మాజీ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, తాజా మాజీ ఎంపిటిసి కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్,మాజీ సర్పంచ్ కుర్మేటి బజారు,గౌని జంగయ్య,నాదిరి రమేష్, కుర్మేటి భీమయ్య,చికొండ సాయిరాం, మరియు గ్రామ పెద్దలు కార్యకర్తలు,యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.”

# పల్లె దవాఖాన,అంగన్వాడీ కేంద్రం ఆకస్మిక తనిఖీ

చింతపల్లి నవంబర్ 25 నిజం చెపుతాంఈ రోజు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డిఎంహెచ్వో డా. పుట్ల శ్రీనివాస్ మంగళవారం వి టి నగర్ పల్లె దవాఖాన ను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.సిబ్బంది సమయ పాలన పాటిస్తూ ,సీజనల్ వ్యాధుల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని దేశించారు.అనంతరం వి టి నగర్ అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి,గర్భిణీలు,పిల్లలకు అందుతున్న సేవల గురించి ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.కేశ రవి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.వంశీకృష్ణ ,సూపర్వైజర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# హరి హర పుత్రడు,అయ్యప్ప స్వామిని నమ్ముకుంటే కోరిన కోరికలు నెరవేరస్తాడు

**- మొగుదాల సాహితీ-రమేష్ గౌడ్**

చౌటుప్పల్,నవంబర్25(నిజం చెపుతాం):శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంచౌటుప్పల్ లో 25/11/2025 మంగళవారం రోజు అయ్యప్ప మాలాధారణ వేసుకున్న అయ్యప్ప భక్తులకు %శ్రీ%అన్న ప్రసాదం వితరన మొగుదాల హర్షిణి జన్మదినోత్సవం సందర్భంగా తల్లి తండ్రులు మొగుదాల సాహిత-రమేష్ గౌడ్,తేజశ్రీ అన్నప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు.. అయ్యప్ప దీక్ష తీసుకున్న భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం మా కుటుంబ సభ్యుల అదృష్టం.కలియుగ ప్రత్యక్ష దైవం హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామని నమ్ముకుంటే కోరిన కోరికలు నెరవేరుస్తాడు.నిత్యం ప్రతి ఒక్కరు అయ్యప్ప నామస్మరణ చేయాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురు స్వామి,వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి,ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి,గురుస్వాములు,దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,కంచరకుంట్ల వెంకటరెడ్డి, ఉప్పు ఆంజినేయులు,పెద్దగోని రమేష్ గౌడ్,సుక్క సుదర్శన్,మలిగె శ్రీను,తిరందాస్ జగన్నాథం,కుంటల శశికాంత్,పల్సం రాజేష్,పాశం కృష్ణ,బోరేం శ్రవణ్ కుమార్ రెడ్డి,కేతరాజు మహేష్,కొండమడుగు శ్రావణ్,పెంబర్ల గణేష్,అమృతం అశోక్,అల్లి కృష్ణ,మంద విజయ్ రెడ్డి,ముమ్మడి నవీన్,జాజుల శివ,ఎస్ఆర్సి తేజశ్వర్,ఉప్పు సాయిదుర్గ,జోగేందర్,తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ అయ్యప్ప స్వామి మాలదారులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం

చౌటుప్పల్,నవంబర్25 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శ్రీ అయ్యప్ప స్వామి నిత్య అన్న సంతర్పణ కార్యక్రమములో బాగంగా అయ్యప్ప స్వామి మలదారులకు అన్నదాన కార్యక్రమము నిర్వహించడం జరుగుతుంది.మంగళవారం రోజు అనగా 25-11-2025.16వ రోజు సందర్భంగాఅన్న సంతర్పణ కార్యక్రమాన్ని సిద్ది వినాయక ట్రేడర్స్ యాజమాని జంగిలి మహేష్ ముదిరాజ్-మానస దంపతుల కుమారుడు మిహిరాన్ పుట్టినరోజు సందర్భంగా అన్న సంతర్పణ కార్యక్రమము నిర్వహించారు.అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ నిర్వహించడం వారి పూర్వ జన్మ సుకృతం అని,వారి అదృష్టంగా భావించారు.వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలని, అయురారోగ్యాలు,అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు మరియు శివదీక్ష మాలదారులు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో అన్న సంతర్పణ నిర్వాహకులు తోర్పునూరి నర్సింహ గౌడ్,సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్,కళ్ళెం నాగరాజు గౌడ్,వరగంటి వెంకటేష్ గౌడ్,మారగోని గణేష్ గౌడ్,స్వాములు పోల్దాస్ రాజు,చెరుకు రాము,దాసరి మురళిస్వామి,చెవగొని గణేష్,మార్గం శేఖర్,బందారాపు శివగౌడ్,ఉప్మాగుల శ్రీశైలం,అందొజు సన్నిధ్ చారి,బోడిగే భాను గౌడ్,చెరుకు చైతన్య,చందు గౌడ్,తోర్పునూరి సాయి,సాయిలు గౌడ్,శివ ప్రసాద్ గౌడ్,కల్యాణ్ స్వామి మరియు ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ పగిడోజు సంతోష్ కుమార్ శాస్త్రి ఆలయం కమిటి సభ్యులు,చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిసర రియల్ ఎస్టేట్స్ వ్యాపారులు,పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.





# . వీధి కుక్కలు సైర్వ విహారం భయాందోళనలో పోచంపల్లి ప్రజలు..

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 25, (నిజం చెపుతాం) :-యాదాద్రి భువనగిరి జిల్లా, భూదాన్ పోచంపల్లి పట్టణంలో మరియు మండలలో ఎక్కడ చూసినా కుక్కలు గుంపులు,గుంపులుగా దర్శనమిస్తున్నాయి.కూడళ్ల మధ్య సమావేశమైనట్లు ఒక చోట చేరుతున్నాయి.రాకపోకలు సాగించే వారి వెన్నుల్లో వణుకుపుట్టిస్తున్నాయి. బహిరంగ ప్రదేశాల్లో వీధి కుక్కల బెడద తగ్గించేందుకు స్థానిక సంస్థలు ప్రత్యేకంగా ఫీడింగ్ స్పేస్ ను ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈక్రమంలో పురపాలికల్లో విస్తృతంగా తమ ఉనికిని చాటుకుంటున్న వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. పోచంపల్లి పట్టణంలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది.ముక్తాపూర్, రేవనపల్లి పురపాలక పరిధిలోని గ్రామాల్లో సులకాల బెడద ఎక్కువగా ఉంది.ఫలితంగా రాత్రి వేళ ఒంటరిగా రోడ్లపై తిరిగేందుకు పట్టణవాసు ఆందోళన చెందుతున్నారు.కుక్కలు రోడ్డుపై వెళ్తున్న వాహనాలపై ఎగబడుతున్నాయి. తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. మోటర్ సైకిళ్లపై వెళ్తున్న వారిపై కుక్కలు దాడులకు పాల్పడటంతో కిందపడి గాయాలవుతున్నాయి. తాజా సమాచారం పోచంపల్లి మున్సిపల్ కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. మున్సిపల్ కేంద్రానికి చెందిన పొట్టబత్తిని సాయి కుమార్ (25) ఆదివారం రాత్రి ఫంక్షన్ నుంచి వస్తుండగా కుక్క అడ్డు రావడంతో బైక్పై నుంచి కింద పడ్డాడు. తలకు బలమైన గాయం కావడంతో సాయి కుమార్ అక్కడికక్కడే చనిపోయాడు. చిన్న వయసులోనే మృతి చెందడంతో కుటుంబం దుఃఖ సాగరంలో మునిగిపోయింది.అనేక కాలనీల్లో కుక్కలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. కుక్కలను అదుపు చేయాలని అధికారులకు విన్నవించుకున్నప్పటికీ పట్టించుకోవటంలేదని పట్టణవాసులు ఆందోళన చెందుతున్నారు..



# గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

ఆలేరు నవంబర్ 25 (నిజం చెపుతాం)రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఆలేరు మండలంలో జరిగే ఎన్నికల ఏర్పాట్లను ఖచ్చితంగా,పారదర్శకంగా నిర్వహించేందుకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మంగళవారం ఆలేరు ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన ప్రక్రియలు,పోలింగ్ సిబ్బంది బాధ్యతలు,సామగ్రి పంపిణీ, లాజిస్టిక్స్,భద్రతా చర్యలు వంటి అంశాలను ఆయన విపులంగా సమీక్షించారు.భాస్కర్ రావు ఎన్నికల ప్రక్రియలో ఏ చిన్న లోపం కూడా ఉండకూడదని,గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు ప్రతీ ఏర్పాటును సమయానికి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ప్రజాస్వామ్య ప్రక్రియను విజయవంతం చేయడానికి అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్,కార్యాలయ సిబ్బంది,సంబంధిత శాఖ అధికారులు పాల్గొని అవసరమైన వివరాలను భాస్కర్ రావు తెలియజేశారు.



# మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల చేయూత

**- దాతల సహాయంతో రూ,1,00000/-ఒక లక్ష రూపాయల ఫిక్స్డ్ డిపాజిట్**

**- కుటుంబ సభ్యులకు 20,435/-వేల రూపాయల నగదు అందజేత**

**- పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండ**

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,ఏఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి**



చౌటుప్పల్,నవంబర్25(నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం గ్రామానికి చెందిన రాచకొండ సంతోష్ చారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.నిరుపేదైన సంతోష్ చారి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు అండగా నిలిచి,దాతల సహాయంతో జమైన 1,20,435,ఒక లక్ష ఇరవై వేల నాలుగు వందల ముప్ఫై ఐదు రూపాయలలో(100000)లక్ష రూపాయలను మృతుని పిల్లల పేరు మీద బ్యాంక్ లో డిపాజిట్ చేసి,డిపాజిట్ బాండ్ లను మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.అదేవిధంగా 20,435/- ఇరవై వేల నాల్గువదల ముప్ఫై ఐదు రూపాయల నగదును చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,స్థానిక మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్ లు వారి కుటుబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ...మానవ సేవే మాధవసేవ అని,గ్రామంలోని పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,గుండెబోయిన రవికుమార్ యాదవ్,పాశం శ్రీనివాస్, రాచకొండ వేణు కుమార్,ఉదరి వెంకటేష్ మహాజన్,గోపన బోయిన మహేష్ యాదవ్,బద్రి బాలరాజు,ఎర్ర శంకర్,దోమాటి దయాకర్ రెడ్డి,పాశం రాజేష్,కడుపు ఉపేందర్,గొడుగు లింగస్వామి,గంటీల యాదయ్య,ఎర్ర శ్రీధర్,సంతోష్ చారి, మరియు మృతుని చిన్ననాటి మిత్రులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మండల స్థాయి బాలల పరిరక్షణ నూతన కమిటీ ఏర్పాటు

**- ముఖ్య అతిదులుగా తహసీల్దార్ శ్రీనివాస్ గౌడ్**



డిండి నవంబర్ 25, నిజంచెపుతాం:డిండి మండల పరిషత్ కర్యాలయములో నేడు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తహసీల్దార్ అధ్యక్షతన మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది,ఈ కమిటీకి ముఖ్య అతిది గా తహసీల్దార్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సమా సమాచారం తెలిసిన వెంటనే గ్రామస్థాయి నుండి అరికట్టాలని సూచించడం జరిగింది. బాల్య వివాహం చేసుకోవడం వలన కల్యాణ లక్ష్మి పథకం వర్తించడం కాకుండా పోతుంది అన్నారు ఐసిడిఎస్ సూపర్ వైజర్లు మండలంలో తమ బాధ్యతగా ఊహించి శిశు విక్రయాలు, అక్రమ దత్తత, బాల్యవిహాలు లైన్ డిపార్మెంట్లు అందరూ కలిసి నివారించాలని అన్నారు డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ సిబ్బంది జెల్ల అంజలి కాల్ చేయడం నేరమని తెలిసిన అమ్మాయిని భారంగా భావించి చాలామంది తల్లిదండ్రులు వారికి చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేస్తుంటారు ఇలాంటివి తమ ప్రాంతంలో జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత బాలల పరిరక్షణ కమిటీలదే, బాలలపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లయితే తెలిసిన వెంటనే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలి వారిపై కేసు నమోదు చేయించి అరెస్టు చేయించాలి ఈ సమయంలో ఎక్కడ లైంగిక వేధింపులకు గురైన పిల్లలు పేర్లు గాని వారి సమాచారం గానీ బయటకు రాకుండా చూడాలి.బాల్య వివాహాలు జరుగుతుందని సమాచారం అందిన వెంటనే బాలల పరిరక్షణ కమిటీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసుకొని దాన్ని ఎలా ఆపాలన్న దానిపై కార్యచరణ చేయాలి బాల్య వివాహం జరుగుతుందన్న సమాచారం అందగానే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఐసిడిఎస్ రెవెన్యూ పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలి గ్రామ బాలల పరిరక్షణ కమిటీ అంతా కలిసికట్టుగా వెళ్లి వివాహాన్ని ఆపాలి.ఈ కార్యక్రమంలోసూప్రెంటెండెంట్ పంచాయతీ కార్యదర్శి జంగయ్య ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎం. రేణుక ,కే రమణ, హైస్కూల్ అడ్మిషన్ గీతారెడ్డి ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ రామరావ్ ఉపాధ్యాయులు సత్యవాణి చంద్రకళ లావణ్య పంచాయతీ సెక్రటరీలు హెల్త్ సూపర్వైజర్ విజయ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

# జీపీ ఎన్నికల నిర్వహణలో కీలక సూచనలు చేసిన అదనపు కలెక్టర్ వీరా రెడ్డి





ఆలేరు నవంబర్ 25 (నిజం చెపుతాం) రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా,నిబంధనల ప్రకారం నిర్వహించేందుకు సంబంధించిన ఏర్పాట్లలో భాగంగా ఆర్ఓల (రిటర్నింగ్ ఆఫీసర్లు) కోసం జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వీరా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆర్ఓలకు కీలక సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైనవి కావున,ప్రతి ఆర్ఓ తన పాత్రను పూర్తిస్థాయిలో సమర్థంగా నిర్వహించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు.నామినేషన్ల స్వీకరణ,పరిశీలన,ఉపసంహరణ,పోలింగ్ నిర్వహణ,ఓట్ల లెక్కింపు,ఫలితాల ప్రకటన వంటి అన్ని దశలు చట్టపరమైన మార్గదర్శకాల ప్రకారం ఖచ్చితంగా జరిగేలా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఎంతటి ఒత్తిడి వచ్చినా నిష్పక్షపాత నడవడి అత్యంత ముఖ్యమని,ఎలాంటి పొరపాట్లకు లేదా నిర్లక్ష్యానికి అవకాశం ఇవ్వకూడదని ఆయన అన్నారు.సాంకేతిక విషయాలు,ఫార్మ్ల వినియోగం,ఎన్నికల నియమావళి,మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై కూడా వివరణాత్మకంగా మార్గనిర్దేశం చేశారు.ఈ శిక్షణా కార్యక్రమంలో ఆర్ఓలు,సంబంధిత శాఖల అధికారులు,ఎన్నికల విభాగానికి చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీలను నమ్మించి నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ జేఏసీ నాయకులు**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: నవంబర్ 25(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మంగళ వారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ జాక్ పిలుపు మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహన కార్యక్రమం స్థానిక ప్రిన్స్ చౌరస్తాలో జేఏసీ ఆధ్వర్యంలో జరిగింది కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ అనుసరించి రాజ్యాంగబద్ధంగా 9వ షెడ్యూల్లో రిజర్వేషన్లు చేర్చి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని మాట ఇచ్చి ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత బీసీలను మోసం చేసిందని బీసీ జాక్ ప్రతినిధులు మాటూరి అశోక్ పెంట నర్సింహా సుర్వి శ్రీనివాసు సాయిని యాదగిరి అన్నారు,రేవంత్ రెడ్డి బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా మోసంతో స్థానిక ఎన్నికలకు సిద్ధమయ్యారని మాట ప్రకారం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తోలుకపోయి రిజర్వేషన్లు రాజ్యాంగ బద్ధంగా సాధించి ఎన్నికలకు పోతే బాగుండేదని కేవలం ఓట్ల లబ్ధి పొందాలని ఉద్దేశంతోనే రేవంత్ రెడ్డి మోసపూరిత కుట్ర అని ఇకనైనా బీసీలు మేలుకొని మోసగిచ్చిన పార్టీలకు దూరంగా ఉండి ఓట్లతోటి వారికి సరైన బుద్ధి చెప్పాలని రాబోయే స్థానిక ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బీసీలను గెలిపించుకునే దిశగా ప్రజలు సన్నద్ధం కావాలని జిల్లాలో రాబోయే రోజుల్లో జరగబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు కొత్త బాలరాజు,పేరపు రాములు,అశోక చారి,శ్యామల శోభన్ బాబు,ఈటపైన గోపాల్ పవర్ విక్రమ్,బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం,ఉడుత భాస్కర్,ఉదయగిరి విజయ్,పట్నం కపిల్,పులి ప్రదీప్,తుమ్మల నరేష్ వంగరి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలకు 400 ఉచిత ప్యూరిఫైడ్ వాటర్ క్యాన్లు పంపిణీ



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: నవంబర్ 25(నిజం చెపుతాం) భువనగిరి మండల పరిధిలోని తాజ్పూర్ గ్రామంలో మంగళవారం రోజు తాజా మాజీ ఉపసర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ వారి సొంత నిధులతో గ్రామ ప్రజలకు 400 ఉచిత ప్యూరిఫైడ్ వాటర్ క్యాన్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజ్పూర్ గ్రామ తాజమాజీ సర్పంచ్ బొమ్మారపు సురేష్,గ్రామ ప్రజలు, కార్యకర్తలు,యువకులు, మరియు తదితర గ్రామస్థులు పాల్గొన్నారు. టర్ క్యాన్లు పంపిణీ

# భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం





**- బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: నవంబర్ 25(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ అధ్యక్షతన స్థానిక ఎమ్మెల్యే గార్డెన్స్ లో నిర్వహించడం జరిగింది వారు మాట్లాడుతూ... మంగళ వారం రోజు గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం యొక్క నిధులు ఎంతగానో ఉపయోగపడ్డాయని మౌలిక వసతుల సదుపాయంలో కేంద్ర ప్రభుత్వ నిధులు కీలక భూమిక పోషించాయని అన్నారు యాదాద్రి భువనగిరి జిల్లా ఎన్నికల ప్రభరి పాశం భాస్కర్ మాట్లాడుతూ... ఈ జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలను వార్డు మెంబర్లను భారతీయ జనతా పార్టీ పోటీ చేస్తుందని దీనికిగాను ఈ వారంలో అన్ని మండల లో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నామని అలాగే గ్రామంలో ప్రతి గ్రామంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగిరేసే విధంగా కార్యకర్తలు సైనికుల వలె పని చేయవలెనని ఏ పార్టీతో ఎన్నికల అవగాహన లేకుండా స్వతంత్రంగానే అన్ని స్థానాలలో పోటీ చేస్తామని రానున్న రోజుల్లో మరిన్ని కేంద్ర నిధులను తీసుకొచ్చి గ్రామాల అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ తోడుపడుతుందని అన్నారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ గారు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతితో కూడుకుపోయిందని కేవలం వ్యక్తిగత ప్రయోజనాలకే పెద్దపీట వేసిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కలెక్షన్లు మరియు ఎలక్షన్ లతో బిజీగా ఉందని ప్రజల కనీస అవసరాలు తీర్చే పరిస్థితిలో లేదని ఇటు రైతాంగాన్ని నిరుద్యోగ యువతను మహిళలలకు అన్ని వర్గాలకు మొండి చేయి చూపించిందని ఈరోజు తెలంగాణ ప్రజలు భారతీయ జనతా పార్టీని నరేంద్ర మోడీ వైపు చూస్తున్నారని త్వరలో జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవీందర్,దాసరి మల్లేశం,పరిటాల శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్,పన్నాల చంద్రశేఖర్ రెడ్డి,జనపల్లి శ్యాంసుందర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శిలు కాదూరి అచ్చయ్య,కొప్పుల యాదిరెడ్డి,చంద మహేందర్ గుప్తా,జిల్లా కార్యదర్శిలు మేడి కోటేష్,తడిసిన మల్లారెడ్డి,కామిటికారి కృష్ణ కార్యాలయ కార్యదర్శి మందు నరసింహా రావు, మీడియా కన్వీనర్ అక్టోబర్ రామకృష్ణ, మోర్చా అధ్యక్షులు పట్నం కపిల్ కస్తూరి మాధురి డి.ఎల్.ఎన్ గౌడ్,పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం,సీనియర్ నాయకులు నల్ల నర్సింగ్ రావు,మాయ దశరథ, లసుర్వి శ్రీనివాస్,ఎండి.మహమూద్ వివిధ మండలాల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలి

**- భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీంలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దు**
**- సహజ మరణానికి ఐదు లక్షలకు పెంచాలి.**
**- భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: నవంబర్ 25(నిజం చెపుతాం)భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు నిధులతో చేస్తున్న సిఎస్సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలని,వెల్ఫేర్ బోర్డ్ స్కీంలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన అనుమతిని ఉపసంహరించుకోవాలని,సహజ మరణానికి ఐదు లక్షలకు పెంచుతూ పెండింగ్ క్లెయిమ్స్ కు వెంటనే నిధులు విడుదల చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి,కల్లూరి మల్లేశం,ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ పిలుపు మేరకు జిల్లా కలెక్టరేట్ ముందు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొరిగే సోములు అధ్యక్షతన జరిగిన ధర్నాలో వారు పాల్గొని మాట్లాడుతూ...నిర్మాణ కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న వెల్ఫేర్ బోర్డును ఎత్తివేసే కుట్రలో భాగంగా ప్రమాద మరణానికి 10 లక్షలు, సహజ మరణానికి రెండు లక్షలు పెంచి ఈ స్కీంలతో పాటు శాశ్వత, పాక్షిక అంగవైకల్యంకు సంబంధించిన ఈ నాలుగు సంక్షేమ పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అమలు చేయాలని జులై 22న రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.12ను విడుదల చేసిందని అన్నారు. విడుదల చేసిన రెండు రోజులకే ప్రైవేటు భీమా కంపెనీలకు 346 కోట్ల రూపాయలను వెల్ఫేర్ బోర్డు నిధులను అక్రమంగా బదిలీ చేశారన్నారు. .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దాసరి పాండు,మాయ కృష్ణ,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు సిహెచ్ శ్రీరాములు,గోరిగె సోములు,ఏఐటీయూసీ జిల్లా కమిటీ సభ్యులు శోభన్ బాబు,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు కూరెల్ల నరసింహ,ఎస్కే శీను,వంగాల మారయ్య, శివకుమార్,ఈశ్వర్,మొగిలిపాక ఎల్లస్వామి,గాదె కృష్ణ ఏఐటియుసి నాయకులు బీరకాయల మల్లేష్,బాబు,పెరబోయిన స్వామి,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చట్టబద్ధ రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ల ఎన్నికలు జరపాలి




**- జీవో నెంబర్ 46 తక్షణమే రద్దుచేయాలి**
**- సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్**

డిండి నవంబర్ 25, నిజంచెపుతాం:డిండి మండల కేంద్రంలోని జాతీయ బీసీ సంక్షేమ ఆధ్వర్యంలో 200 మందితో బీసీ సంఘం సభ్యులతో భారీ ర్యాలీ నిర్వహించారు స్థానిక బస్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించిఅంబేద్కర్ జగ్జీవన్ రావు విగ్రహాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ 42% రిజర్వేషన్ స్థానిక సంస్థ ఎలక్షన్లలో బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పిన విధంగా కట్టుబడి ఎన్నికలు జరపాలని 46 జీవోని తీసుకొచ్చి రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని చెప్పడం సరికాదు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి కేంద్రం వద్దకు వెళ్లి రాజ్యాంగ సవరణ ద్వారా 9 షెడ్యూల్లో చేర్చి రిజర్వేషన్ శాశ్వతమైన పరిష్కారం చూపుతూ చరిత్రలో నిలిచిపోయే విధంగా పార్టీలు బీసీలకు న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు బాదామోని శ్రీనివాస్ గౌడ్, తండు చంద్రయ్య గౌడ్, బి ఆర్ యస్ పార్టీ బిసి నాయకులు గిరమోని శ్రీనివాస్, రెడ్డి కోటేష్, బి జె పి బిసి నాయకులు అమనగంటి కృష్ణ కద్తాల బాలు మైనారిటి బిసి నాయకులు అబ్దుల్ కలీం, అబ్దుల్ ఖాదర్, గుర్రం సురేష్ నేత, బయ్యా మల్లయ్య యాదవ్, ఎండీ రషీద్, పొలం లక్ష్మణ్, వావిల్లా సాలయ్య తదితరులు పాల్గొన్నారు

# మృతి చెందిన ఈసీ ఏ.ఎన్.ఎం సుజాత కుటుంబానికి రూ.1లక్ష 60 వేలు ఆర్థిక సాయం




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: నవంబర్ 25(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ డివిజన్ పరిధిలోని విధులు నిర్వహిస్తున్న ఈసీ ఏ.ఎన్.ఎం సుజాత ఇటీవల ప్రమాదవశాత్తు అకాల మరణం పొందారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా వైద్యాధికారి మనోహర్ చేతుల మీదుగా కుటుంబ పిల్లల భవిష్యత్తు కోసం సహా యార్థం గాను 1,60,000 నగదు రూపాయలను మంగళవారం జిల్లా పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో డిపాజిట్ చేయించడం జరిగింది. జిల్లా ఈసీ ఏఎన్ఎం ల పక్షాన ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పనిచేస్తున్న ఈసీ ఏఎన్ఎం లు అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.సీతాదేవి జిల్లా అధ్యక్షురాలు బి.మీనా స్టేట్ జాయింట్ కార్యదర్శి ఏ. సుమతి,స్టేట్ జనరల్ సెక్రెటరీ జి.విజయలక్ష్మి డాక్టర్ జ్యోతి సహకారంతో నీది సేకరించడం జరిగిందని మృతుని మృతురాలి కుటుంబానికి సహకారం అందించిన ప్రతి ఒక్కరికి జిల్లా అధ్యక్షురాలు మీనా ధన్యవాదాలు తెలిపారు.

# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎస్పీ సునిత రెడ్డి

**- సునిత రెడ్డి,ఐపీఎస్**
**- వనపర్తి శాంతి%-%అభివృద్ధి లక్ష్యంగా పరస్పర సమన్వయం**
**- శాంతి భద్రతలపై కీలక చర్చలు - ఎస్పీ, కలెక్టర్ సమావేశం**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 25 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్ మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా శాంతి భద్రతలు, నేర నియంత్రణ, ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చించుకున్నారు. రెవెన్యూ,పోలీసు విభాగాల పరస్పర సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని ఇద్దరు అధికారులు నిర్ణయించారు. రోడ్డు ప్రమాదాల తగ్గింపు, యువతలో చట్ట అవగాహన కార్యక్రమాలు, మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యల పరిష్కారంలో వేగవంతమైన స్పందనకు కట్టుబడి పనిచేస్తామని నూతన ఎస్పీ తెలిపారు. జిల్లా శాంతి, అభివృద్ధి లక్ష్యంగా అధికార వ్యవస్థ కలిసి పనిచేయనుందని కలెక్టర్ శ్రీ ఆదర్శ్ సురభి ఐఏఎస్. పేర్కొన్నారు.

# మచిలీపట్నంలో క్షీణించిన పారిశుధ్యం



**- క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ కరువు**
**- పారిశుధ్యంపై ప్రజలు అసంతృప్తి**

మచిలీపట్నం, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరోకృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో పారిశుధ్యం క్షీణించింది. నానాటికి తీసికట్టు అన్న చందాన పారిశుధ్యం కనపడుతోంది. ప్రజా ప్రతినిధులు చెప్పేదానికి,వాస్త వేలకు మధ్య వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తోంది. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందాన. పేరుకు బందరు పట్టణం నగర పాలక సంస్థ .కానీ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విధంగా పారిశుధ్యం కనపడుతోంది అని ప్రజలు విమర్శిస్తున్నారు. రహదారులు వెంబడి చెత్తకుప్పలే దర్శన మిస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. పారిశుధ్యం గాడితప్పిందని ప్రజలు పెదవి విరుస్తున్నారు. ప్రజల అసంతృప్తిలో వాస్తవం లేకపోలేదు. అధికారులు పట్టణంలో పర్యటిస్తూ పారిశుధ్య కార్మికుల పై పర్యవేక్షణ చేస్తుండాలి. ప్రధానంగా నగరపాలక సంస్థ కమీషనర్ వార్డు స్థాయిలో పర్యటిస్తుంటే పారిశుధ్యం మెరుగుపడుతుంది. కానీ కమీషనర్ బాపిరాజు ఇటీవల కాలంలో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయటం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల వచ్చిన తుఫాను సమయంలో మాత్రమే క్షేత్ర స్థాయిలో పర్యటించారు. అంతకు మించి కమిషనర్ చొరవ తీసుకోవటం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ కు మరో అధికారి వున్నారు. ఆయన నగరపాలక సంస్థ ఉప కమీషనర్ గోపాల రావు. ఇద్దరు అధికారులు వున్నప్పటికీ కూడా పట్టణంలో పారిశుధ్యం క్షీణించటం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానం పట్టణానికే ప్రధాన కూడలి అయిన కోనేరు సెంటర్ చుట్టూ ప్రక్కల పెద్దసంఖ్యలో వాణిద్య సముదాయాలు వున్నాయి. వీటికి తోడు చిరు వ్యాపారులు,తోపుడు బళ్ళు వ్యాపారులు. వీరిలో ఎక్కువ శాతం మంది అవసరం లేని చెత్తను రోడ్లపై పారేస్తున్నారన్న అపవాదు ఉంది. ఇది వాస్తవం కూడా. చెత్త,చెదారం రహదారులపై పారవేస్తుంటారు. వీరిని నియంత్రించేవారు లేకపోవటం పెద్ద సమస్యగా మారింది. ఇక్కడ తప్పు వ్యాపారులదా లేక అధికారులదా అన్న విషయాన్ని అటుంచితే,పారిశుధ్యం విషయం లో అధికార యంత్రాంగం పూర్తిగా విఫల మయ్యిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికార యంత్రాంగం వార్డుల్లో పర్యటించి నప్పుడే సమస్య పరిష్కారం లభిస్తుందని ప్రజలు గట్టిగా నమ్ముతున్నారు. ఏది ఏమైనప్పటికీ జిల్లా కేంద్రం మచిలీపట్నంలో అధ్వాన్నంగా ఉన్న పారిశుధ్యం పట్ల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# కార్పొరేట్లకు దాసోహంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు




**- మావోయిస్టులతో చర్చలు నిర్వహించాలి**
**- స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి%-%సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య.**

కాకినాడ, నవంబర్ 25 (నిజం ప్రతినిధి):కార్పొరేట్ కంపెనీల లాభాల కోసమే కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని వారికి సహజ సంపదను దోచిపెడుతున్నాయని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం హెూం శాఖతో చర్చలు జరుపు కొనేందుకు అవకాశం ఇవ్వాలని కోరిన మావోయిస్టులను పట్టుకొని కాల్చి చంపడం తగదన్నారు. అలాగే తెలంగాణ వలే రాష్ట్రంలో కుల, గణన నిర్వహించి స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. సిపిఐ కాకినాడ జిల్లా మహాసభలు సందర్భంగా జరగనున్న మహాసభలకు హాజరయ్యేందుకు ఆయన వచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక హెూటల్లో ఈశ్వరయ్య విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్పోరేట్లకు కొమ్ముకాస్తూ అడవులు గనులు ఇతర సాధసంపదను కార్పొరేట్లకు అప్పగిస్తుందని చెప్పారు. మావోయిస్టులను బలవంతంగా తీసుకుపోయి కాల్చి చంపారన్నారు. లొంగిపోతామనే సమాచారాన్ని అందించారని వారు మరల తిరిగి విడుదలైతే కార్పొరేట్లను వ్యతిరేకంగా పనిచేస్తారని ఉద్దేశంతో మావోయిస్టులను దారుణంగా హతమార్చారన్నారు. ఇవంతా ఫేక్ కౌంటర్లని చెప్పారు. అటవీ సంపాదన రక్షిస్తున్న1600 మంది గిరిజన బిడ్డలను పొట్టన పెట్టుకున్నారన్నారు. మిగిలిన మావోయిస్టులను చర్చలకు ఆహ్వానించి ఈ సమస్యను పరిష్కరించుకోవాలని ఈశ్వరయ్య సూచించారు. ఈ రాష్ట్రంలో ప్రభుత్వాలకు సిపిఐ ప్రత్యామ్నాయ విధానంగా మారుతుందని అందుకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించి యువతలో చైతన్యం పెంపొందించి అన్ని సామాజిక వర్గాలను కలుపుకుపోతామని ఈశ్వరయ్య చెప్పారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు, సిపిఐ కాకినాడ జిల్లా కార్యదర్శి కే బోడకొండ, సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, నగర కార్యదర్శి పప్పు ఆదినారాయణ, బొబ్బిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మార్పు కోసం ముందడుగు





**-జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జి.శ్రీనివాసురావు.**

కాకినాడ, నవంబర్ 25 (నిజం ప్రతినిధి):లింగ అసమానత్వ సమస్యలు ఎదుర్కొనేందుకు నూతన చైతన్యం 4.0 ను “మార్పు కోసం ముందడుగు” వికసిత గ్రామీణ భారత్ దిశగా సమ్మిళత వృద్ధికి ఆర్థిక సాధికారతకు మహిళలే ముందు ఉండాలనే నినాదంతో జిల్లాల స్థాయిలో జెండర్ కార్యక్రమములు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జి.శ్రీనివాసురావు అన్నారు. నూతన చైతన్యం 4.0 ప్రచారాన్ని మంగళవారం న్యూఢిల్లీ నుంచి వ్యవసాయ మరియు రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వర్చ్యువల్ గా ప్రారంభించిన ఈ కార్యక్రమానికి కాకినాడ గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయం నుంచి డీఆర్డీఏ పీడీ జి.శ్రీనివాసురావు.. జిల్లా సమాఖ్య సభ్యులు, సిబ్బందితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా లింగ అసమానత్వ సమస్యలను ఎదుర్కొనే లక్ష్యంతో ఈ నెల 25 నుంచి డిసెంబర్ 23 వరకు నూతన చైతన్యం 4.0 “మార్పు కోసం ముందడుగు” వికసిత గ్రామీణ భారతదేశ గా సమ్మిళిత వృద్ధికి ఆర్థిక సాధికారతకు మహిళలే ముందుండాలనే నినాదంతో జిల్లాలో లింగ సమానత్వంపై ప్రచార, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఏపీడి ఎంఎం. జిలాని, డీపీఎంలు, అన్ని మండలాల జిల్లా సమైక్య సభ్యులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే స్మార్ట్ సిటీని మరింత సుందర నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**- ఇన్చార్జి కమిషనర్ ఎన్ వి ఏ సత్యనారాయణ.**



కాకినాడ, నవంబర్ 25 (నిజం ప్రతినిధి):కాకినాడ నగరాన్ని పరిశు భ్ర నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు స్వచ్ఛమైన, ఆరోగ్యవంతమైన జీవించేలా మున్సిపల్ సిబ్బంది పని చేస్తారని మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జ్ కమిషనర్ ఎన్వివి సత్యనారాయణ అన్నారు. ఈరోజు బాహ్య పర్యటనలో భాగంగా సర్కిల్%–%5, 7, 11, 12 పరిధిలోని పలు వార్డుల్లో పారిశుద్ధ్య పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించి తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇచ్చేలాగా ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు పారిశుద్ధ్య కార్మికులు సమయానికి ఇంటికి వచ్చి చెత్త సేకరిస్తున్నారా , చెత్త సేకరణ సమస్యలు ఏమైనా ఉన్నాయా అనే అంశాలను స్వయంగా విచారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపరిశుభ్రమైన కాకినాడ కోసం ప్రజల భాగస్వామ్యమే ప్రధాన శక్తి. ప్రతి కుటుంబం బాధ్యతగా వ్యవహరించినప్పుడే పరిశుభ్ర నగర లక్ష్యం నిజం అవుతుంది” అని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో అన్నా క్యాంటీన్ ను పరిశీలించి నాణ్యమైన ఆహారం అందుతుందా లేదా అని అక్కడి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక ప్రజలు తమ ఇంటిలో చెత్తను కార్మికులు రాని రోజుల్లో చెత్తను రోడ్లపై వేయడం పూర్తిగా మానుకోవాలని, ఇంట్లోనే నిల్వచేసి తదుపరి రోజు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పరిశీలన కార్యక్రమంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డా. పృధ్విచరణ్, శానిటేషన్ సూపర్వైజర్ రాంబాబు, డి.ఇ. ఆదినారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య, రెవెన్యూ, లీగల్, స్త్రీ శిశు సంక్షేమం కమిటీ సమావేశం





కాకినాడ, నవంబర్ 25 (నిజం ప్రతినిధి):కాకినాడ రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో మంగళవారం వైద్య ఆరోగ్యం, రెవెన్యూ, లీగల్, స్త్రీ శిశు సంక్షేమం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి సబ్ డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రియెట్ అథారిటీ, డివిజన్ స్థాయి పీసీ, పీఎన్డీటీ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డీఐఓ డా.కె.వి. సుబ్బ రాజు మాట్లాడుతూ గర్భస్థ పిండ ఆరోగ్య పర్యవేక్షణకు సంబంధించిన పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లపై నిఘా పెట్టామన్నారు. అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలు లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్ట రీత్యా నేరమని, డివిజన్ స్థాయిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. స్కాన్ సెంటర్స్ నిర్వహిస్తున్న వైద్యులు లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్టు తెలిస్తే పీసీపీఎన్డీటీ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్కాన్ సెంటర్ ను సీజ్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కాకినాడ డివిజన్ స్థాయిలో గుర్తింపు పొందిన 115 స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్లు, చేసి ఆకస్మిక తనిఖీలు సక్రమంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో చట్ట వ్యతిరేకంగా గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ కేంద్రాల సమ చారము లేక నమోదు కానీ స్కానింగ్ కేంద్రాలు మరియు అర్హత లేని వైద్యులు వివరములు టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 3365 మరియు వాట్సప్ నెంబర్ – 9494113365కు తెలియ చేయవలసిందిగా ఆయన కోరారు. సమావేశంలో జీజీహెచ్ రేడియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. జి.హరిత, వన్ టౌన్.సి.ఐ పి.స్వామి నాయుడు, పిఠాపురం సీహెచ్సీ డా.చందన, హెల్త్ ఎడ్యుకేటర్లు విజయ లక్ష్మి, రాంబాబు, కృష్ణ శేఖర్, ఎల్.శృతి మోనిటరింగ్ కన్సల్టెంట్ మరియు ఇతర సిబ్బంది ఇతర పాల్గొన్నారు.

# రైతు కోసం గంటలు కాదు క్షణాల్లో స్పందించే ప్రభుత్వం మా కూటమిప్రభుత్వం” -మంత్రి నాదెండ్ల మనోహర్

**- ఈ ప్రభుత్వం మాట కాదు నిబద్ధత చూపుతుంది%-% మంత్రి**

బిక్కవోలు నవంబర్ 25 (నిజం చెపుతాం న్యూస్)అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురంలో రైతు సేవా కేంద్రాన్ని సందర్శించిన ఆహార %d% పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డితో కలిసి రైతుల సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలో జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. రైతుల కోసం పారదర్శక వ్యవస్థను తీసుకొచ్చినది కూటమి ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. స్వర్గీయ నల్లమిల్లి మూలారెడ్డితో తన నాన్నకు ప్రత్యేక అనుబంధం ఉందని, ఆ నేపథ్యంలోనే ఆ కుటుంబం గురించి తనకు లోతైన అవగాహన ఉ ందని మంత్రి తెలిపారు, రామకృష్ణారెడ్డి తపనతో పనిచేసే నాయకుడు అని కొనియాడారు.గత ప్రభుత్వం ₹1674 కోట్ల బకాయిలు పెట్టి పారిపోయినా, రైతుల కోసం వాటిని కూటమి ప్రభుత్వం తీర్చిందని గుర్తు చేశారు.ఈ సంవత్సరం అనపర్తి నియోజకవర్గంలో 93 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం వస్తుందని వచ్చే ప్రతి బస్తా ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. గత సంవత్సరం 48 గంటల్లో అన్నాం కానీ 24 గంటల్లోనే చెల్లింపులు చేసాం ఈ సంవత్సరం కేవలం నాలుగు గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చేస్తున్నామని తెలిపారు.రైతుల పంటలను కాపాడేందుకు టార్పాలిన్‌ను ఉచితంగా అందజేయనున్నట్లు ప్రకటించారు. మద్దతు ధర కంటే తక్కువకు ధాన్యం కొనొద్దని రైస్ మిల్లర్లకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి నాయకులు, బిక్కవోలు మండలం కూటమి నాయకులు,బలభ ద్రపురంగ్రామ ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు పాల్గొన్నారు




# మంచి చిత్రాలకు ఆదరణ ఎప్పుడూ ఉంటుంది-మంత్రి సుభాష్




ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (మలికిపురం), చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో..నవంబర్ 25.. నిజం చెపుతాం న్యూస్.. సందేశాత్మక చిత్రాలను ప్రజలు ఎప్పుడూ ఆదరిస్తారని, మంచి కథతో సమాజాన్ని జాగృతం చేయవచ్చని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, సినిమా టోఫిగ్రఫీ , పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ లు పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురంలో రామ్కీ ప్రొడక్షన్ నెంబర్ వన్ సౌజన్యం లో తెరకెక్కుతున్న “రాజీ” (నో కాంప్రమైజ్ ట్యాగ్ లైన్ ) నూతన చలనచిత్ర షూటింగ్ కార్యక్రమంలో ఇరువురు మంత్రులు పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. తొలుత మలికిపురం చంటి రాజుగారి విల్లాస్ సమీపంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ చిత్రంలో హీరోగా రామ్ కి, రెండవ హీరోగా సందీప్, నటిస్తుండగా, హీరోయిన్ గా జయశ్రీ బర్మన్ (అస్సాం) తొలిసారిగా నటిస్తున్నారు. ఈ చిత్రానికి దర్శకునిగా గెద్దాడ ప్రసాద్ కాగా, ప్రముఖ నటులు రాజీవ్ కనకాల, పృథ్వీరాజ్, జబర్దస్త్ టీం నుంచి జూనియర్ ఆర్టిస్టులు నటిస్తున్నారు. అనంతరం మంత్రులు వాసంశెట్టి సుభాష్, కందుల దుర్గేష్ లు మాట్లాడుతూ సందేశాత్మక చిత్రాలను ప్రజలు ఎల్లప్పుడూ ఆదరిస్తారన్నారు. ఇంటిల్లపాది సంతోషంగా చూసే సినిమాలు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సినిమా కేవలం కథ కాదని ప్రేక్షకులను ఆలోచింపజేసే ప్రయత్నంగా ఉండాలన్నారు. ప్రతి సినిమా ఒక కొత్త ప్రయాణమని, ఈ చిత్రం ప్రేక్షకుల హృదయాలను గెలుచుకోవాలని ఆశిస్తున్నామన్నారు. కేరళ ను తలపించే కోనసీమ, గోదావరి జిల్లాల అందాలు చలనచిత్ర షూటింగ్లకు అనుకూలమని అన్నారు. కార్మికులకు సోషల్ సెక్యూరిటీ కోడ్ అమలు చేస్తామన్నారు. సోషల్ సెక్యూరిటీ కార్మికుల జీవితాలకు భరోసాగా నిలుస్తుంది అన్నారు. అనంతరం మంత్రులు రామ్ కి ప్రొడక్షన్ నెంబర్ వన్ క్లాప్ కొట్టి షూటింగ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, చలనచిత్ర నటీనటులు, కాంగ్రేగుల రాము తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ గూటికి చేరిన వైసీపీ నాయకులు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం), చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో..నవంబర్ 25 నిజం చెపుతాం న్యూస్...డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం కె.గంగవరం మండలంలో వైఎస్ఆర్సిపి కి పెద్ద షాక్ తగిలింది. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు మంగళవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరిని మంత్రి సుభాష్ తెలుగుదేశం పార్టీ కండువాను కప్పి సాదరంగా పార్టీలోనికి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమం పట్ల ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో దివాళ తీసింది అని, ఆ నష్టాలను పూరించి రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు నాయుడు గాడిలో పెట్టారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో రాజీ పడకుండా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. నూతన పరిశ్రమలు ఏర్పాటు ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. పార్టీలో చేరిన వారంతా క్రమశిక్షణ, ఐకమత్యంతో మిగిలిన నాయకులను కలుపుకొని ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ పనితీరు తమను ఆకట్టుకున్నాయని ఇకనుంచి మంత్రి సుభాష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కోసం పని చేస్తామని ఈ సందర్భంగా వారు ప్రకటించారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో కుడుపూరు గ్రామ సర్పంచ్ పిల్లి రాంబాబు, గుడిగండ్ల గ్రామ సర్పంచ్ పిల్లి దొరబాబు, తాళ్లపూడి, పేకేరు ఎంపీటీసీ కోట రామకృష్ణ, కూళ్ల ఎంపీటీసీ పిల్లి దుర్గాప్రసాద్, గంగవరం మండలం వైఎస్ఆర్సిపి యువజన సంఘం అధ్యక్షులు జుత్తుక శ్రీనివాస నాగేంద్రప్రసాద్, పేకేరు నుంచి చిట్టూరి శ్రీనివాస్, రామచంద్రపురం 20 వార్డు నాయకుడు సూరంపూడి సుబ్రహ్మణ్యం తదితరులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

# ఇంటింటికి చేరి రైతుల సమస్యలు తెలుసుకున్న మంత్రి నాదెండ్ల-ఎమ్మెల్యే నల్లమిల్లి



అనపర్తి నవంబర్ 25 (నిజం చెపుతాం న్యూస్) అనపర్తి మండలం పొలమూరులో “రైతన్న%ొ% మీ కోసం%ొ%” కార్యక్రమాన్ని రాష్ట్ర పౌర సరఫరాల %d% వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా రైతుల ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి సందేశ పత్రాలను అందజేశారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, రైతులకు అందుతున్న లబ్ధులను వారికి వివరించారు.ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల రైతులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించి కొనుగోలు ప్రక్రియపై రైతులకు అవగాహన కల్పించారు. రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. గతేడాది కంటే ఈ ఏడాది ఎంఎస్పీని రూ.72 పెంచి రైతులకు మరింత మద్దతు కల్పించామని తెలిపారు.రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రైతు కుటుంబాల ఆదాయం పెరగాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముందడుగు వేస్తున్నారని పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం సేకరణ కోసం 14 వేల కోట్ల రూపాయలు కేటాయించినట్లు వెల్లడించారు.రైతులకు పంచసూత్రాలను వివరించిన మంత్రి నాదెండ్ల, “సంక్షేమం, అభివృద్ధి రెండూ చేసి చూపించే ప్రభుత్వమే కూటమి” అని అన్నారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కూడా రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను విచారించారు. కార్యక్రమానికి స్థానిక రైతులు విశేషంగా హాజరయ్యారు.

# ఖాళీగా ఉన్న సూపరింటెండెంట్ పోస్టును వెంటనే భర్తీ చేయాలి

**- ఆలయ చైర్మన్ కు వినతిపత్రం అందజేసిన ఎమ్మార్పిఎస్ నాయకులు**



యాదగిరిగుట్ట: నవంబర్ 25(నిజం చెపుతాం)యాదగిరిగుట్ట దేవస్థానంలో సూపరింటెండెంట్ పోస్టును అర్హులైన ఎస్సీ ఉద్యోగులచే వెంటనే భర్తీ చేయాలని కోరుతూ ఎమ్మార్పిఎస్ నాయకులు మంగళవారం దేవస్థాన అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పిఎస్ జాతీయ నాయకుడు మంద శంకర్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీలకు కేటాయించిన సూపరింటెండెంట్ పోస్టు 5 నెలల క్రితం ఖాళీ అయినా కూడా నేటికీ అర్హులైన వారిని నియమించలేదని, ఓసి, బిసి సూపరింటెండెంట్ పోస్టులను ఖాళీ అయిన వెంటనే భర్తీ చేశారని విమర్శించారు. ఇదే విషయమై గతంలో ఎన్నోసార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేదని సమాధానం లేదని మండిపడ్డారు. దేవస్థానంలో అర్హత కలిగిన ఎస్సీలకు పదోన్నతి విషయంలో కాలయాపన చేయడం కూడా కుల వివక్ష చూపడమేనని, కావున ఇప్పటికైనా అర్హత కలిగిన ఎస్సీలను గుర్తించి పదోన్నతి కల్పించాలని, అదేవిధంగా కులవివక్ష చూపిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరియు ఇకపై ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

# అయ్యప్పమాలధారణచేపట్టడం పూర్వజన్మ సుకృతం




**- అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 25 ( నిజం చెపుతాం)హరిహర పుత్రుడు శబరి కొండ శ్రీ అయ్యప్ప స్వామి మాలధారణ చేపట్టడం పూర్వజన్మ సుకృతం అని అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి నారాయణపేట జిల్లా అధ్యక్షుడు కాకర్ల భీమయ్య అన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదనిఅన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని శబరి పీఠం సన్నిధానంలో అయ్యప్ప స్వాములకు దాసరి భారతి కిష్టప్ప ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప మలధారణం మోక్షానికి మార్గమని 41 రోజులపాటు మాలధారణచేసి శబరి యాత్ర చేయడం మానవ జన్మకు సార్ధకమని అన్నారు. మాలధారణ స్వాములు దీక్ష నియమనిష్టలతో చేపట్టాలన్నారు. వేకువజామున చన్నీటి స్నానాలు ఆచరించడం ఉపవాస దీక్షలతో అయ్యప్ప స్వామిని స్మరించడంతోఎంతో పుణ్యం లభిస్తుందన్నారు.అంతకుముందు శబరి పీఠం సన్నిధానంలో గణపతి అయ్యప్ప సుబ్రహ్మణ్య స్వామి చిత్ర పటాలకు పూజల తోపాటు అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తి విగ్రహానికి మహా అభిషేకం పుష్పాలంకరణనైవేద్యం మహా హారతిఇచ్చారు.అనంతరం అయ్యప్ప స్వాములకు దాసరి భారతి కిష్టప్ప ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈకార్య క్రమంలో గురు స్వామి పోషల్ మోహన్, కన్నయ్య, మహేష్, భరత్, తిరుపతి, కోస్గి వెంకటేష్ కురువ సత్తి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఇందిరా శక్తి చీరల పంపిణీ చేసిన ఎమ్మెల్యే..

**- పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే....**



లోకేశ్వరం, నవంబర్ 25( నిజం చెపుతాం)లోకేశ్వరం మండలం కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు మంగళవారం ఇందిర మహిళ శక్తి చీరాల పంపిణీ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పవర్ రామారావ్ పటేల్ పాల్గొని లబ్ధిదారులకు చీరాల పంపిణీ చేశారు. అనంతరం వట్టొలి గ్రామంలో నూతన ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి 20 లక్షల తో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణనికి శంకుస్థాపన చేశారు. 10 లక్షల నిధులతో మహిళా సమైక్య సంఘ భవన (వివో బిల్డింగ్) నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను పరిశీలించి, మౌలిక సదుపాయాలు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వాస్తాపూర్ గ్రామంలో 12 లక్షల నిధులతో అంగన్వాడి భవన నిర్మాణనికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి మహిళకు సోదరుడిలా అండగా ఉంటాను. భవిష్యత్తులో మహిళలు ఆర్థికంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి అని ఆకాంక్షించారు. ప్రతి మండల, గ్రామ సమైక్యాలకు భవనాల కోసం స్థలాలు సేకరించి నిధులు కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా వాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి



నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 25 ( నిజం చెపుతాం) ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులకు తగిన ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోరుతూ అర్జీలను అందజేశారు. వారి సమస్యలను విని అర్జీలను స్వీకరించిన అదనపు కలెక్టర్ ప్రజలు ఇచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమానికి 20 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులు తప్పనిసరిగా అగ్రిమెంట్లు తీసుకోవాలి

**- మండల వ్యవసాయ అధికారి నరసింహారావు**



నిజం న్యూస్ నవంబర్25 (వైరా నియోజకవర్గ రిపోర్టర్: రాము)ఏన్కూర్ మండలంలో మొక్కజొన్న విత్తన ఉత్పత్తి కింద సాగు చేసే ప్రతి రైతు అగ్రిమెంట్ తప్పనిసరిగా తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నరసింహారావు సూచించారు. రైతుల ప్రయోజనాల రక్షణలో అగ్రిమెంట్లు కీలక పాత్ర పోషిస్తాయని, పంట నష్టాల వంటి సమస్యలు వచ్చినపుడు చట్టపరమైన రక్షణ పొందేందుకు ఇవి అత్యంత అవసరమని వివరించారు.రైతులు నవంబర్ 30లోపు మొక్కజొన్న విత్తనాలు వేసుకోవాలని సూచించారు. ఏ రకమైన విత్తనాలను కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన రసీదులు తప్పనిసరిగా తీసుకోవాలని, స్థానికంగా గుర్తింపు ఉన్న డీలర్ల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. బయటి ప్రాంతాల నుండి వచ్చి నమ్మశక్యం లేని విధంగా విత్తనాలు విక్రయించే వ్యక్తులపై నమ్మకం పెట్టుకోవద్దని హెచ్చరించారు. సందేహాలు లేదా అదనపు సమాచారం కోసం వ్యవసాయ శాఖ అధికారులను ప్రత్యక్షంగా సంప్రదించాల్సిందిగా రైతులకు నరసింహారావు సూచించారు. సరైన సమాచారంతో ముందస్తు చర్యలు తీసుకుంటే నకిలీ విత్తనాల వల్ల జరిగే నష్టాలనుండి రైతులు పూర్తిగా దూరంగా ఉండగలరని తెలిపారు.రైతులు ప్రభుత్వ వ్యవసాయ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించి, అగ్రిమెంట్లు తీసుకోవడం, డీలర్ల వివరాలు చెక్ చేయడం వంటి జాగ్రత్తలు పాటించి సురక్షితంగా పంట సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి నరసింహారావు కోరారు.

# ఆర్థిక అక్షరాస్యత పై అవగాహనా






**- పాల్గొన్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ అధికారులు**

**- జిల్లా ఎల్డియం ఉత్పల్ కుమార్ ధామ్**

తలమడుగు నవంబర్ 25( నిజం చెపుతాం ప్రతినిధి): దేవపూర్ గ్రామంలో మావల సిఎఫ్ఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమానికి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్డియం ఉత్పల్ కుమార్ ధామ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలన్నారు. వినియోగదారుల రక్షణ కొరకు బ్యాంకులు నిరంతరం కృషి చేస్తాయన్నారు. బ్యాంకు సేవలు వినియోగించుకోవాలన్నారు ప్రతి ఒక్కరూ ఖాత కలిగి ఉండాలన్నారు. ఖాతాకు కేవైసీ చేసుకోవాలని నామినీ లను తప్పకుండా పెట్టాలని తెలిపారు సైబర్ నేరగాళ్ల మోసాలు రోజురోజుకు పెరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని తెలియని వ్యక్తుల ఫోన్లకు మెసేజ్ లకు స్పందించవద్దని బ్యాంకు ఖాతా ఆధార్ వివరాలు ఓటీపీ లు ఎవరికి చెప్పవద్దని తెలిపారు. మొబైల్ కి వచ్చే లింకులు ఓపెన్ చేయవద్దని సూచించారు ఒకవేళ మీరు మోసపోయారని ఎలాంటి అనుమానం వచ్చినా సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కు సంప్రదించాలని లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయాలని తెలిపారు కౌన్సిలర్స్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆర్థిక ఖర్చులకు అనుగుణంగా బడ్జెట్ ప్రణాళిక రూపొందించుకొని డబ్బులు పొదుపు చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు డిజిటల్ బ్యాంకింగ్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు డిజిటల్ బ్యాంకింగ్ ద్వారా లావాదేవీలు సులభతరం అవుతాయని తెలిపారు. ఉట్నూరులోని ఎస్బిఐ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత వసతి భోజన సౌకర్యంతో శిక్షణ ఇస్తున్నారని అర్హులు ఆసక్తి గలవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్క్లెమ్డ్ డిపాజిట్ కు సంబంధించి ఎవరైనా డిపాజిటర్లు మరణిస్తే వారి కుటుంబ సభ్యులు నిబంధనల ప్రకారం బ్యాంకు ద్వారా వచ్చే లబ్ధి పొందాలని సూచించారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన జీవనజ్యోతి బీమా యోజన సుకన్య సమృద్ధి యోజన అటల్ పెన్షన్ యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. భీమా చేసుకోవడం ద్వారా కుటుంబాలకు భీమా ఉంటుందని అన్నారు. ఎంఎస్ఎంఈ డిస్టిక్ మేనేజర్ పృథ్వీరాజ్ మాట్లాడుతూ సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుతో యువతకు స్వయం ఉపాధి పొందవచ్చు అన్నారు. అనంతరం ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ అధికారులు ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమంపై గ్రామస్థుల అభిప్రాయాన్నీ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ సివిల్ సర్వీసెస్ అధికారులు నేహా గోయల్ (ఐడిఏఎస్) క్రితి జోషి (ఐఆర్ఎస్) గౌతమ్ పటేల్ (ఐఎస్ఎస్) అనిమేష్ సింగ్ (ఐఏ %డ%ఏఎస్) మహిపాల్ దాన్(ఐపీఓఎస్) ఎంఎస్ఎంఈ డిఎం పృథ్వీరాజ్ కౌన్సిలర్స్ కమలాకర్ భూమన్న సత్యనారాయణ కార్యదర్శి వినోద్ తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయానికి ‘అజోల్లా’ వరం- తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు!

**- వ్యవసాయ సంచాలకులు తాతారావు,**

**- వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మణరావు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ, మణుగూరు నవంబర్ 25 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించేందుకు అజోల్లా సాగు వైపు మొగ్గుచూపుతున్నారు. నీటిమీద పెరిగే ఈ చిన్న ఫెర్న్ మొక్క వ్యవసాయం, పశుసంవర్ధకంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ఎంతో మేలు చేస్తోంది. ముఖ్యంగా వరి సాగులో అజోల్లా ‘గ్రీన్ గోల్డ్’లా పనిచేస్తుందని వ్యవసాయ నిపుణులు వెల్లడిస్తున్నారు.వ్యవసాయంలో అజోల్లా ప్రధాన ప్రయోజనాలు సహజ నైట్రోజన్ ఎరువు అజోల్లాలో నివసించే అనాబినా అనే శైవలం వాతావరణ నైట్రోజన్‌ను బంధించి మట్టికి అందిస్తుంది.వరి వెళ్ళల్లో అజోల్లా కలిపితే 25%-%30% రసాయన నైట్రోజన్ ఎరువు అవసరం తగ్గుతుంది.మట్టిలో అమోనియా నష్టం తగ్గి పంటకు అవసరమైన పోషకాలు ఎక్కువగా అందుతాయి.మట్టి రసాయన నిర్మాణం మెరుగుదలమట్టిలో సేంద్రియ పదార్థాలు పెరిగి ఫర్టిలిటీ బాగా పెరుగుతుంది. సూక్ష్మజీవుల క్రియాశీలత అధికమవుతుంది.మట్టిలో నీటిని నిలుపుకునే శక్తి పెరిగి వేసవిలో కూడా పంటలు బాగా పెరుగుతాయి. కలుపు మొక్కల నియంత్రణ నీటి మీద పరుచుకొని నేలకి సూర్యకాంతి రాకుండా చేసి కలుపు మొక్కల పెరుగుదలను అడ్డుకుంటుంది. వరి సాగులో విపరీత ప్రయోజనం నాటిన 8%-%10 రోజుల తర్వాత వదలితే పీవీలు తగ్గి రూట్ వృద్ధి పెరుగుతుంది.వరి దిగుబడి 10%-%15% పెరుగుతుంది. విత్తనాలను పక్షుల నుంచి రక్షిస్తుంది. రసాయన ఎరువులపై ఆధారాన్ని తగ్గిస్తుందిరసాయన ఎరువులు, పురుగుమందుల ఖర్చు గణనీయంగా తగ్గుతుంది.పర్యావరణ కాలుష్యం కూడా తగ్గుతుంది. పంటల రోగనిరోధక శక్తి పెంపు ఫోటోసింథసిస్ వేగం పెరిగి ఆకుల బలం మెరుగుపడుతుంది.వైరస్, ఫంగల్ వ్యాధులు తగ్గే అవకాశం ఉంటుంది. వర్మీకంపోస్ట్‌కు ఉత్తమ ముడి పదార్థం అజోల్లాను ఆవులతో కలిపి వర్మీకంపోస్ట్ తయారు చేస్తే త్వరగా, నాణ్యమైన కంపోస్ట్ సిద్ధమవుతుంది. మట్టిరకాన్ని బట్టి అజోల్లా ప్రయోజనంమట్టిరకం అ జ ో ల ా ్ల ప్రభావంఇసుక మట్టిరు, సేంద్రియ పదార్థాల నిల్వ పెరుగుతుందినలుపు మట్టినైట్రోజన్ అందుబాటు పెరుగుతుందివరి వెళ్ళలుఎరువు తగ్గింపు ం కలుపు నియంత్రణ ం దిగుబడి పెరుగుదల రైతులకు లాభాల సారాంశం తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉత్పత్తి పంట నాణ్యత మెరుగుదలదిగుబడి పెరుగుదలపర్యావరణ పద్ధతి అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు తాతారావు వ్యవసాయ విస్తీర్ణ అధికారి లక్ష్మణరావు మరియు అధికారులు రైతులు కోండ్రు మల్లేష్ బానోత్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బాసర ఐఐఐటిలో స్పిక్ మాకే సాంస్కృతిక మహోత్సవానికి అంతా సిద్ధం



నవంబర్ 25 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) డిసెంబర్2%-%5తేదీలమధ్య 4వతెలంగాణ రాష్ట్ర స్థాయి సమ్మేళనం.భారతీయ సాంప్రదాయ కళలను యువతకు చేరువచేయడంలో అగ్రగామిగా నిలిచిన ‘స్పిక్ మాకే(స్పిక్ మాకే- సొసైటీ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండియన్ క్లాసికల్ మ్యూజిక్ అండ్ కల్చర్ ఆమోంగెస్ట్ యూత్) నాల్గవ తెలంగాణ రాష్ట్ర సమ్మేళనం ఈసారి బాసర ఐఐఐటి వేదికగా ఘనంగా జరగడానికి సిద్ధమైంది. డిసెంబర్ 2 నుండి 5వ తేదీ వరకు జరగనున్న ఈ నాలుగు రోజుల సాంస్కృతిక ఉత్సవానికి భారీ స్థాయిలో ఏర్పాట్లు పూర్తయ్యాయి.ఈ సమ్మేళనంలో భారతదేశంలోని వివిధ ప్రఖ్యాత గురుపరంపరలకు చెందిన 70 మంది దిగ్గజ కళాకారులు,శాస్త్రీయ సంగీత విద్వాంసులు, నృత్యకారులు పాల్గొననున్నారు. వారి ప్రదర్శనలు, ఇంటరాక్షన్ సెషన్లు విద్యార్థుల్లో కళాప్రేమను, భారతీయ సంస్కృతిపట్ల అవగాహనను మరింతగా పెంపొందించనుంది.తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాలల నుండి 300 మందికి పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ సమ్మేళనంలో పాల్గొనటానికి నమోదు చేసుకున్నారు.వారికి గురుకుల శైలిలోనడిచే వర్క్‌షాప్‌లు,నాదయోగ సెషన్లు,హఠయోగ, ప్రదర్శనలు, ప్రతిభావంతులైన కళాకారులతో సంభాషణలు వంటి అనేక కార్యాచరణలు అందుబాటులో ఉండనున్నాయి.బాసర ఐఐఐటీలో సమ్మేళనం జరుగుతుండటంతో ఇప్పటికే విద్యార్థులు అధిక ఉత్సాహంతో వేదికలను అలంకరించి క్యాంపస్ మొత్తం ఒక సాంస్కృతిక క్షేత్రంలా మార్చివేయబోతున్నారు. తెలంగాణలోనీ యువతకు ఇది ఒక అరుదైన కళాయాత్ర అవుతుందని నిర్వాహకులు భావిస్తున్నారు.

# వ్యవసాయ కూలీల జీవన గమనం ప్రశ్నార్థకం

**- వ్యవసాయ రంగంలో కూలీలకు పని దొరకడం లేదు**


**- వ్యవసాయ కూలీలకు ఏడాదికి 12,000 చెల్లించాలి**

**- మాస్ లైన్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య**




తిరుమలాయపాలెం నవంబర్ 25 నిజం చెపుతాం న్యూస్,,తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ కూలీల జీవనం ఎంతో ప్రశ్నార్థం గా ఉందని రాష్ట్రంలో 55 % వ్యవసాయ భూమి కలిగి ఉన్న రాష్ట్రంలో ఆధునీకరణ యంత్రాల వ్యవసాయం చేయడం ద్వారా వ్యవసాయ కూలీలు పని దొరకక దుర్భర జీవితం గడుపుతున్నారని మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు. మండల పరిధిలోని దమ్మాయిగూడెం పొట్లపల్లి శ్రీశైలం నగర్ వేదికగా జరిగిన ఏఐపికేఎంఎస్ అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రథమ మహాసభలను ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలో అధ్యక్ష వర్గం ఆర్ శివలింగం, ఎస్ వెంకటేశ్వర్లు, గంట శ్రీను, అధ్యక్షతనలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 50 శాతం వ్యవసాయం భూమి కలిగి ఉన్న రాష్ట్రంలో వ్యవసాయ కూలీలకు పని పని దొరకపోవడం వ్యవసాయం యాంత్రికరణ పద్ధతిలో చేయడం ద్వారా కూలీలకు సంవత్సరం పొడుగునా పనులు దొరకట్లేదని ప్రభుత్వం వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని ఆయన అన్నారు. ప్రతి వ్యవసాయ కూలికి సంవత్సరానికి 12,000 రూపాయల ఆర్థిక ప్రోత్సాహం కల్పించాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆర్గారంటీ అమలను వెంటనే అమలు చేసి వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని ఆయన అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్ శక్తులను ప్రోత్సహిస్తుందని ఆయన దూయబెట్టారు. పాలక ప్రభుత్వాలు పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడాలని లేనియెడల భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ ప్రజాపంథా నాయకులు బందెల వెంకయ్య, కమ్మకోమటీ నాగేశ్వరావు, కూసు అప్పారావు, తిమ్మిడి హనుమంతరావు, ఆరెపల వెంకన్న, సోమనపల్లి వెంకటేశ్వర్లు, కొత్తపల్లి వెంకటరెడ్డి, ఉన్నం నరేష్, కొల్లి నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల హక్కుల కోసం మణుగూరులో సునామి





**- 42% రిజర్వేషన్ ఇవ్వకపోతే ప్రభుత్వాలు కూల్చడమే ప్రత్యామ్నాయం!**
**- 46 జిఓ రద్దు చేయాలి॥**
**-42% రిజర్వేషన్ వెంటనే ఇవ్వాలి- మణుగూరులో బీసీ గర్జన"**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:మణుగూరు నవంబర్ 25 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరు లో, ఇంతకుముందు ఎన్నడూ చూడని బీసీల ఐక్యశక్తి, ఆవేదన, ఆగ్రహం ఒకేస్థలం చేరి కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై అదిరిపోయే గర్జన చేశారు. బీసీలు ఒక్కసారిగా కదిలితే దేశానికే దిక్కులు తప్పుతాయని, మణుగూరులో చూపిన ఈ నిరసన ర్యాలీ నిరూపించింది.ఈ మహా ర్యాలీ జాజుల శ్రీనివాస్ గౌడ్ గారి జాతీయ రాష్ట్ర కార్యదర్శి %ం% ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి బుర్ర సోమేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకత్వం వహిస్తూ సాగింది. కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వాలకు బీసీల జేఏసీ ఆగ్రహం."మాకు న్యాయం చేయండి॥"% లేకపోతే మీ కుర్చీలు కూల్చేస్తాం!"నిరసనకారుల నినాదాలు మణుగూరులోనే కాదు॥"% ప్రభుత్వాల చెవుల వద్దకు నేరుగా తాకేంత ఘోరంగా వినిపించాయి. మా రిజర్వేషన్లను కోస్తే॥"% మీ ప్రభుత్వాలను కూల్చేస్తాం!"42 శాతం అన్యాయం॥"% బీసీలపై శిక్ష కాదు, ప్రభుత్వాలపై శాపం!""మేము అడగం॥"% డిమాండ్ చేస్తాం! 42% రిజర్వేషన్ మాకు హక్కు!""బీసీలను తక్కువ అంచనా వేసిన ప్రభుత్వాలకు ఇదే హెచ్చరిక!" తక్షణమే మీరు తీసుకొచ్చిన కోడ్లను ఉ పసంహరించుకొని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని 42 శాతం రిజర్వేషన్ తోనే స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని వారు డిమాండ్ చేశారు.. లేకపోతే ఈ స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకుంటామని. 42 శాతం రిజర్వేషన్ కల్పించేంతవరకు స్థానిక సంస్థల ఎన్నికలను జరగబోవని ఇవ్వమని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వీటితో పాటు ఆకాశమే దద్దరిల్లేలా నినాదాలు వినిపించాయి జై బీసీ %-% జై జై బీసీబీసీల ఐక్యత వర్ధిల్లాలిరిజర్వేషన్ మా జనం హక్కుబీసీల అన్యాయాన్ని మోపడానికి 46 జిఓ? %-% ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయడానికి 4 లేబర్ కోడ్లు?నాయకుల మాటల్లో ఆవేదన%-%ఆగ్రహం స్పష్టంగా పెల్లుబికింది: మా రిజర్వేషన్లను మట్టికరిపించడం అంటే బీసీల గొంతు కోయడమే!"46 జిఓ ద్వారా మమ్మల్ని వెనక్కి నెట్టే కుట్రను బీసీ జేఏసీ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదు!""నాలుగు లేబర్ కోడ్లతో కార్మికుల వెన్ను విరిచే ప్రయత్నం॥"% ఇది ఆఖరి హెచ్చరిక మాత్రమే!"ఈ మాటలతో నిరసనకారుల మధ్య రగిలిన ఆత్మవిశ్వాసం॥"% ప్రభుత్వాలను కూడా ఆలోచింపజేసే స్థాయిలో ఉంది. బీసీల పోరాటం తేలిక కాదు ు "మేము లేస్తే అలలు కాదు, తుఫాన్లు వస్తాయి!"నాయకులు స్పష్టంగా పేర్కొన్నది:"ఇంక ముందునుంచి బీసీలు నిశ్శబ్దంగా ఉండే రోజులు పోయాయి. మమ్మల్ని ఎవరూ అడ్డుకోలేరు, ఆపలేరు.మేము తలుచుకుంటే రాబోయే రోజులు బీసీలదే రాజ్యం. మా న్యాయ పోరాటం ఇప్పుడు మొదలైంది మాత్రమే."ఇంతకాలం ఓర్పును బలహీనతగా భావించిన ప్రభుత్వాలకు బీసీలు సమాధానం ఇచ్చారు ఓర్పు మా ఆయుధం॥"% కానీ ఆగ్రహం మా అగ్నిపర్వతం. దాన్ని వెలిగించకండి!"ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు మరియు మణుగూరు మండల బీసీ సంక్షేమ సంఘం నాయకులుతెలంగాణ రాష్ట్ర కార్యదర్శి , ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్.బుర్ర సోమేశ్వర్ గౌడ్రావ అధ్యక్షులు జి.విమండల ప్రధాన కార్యదర్శి ,పెనుగొండ సాంబశివరావుమణుగూరు మండల బీసీ సంక్షేమ సంఘం.కోశాధికారి పొడిల వీరబాబు.మహిళా అధ్యక్షురాలు బా.శెట్టి కవిత మండల ప్రధాన కార్యదర్శి రమాదేవిప్రచార కమిటీ చైర్మన్ నరసమ్మగారి సలహాదారు రోహిణి యాదవ్పంద్రమౌళి, శిరీష, గుర్రం శ్రీను, మధు, బుర్ర సదానందం గౌడ్తో పాటు వందలాది బీసీ నాయకులు, సంఘాలు, యువత పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**- కాట్ల యాదయ్య గౌడ్.**



మాడ్గుల,నవంబర్ 25(నిజం చెపుతాం):రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమములో భాగంగా మంగళవారం మాడ్గుల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్ గ్రామపంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి,లతో కలిసి ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు.స్వయం కృషితో ఎదగడానికి స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రోత్సహిస్తూ సాంప్రదాయకంగా చీరలతో గౌరవించిందని, మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి సాధ్యమని అన్నారు.కోటి మంది మహిళలకు డిసెంబర్ 9లోగా పంపిణీ చేయాలని,అభల సభల గా మారాలనే బృహత్తర నిర్ణయం రేవంత్ రెడ్డి స్వప్నం అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలే అభ్యర్థుల విజయానికి నాంది పలుకుతాయని యాదయ్య గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదిని వెంకట్ రెడ్డి, మారెపల్లి శివ, లక్ష్మీ నారాయణ, రేవంత్ మిత్ర మండలి అధ్యక్షుడు భాస్కర్,విఓ సర్మద, వెంకటమ్మ,వరమ్మ, లబ్దిదారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

నిజం చెబుతాం నవంబర్ 25 కడ్తాల్: మండల పరిధిలోని రావిచేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల 200మంది విద్యార్థులకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం క్రీడా దుస్తులను ఉ ప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్, మాజీ జడ్పీటీసి ఉప్పల వెంకటేష్ స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని కోరారు.విద్యార్థి, విద్యార్థినులకు క్రీడా దుస్తులు అందజేయడమే కాకుండా పాఠశాలకు కావాల్సిన సౌకర్యాల కల్పనలో తమ సహాయ సహకారాలు అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు బొప్పిడి గోపాల్, యాదయ్య, వసంత, రంగయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రమేష్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు బాలకృష్ణ, లింగం, బీరప్ప, రవికుమార్, రాజు, కృష్ణయ్య యాదవ్, మల్లేష్ యాదవ్, గోపాల్ రెడ్డి, రవికుమార్, శేఖర్, సాయికుమార్, మొబీన్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



మాడ్గుల, నవంబర్ 25(నిజం చెపుతాం): మండల పరిధిలోని సుద్ద పల్లి గ్రామానికి చెందిన గ్యార చందు (24) నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతు స్వర్గస్తులైనారు.ఇట్టి విషయాన్ని పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ కళ్ళు రాజ వర్ధన్ రెడ్డి ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, మిషన్ భగీరథ మాజీ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆయన సమకూర్చిన 3 వేల రూపాయలు, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శివకుమార్ గౌడ్ 3వేల రూపాయలు కొప్పుల శ్రీరాములు,మాజీ ఎంపీటీసీ గ్యార వెంకటయ్య 2000 చొప్పున, గ్రామ మాజీ కోఆప్షన్ నెంబర్ వేరెడ్డిపల్లి గురునాథం 20 కేజీల బియ్యం అందించి వారి కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని చెప్పారు.ఈ కార్యక్రమంలో తోట శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్, శ్రీను వినోద్ కుమార్ అంజి అబ్బయ్య విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎలక్షన్ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో పరిశీలించిన అధికారులు



హుజూర్నగర్ మండలం నవంబర్ 25 నిజం చెపుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం లోని త్వరలో జరగబోయే గ్రామపంచాయతీ ఎలక్షన్ల సందర్భంగా మండలంలోని 11 గ్రామపంచాయతీల పరిధిలోగల పోలింగ్ కేంద్రాలను హుజూర్నగర్ ఇన్స్పెక్టర్ బండి మోహన్ బాబు ఎంపీ ఓ లావణ్య ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగినది 11 గ్రామపంచాయతీ లో 110 పోలింగ్ కేంద్రాలు 27 లొకేషన్ లో పరిశీలించినారు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రానికి వచ్చే ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని వారు అధికారులు ఆదేశించారు ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ మౌనిక మంత్రి ప్రగడ గిరిజా కుమారి పంచాయతీ కార్యదర్శులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బి సి ఐక్య వేదిక కే.పి. హెచ్.బి అధ్యక్ష, కార్యదర్శుల నియామకం



శేరిలింగంపల్లి, నవంబర్ 25 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - 2026, 2027కు గా ను తెలంగాణ రాష్ట్ర బిసి ఐక్యవేదిక కార్యవర్గ నియామకం విస్తరణలో భాగంగా కే పీ హెచ్ బి కాలనీ తాతి వెంకటయ్య , వెంకటసుబ్బయ్య లను అధ్యక్ష కార్యదర్శులుగా నియమించి నియామక పత్రం లను అందజేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్. 2026, 2027 కు గాను కార్యవర్గ నిర్మాణ కార్యక్రమంలో పైన తెలిపిన వెంకటయ్య ని వెంకటసుబ్బయ్య ని కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిగా నియమించి నియామక పత్రంలను ఇవ్వడం జరిగింది ముఖ్యంగా బీసీ ఉద్యమ ప్రస్థానంలోఉపాధ్యక్షులు, మొత్తం కార్యవర్గా న్ని నియమించుకొని బీసీలకు బహుజనులకు రాజ్యాధికారం వచ్చేవరకు అందరితోపాటు పోరాటం ఉ ద్యమంలో పాల్గొనాలని కార్యవర్గానికి ప్రతి దాంట్లో సహకరించాలని సూచించడం జరిగింది అధ్యక్ష కార్యదర్శుల నియామకం రెండు సంవత్సరాల పాటు ఉంటుంది బీసీలకు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను కలుపుకొని సేవ చేస్తూ సమస్యల పరిష్కారంలో భాగస్వాములై అందరితో కలిసి పని చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ ముఖ్య నాయకులు తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ సంఘం అధ్యక్షులు భూమన్న యాదవ్ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ సెక్రెటరీ బట్టు రాజు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గిరి చారి వెంకటయ్య వెంకటయ్య వెంకటసుబ్బయ్య పాల్గొన్ని నియామక పత్రాలు అందజేయడం జరిగింది. బేరి రామచంద్ర యాదవ్ మరియు రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు భూమన్న యాదవ్ అన్ని బీసీ సంఘాలు కుల సంఘాలు కార్యవర్గాలను నియమించుకొని సామాజిక న్యాయం విద్యా వైద్యం అన్నింట మనం ఎంతో మనకంత మన ఓటు మనవేసుకుని రాజ్యాధికారం సాధిద్దామని అన్ని సమస్యలను పరిష్కరించుకుందామని పేదరిక నిర్మూలన సామాజిక న్యాయమే ముఖ్యభూతమని ప్రసంగించడం జరిగింది.

# ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం



హుజూర్నగర్ మండలం నవంబర్ 25 నిజం చెపుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామపంచాయతీలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి ఇందిరమ్మ చీరల కార్యక్రమం మహిళలకు చాలా సంతోషమని వారన్నారు ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో వేపల సింగారం గ్రామంలో ఎంతో అభివృద్ధి చేస్తున్నాము ఇంకా చేస్తాము ప్రజలు ఎటువంటి ఇబ్బంది వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అందుబాటులో ఉంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తర్వాత ముఖ్యమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో ఇప్పుడే మహిళలకు రెండు కోట్ల రూపాయలు చిల్లర వడ్డీ రాయితిని వేయటం కూడా జరిగినది కాబట్టి మీరు ఇంత మంచి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీని కాపాడుకోవాలి మహిళలకు ఈ చీర చూడగానే కట్టుకోవాలని భావనతో ఆలోచించి మంచి డిజైన్తో ముఖ్యమంత్రి తయారు చేయించినారు ఈ చీరను కట్టుకొని రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఈసారి కూడా మహిళలకే మన సర్పంచ్ కేటాయించడం జరిగినది రేపు నిలబడే సర్పంచ్ అభ్యర్థిని ఆశీర్వదించి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించు కోవాలని కోరినారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్ మంగమ్మ వి.వికేలు కోటమ్మ శైలజ మాజీ సర్పంచ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చక్కర వీరారెడ్డి మాజీ ఎంపీటీసీ రెక్కల ఆదినారాయణ రెడ్డి మాజీ పిఏసిఎస్ చైర్మన్ కుందురు శ్రీనివాస్ రెడ్డి చక్కర రాంబాబు రెడ్డి బూనిపల్లి నాగిరెడ్డి మహిళలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# జిహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.






శేరిలింగంపల్లి, నవంబర్ 25 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - హైదరాబాద్ ట్యాంక్ బండ్ లోని హైదరాబాద్ మహానగర పాలక సంస్థ జిహెచ్ఎంసీ కౌన్సిల్ ప్రస్తుత పాలకవర్గం పదవి కాలంలో చివరి సమావేశం జిహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో పలు హైదరాబాద్ ఎమ్మెల్యే లు, జిహెచ్ఎంసీ కార్పొరేటర్లతో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... శేరిలింగంపల్లి డివిజన్ లో ముఖ్యంగా శానిటేషన్ పై దృష్టి సారించాలని, వీధి దీపాలు, సి ఆర్ ఎం పి రోడ్లు, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత అధికారులను ఆదేశించి తగిన చర్యలు చేపట్టి సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరించి శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధికి సహకరించాలని మేయర్ గారిని విజ్ఞప్తి చేశారు. సమావేశ విరామంలో ఫోటో సెషన్ లో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.

# జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాని విజయవంతం చేయండి



హుజూర్ నగర్ నవంబర్ 25 నిజం చెపుతాం న్యూస్ కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా నవంబర్ 26 2025న జిల్లా కేంద్రాలలో జరుగు ప్రదర్శనలు ధర్నాలను విజయవంతం చేయాలని.సంయుక్త కిసాన్ మోర్చా హుజూర్నగర్ మండల కమిటీ. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో కంబాల శ్రీనివాస అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం హుజూర్నగర్ పట్టణంలో సిపిఐ ఆఫీస్ లో జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి,పశ్యపద్మ ,పల్లె వెంకట్ రెడ్డి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు,పోటు లక్ష్మయ్య ఎ ఐ కేఎంఎస్ జిల్లా అధ్యక్షులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పశ్యపద్మ మాట్లాడుతూ రైతాంగ వీరోచిత పోరాట ఫలితంగా కేంద్ర పాలకులు 2021 డిసెంబర్ 9వ తారీఖున రైతులకు ఇచ్చిన లిఖితపూర్వక హామీలను అమలు చేయాలని, పంటలకు మద్దతు ధరల (సి2ం50) గ్యారెంటీ చట్టం చేయాలని, దేశవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా మండల కేంద్రాలు ఏర్పాటు చేయాలని, వరి ధాన్యం తేమ పరిమితి 17 శాతం నుండి 22 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు.రైతుల వ్యవసాయ కార్మికుల రుణాలను మాఫీ చేయాలని మైక్రో ఫైనాన్స్ దోపిడీలను అరికట్టాలని వడ్డీ లేని రుణాలు రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంపద పన్ను 2% వారసత్వం పన్ను 33% ఒక శాతంగా ఉన్న శతకోటీశ్వరులపై మోపాలని తద్వారా దేశ జీడీపీని 9 శాతానికి పెంచాలని తద్వారా సామాన్య ప్రజల కనీస అవసరాలు ఆహారము గృహ వసతి వైద్యవసతి ఉపాధి కల్పన తదితర సమస్యల ను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎరువుల సబ్సిడీ 87 వేల కోట్లు కుదించటం వల్ల ఎరువుల కొరత విపరీతంగా పెరిగింది. ఈ డబ్బును బడ్జెట్లో కేటాయించాలని డిమాండ్ చేశారు.

# మహిళలకు ఇందిర మహిళ చీరలు, వడ్డీ లేని రుణాలు








**- పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ .**

మహబూబాబాద్, నవంబర్.25, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్ )రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళల ఆర్థిక అభివృద్ధి సంక్షేమం కోసం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ, ఇందిర మహిళ చీరల పంపిణీ కార్యక్రమం మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గిరిజన భవన్ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో, కురవి మండల కేంద్రంలో ముఖ్య అతిదిగా ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ పాల్గొని పంపిణీ చేశారు మహబూబాబాద్ నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ వడ్డీ లేని రుణాలు 2 కోట్ల 70 లక్షల 195 రూపాయల చెక్ పంపిణీ చేశారు, ఇందిరా మహిళ శక్తి చీరలు పంపిణీ చేసి కార్యక్రమానికి హాజరైన మహిళ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు డోర్నకల్ నియోజకవర్గంలోని కురవి మండల కేంద్రంలో ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ పాల్గొన్నారు వడ్డీ లేని రుణాలు 48 కోట్ల 89 లక్షల ముప్పై తొమ్మిది వేల రూపాయల చెక్ పంపిణీ చేశారు, ఇందిరా మహిళ శక్తి చీరలు పంపిణీ చేసి కార్యక్రమానికి హాజరైన మహిళ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు కాంపెల్లి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చింతపల్లి మరియు కందికొండ గ్రామాల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిబంధనలు అనుసరించి వరి ధాన్యం కొనుగోలు చేయాలని అధికారి వర్గాలకు సూచించారు. రైతులు ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకే తమ ధాన్యాన్ని విక్రయించి ప్రయోజనం పొందాలని పిలుపునిచ్చారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, కొనుగోలు కేంద్రాల్లో తూకాలు, బస్తాలు, గోడౌన్ సౌకర్యాలు లాంటి అంశాలు పర్యవేక్షణలో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, డీఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిఎహెచ్ఓ మరియన్న, మహిళా సమైక్య అధ్యక్షురాలు స్వరూప, కవిత, ట్రేని డిప్యూటీ కలెక్టర్ ఐతు నితీష్ కుమార్, స్థానిక తహసీల్దార్ రాజేశ్వరరావు, రఘుపతి రెడ్డి, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, కురవి,సీరోలు తహసిల్దార్ పున్నం చందర్, విజయ, మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్,అధికారులు, రైతులు స్వయం సహాయక సంఘాలకు మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ లలో పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీ యొక్క వేతనాలు విడుదల చేయాలి



మహబూబాబాద్,25,నవంబర్,టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలలో గెస్ట్ ఫ్యాకల్టీ గా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయనీల యొక్క వేతనం వెంటనే విడుదల చేయాలి జూన్ నుండి ఇప్పటివరకు వారికి ఒక్క నెల వేతనం కూడా ఇవ్వకుండా విధులు నిర్వహించేలాగా చేస్తున్నారు ఆరు నెలలు గడిచిన వారికి వేతనాలు ఇవ్వకపోవడం దురదృష్టకరం కుటుంబ పోషణ భారంగా ఉన్నప్పటికీ కూడా వారు ఆటో చార్జీలు పెట్టుకుని విద్యార్థులకు నష్టం జరగకుండా క్లాసులను బోధిస్తున్నారు. గెస్ట్ ఫ్యాకల్టీలుగా 29 మంది 14 కేజీబీవీ లలో విధులు నిర్వహిస్తున్నారు పి.జి.సి.ఆర్టి.లు గా, సి.ఆర్టి. లుగా, పి.ఈ.టి.లుగా, ఏ.ఎన్.ఎం.లుగా వీరంతా విద్యార్థులకు సేవలందిస్తున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి వారి యొక్క వేతనాలు వెంటనే విడుదల చేయాలని సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం మానుకోట జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న కోరారు.

# 18 ఏళ్లు పూర్తి చేసుకొని రేషన్ కార్డు కలిగిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుంది.

**- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**



జడ్చర్ల నవంబర్ 25, (నిజం చెపుతాం)ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాతృమూర్తి శశికళ రెడ్డి కోరిక మేరకు 18 సంవత్సరాలు నిండిన తెల్ల రేషన్ కార్డు ఉ ండి అర్హులైన ప్రతి మహిళకు చీరలు అందజేస్తామని తెలిపారుఈ చీరల పంపిణీ ఎస్ హెచ్ జి గ్రూపులకు మాత్రమే పరిమితం కాకుండా, రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళకు సమానంగా అందే విధంగా చర్యలు చేపట్టాం అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి మహిళకు చీరలు పారదర్శకంగా, ఎలాంటి లోపాలు లేకుండా పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ప్రతి ఇంటికి, ప్రతి అర్హురాలికి చీర అందేలా పర్యవేక్షణ బలోపేతం చేయాలని కూడా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సూచించారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తో ఎన్నికలు నిర్వహించాలి

**-రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి డాక్టర్ రమేష్**




తొర్రూరు నవంబర్ 25(నిజం చెప్పుతాం)స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తో కలిపి ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం 42 శాతం రిజర్వేషన్ సాధన సమితి,బీసీ, ఎస్సీ,ఎస్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో విశ్రాంతి భవనం నుండి ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్లో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ధర్నా చేపట్టారు. అనంతరం వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ చందా మల్లయ్య తో కలిసి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సర్పంచ్ ఎన్నికలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించి బీసీల ఓట్లతో పీఠం ఎక్కి స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీని అమలు చేయకుండా ఎన్నికలు నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే కేంద్రం నుండి 3 వేల కోట్ల రూపాయలు మార్చి లోగా విడుదలైతాయనే సాకుతో ఎన్నికలు నిర్వహిస్తున్నారని, జూబ్లీహిల్స్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అనుకూలంగా ఉంటుందని ఎన్నికల్లో వెళ్తున్నారని అన్నారు.రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీల అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి ఢిల్లీకి వెళ్లి రాబోయే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టే విధంగా ఒత్తిడి తీసుకురావాలన్నారు.అగ్రవర్ణాలకు ఈడబ్ల్యూఎస్ 10 శాతం రిజర్వేషన్లు కొద్ది రోజులోనే ఆమోదించుకున్న విషయం కేంద్ర ప్రభుత్వానికి తెలుసని గత 78 సంవత్సరాల నుండి అణగారి పోతున్న చట్టసభల్లో ప్రాతినిధ్యం లేకుండా బడుగు బలహీన వర్గాల కు చెందిన కులాలు వారి జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో చట్టబద్ధత కల్పించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు రాంపాక సుధాకర్ మహారాజ్, అన్నపురం వెంకన్న గౌడ్, సముద్రాల సోమయ్య, కొత్తూరు రమేష్, కొదునూరు సధాకర్,కుమారస్వామి,కస్తూరి పులేందర్, బౌరిశెట్టి అల్లా బాబు, డోనక ఐలయ్య,పుప్పాల మధుకర్,చిట్యాల శంకర్, కొండ యాకయ్య,ఎండి.మైపాషా, బొమ్మన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల పునరుజ్జీవానికి ప్రజా ప్రభుత్వ కట్టుబాటు: ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

**- మహిళా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వ భారీ వరం %-% రూ. 3.73 కోట్ల వడ్డీ లేని రుణాల పంపిణీ**



జడ్చర్ల నవంబర్ 25, (నిజం చెపుతాం)మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యత స్పష్టమైందని ఎమ్మెల్యే వ్యాఖ్యఆశా వర్కర్లకు యూనిఫామ్ చీరల పంపిణీ వడ్డీ రుణాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి స్వయం సహాయక సంఘాల ( ఎస్ హెచ్ జి) అభివృద్ధి, మహిళా సాధికారత పట్ల రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడిన ఆయన, గత ప్రభుత్వం ఈ పథకాలను నిర్లక్ష్యం చేసి మహిళా సంఘాలను మరుగున పడేశారని విమర్శించారు.ప్రస్తుత ప్రజా ప్రభుత్వం మహిళల ఆర్థిక పురోగతిని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంటూ, వడ్డీ లేని రుణాల పథకాన్ని పునరుద్ధరించడంతో పాటు, మహిళలకు స్వయంప్రతిపత్తిని పెంచే విధంగా వివిధ అవకాశాలను కల్పిస్తున్నదని అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, సోలార్ యూనిట్లు మంజూరు చేయడం ద్వారా ఆర్థిక అభివృద్ధికి కొత్త మార్గాలు చూపుతున్నదని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గంలోనీ 3455 స్వయం సహాయక సంఘాలకు మొత్తం రూ. 3,73,67,152 వడ్డీ లేని రుణాల చెక్కులను ఇవాళ అందజేయడం జరిగినట్లు వివరించారు. మహిళల ఆర్థిక స్థిరత్వం, కుటుంబాల అభివృద్ధి, గ్రామీణ సమగ్ర పురోగతిలో స్వయం సహాయక సంఘాల పాత్ర అపారమని గుర్తు చేసారు.అనంతరం ఆశా వర్కర్లకు యూనిఫామ్ చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నర్సింహులు , ఏఎంసి చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి , ఏఎంసి వైస్ చైర్మన్ రాజు గౌడ్ , కాంగ్రెస్ నాయకులు, అధికారులు, మహిళా సంఘాల అధ్యక్షులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ ఉమెన్ సేఫ్టీ డే సందర్భంగా అవగాహన సదస్సు






**- మహిళల రక్షణ షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం**
**- మహిళలు, చిన్నపిల్లలు, బాలికలు, విద్యార్థినిలకు షీ టీం భరోసా,**
**- ధైర్యంగా ఫిర్యాదు చేయండి ఫిర్యాదు చేసిన వివరాలు గోప్యంగా ఉంచుతాం**

మహబూబాబాద్, 25,నవంబర్, క్రైం రిపోర్టర్ (నిజం న్యూస్)తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళల ఫార్మసీ కాలేజ్, మహబూబాబాద్ నందు నేషనల్ ఉమెన్ సేఫ్టీ డే సందర్భంగా అవగాహన సదస్సు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్.శబరీష్ ఐపీఎస్ ఆదేశాలమేరకు షీ టీం ఎస్ఐ సునంద గవర్నమెంట్ నర్సింగ్ కాలేజ్ మహబూబాబాద్ నందు నేషనల్ ఉమెన్స్ సేఫ్టీ డే సందర్భంగా లైన్స్ క్లబ్ మహబూబాబాద్ వారి ఇన్విటేషన్ మేరకు షీ టీం అవగాహన కార్యక్రమంలో నిర్వహించినారు ఈ కార్యక్రమాన్ని మహబూబాబాద్ లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ బానోత్ వీరన్న గారు, సెక్రెటరీ. రవీందర్ రెడ్డి ట్రెజరర్ కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్ఐ సునంద గారు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ వస్తే లిఫ్ట్ చేయవద్దని, ముఖ్యంగా విద్యార్థినిలు సోషల్ మీడియాతొ జాగ్రత్త గా ఉండాలని తెలిపారు విద్యార్థినిలు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చదువుపై దృష్టి సారించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు మహిళల మరియు విద్యార్థినుల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు ఎవరైనా మహిళలపై అనుచితంగా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే ధైర్యంగా షీ టీం కి సమాచారం అందించాలని సూచించారు మా షీ టీం యొక్క మొబైల్ నెంబర్ 8712656935 కు ఫిర్యాదు చేయవచ్చునని ఫిర్యాదు వివరాలు గోప్యంగా ఉ ంచబడతాయని నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సూచించారు పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థినిలు గుర్తించి చదువుపై శ్రద్ధ పెట్టాలని తెలిపారు మీ కాలేజీ మరియు హాస్టల్ పరిసరాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు భద్రతా పరమైన ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారుఏదైనా సమస్య వచ్చినప్పుడు డయల్ 100 సేవలను వినియోగించుకొని సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని , అపరిచిత వ్యక్తుల వద్ద నుండి వీడియో కాల్స్ వస్తే లిఫ్ట్ చేయవద్దన్నారు సైబర్ నేరాలు జరిగితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలని వివరించారు ఈ కార్యక్రమం తదనంతరం మహబూబాబాద్ లైన్స్ క్లబ్ వారు మరియు ఫార్మసీ కాలేజ్ యాజమాన్యం నేషనల్ ఉమెన్స్ డే ని పురస్కరించుకొని షీ టీం ఎస్సై సునంద ను శాలువాతో సన్మానించడం జరిగిందిఇట్టి కార్యక్రమంలో గవర్నమెంట్ మహిళ ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. హేమలత మరియు వైస్ ప్రిన్సిపాల్ రోసీ మేడం, అధ్యాపక బృందం మరియు 200 మంది విద్యార్థినిలు,షీ టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సుధాకర్,అరుణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లె బోయిన్ పల్లిలో రైతులకు వరి విత్తనాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

జడ్చర్ల నవంబర్ 25, (నిజం చెపుతాం) మండలంలోని మల్లె బోయిన్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు వేదికలో వరి ధాన్యాల విత్తనాలను మంగళవారం శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థులకు వివరించారు.రైతులు నాణ్యమైన విత్తనాలు ఉపయోగించి అధిక దిగుబడి సాధించాలని, వ్యవసాయ రంగం బలోపేతం కావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసి మార్కెట్ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి , మాజీ సర్పంచ్ బుర్ల పద్మమ్మ వెంకటయ్య,పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి డిఎన్ఆర్ ఆర్థిక చేయూత

జడ్చర్ల నవంబర్ 25, (నిజం చెపుతాం) మండలంలోని రేవల్లిలి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త వీరమళ్ళ రాజు (45)లి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి (డిఎన్ఆర్) మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా రూ.5000/–లి అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయ్యూబ్ పాష మరియు ఊర్కొండపేట దేవస్థానం కమిటీ డైరెక్టర్ వెంకటయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ ఫరీద్ మరియు కాంగ్రెస్ నాయకులు రొద్ద బంగారు, మహ్మద్ ఖాజా,నీలయ్య,ఖలీల్ అహ్మద్,బాలయ్య,శేఖర్,రొద్ద బాలమైసయ్య,కర్రోళ్ల పెంటయ్య, దూల్ల రాములు,చర్లపల్లి బాలయ్య,శాంతయ్య, చిన్నయ్య,లింగమయ్య,కర్రోళ్ల గోపి,కృష్ణయ్య,వెంకటయ్య,గాడిల కృష్ణయ్య,ఆమేర్,రసూల్ తదితరులు పాల్గొన్నారు



# నేషనల్స్ కిఎంపికైన ఉపాధ్యాయులు



జడ్చర్ల నవంబర్ 25, (నిజం చెపుతాం) అఖిల భారత సివిల్ సర్వీసెస్, తెలంగాణా సచివాలయ ఉద్యోగ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈనెల 6,7 తేదీలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కల్చరల్ పోటీల్లో ప్రతిభను ప్రదర్శించిన జడ్చర్ల ఉపాధ్యాయులు నేషనల్స్ కి ఎంపికయ్యారు. ఈ మేరకు పోటీల ఫలితాలను మంగళవారం నాడు సచివాలయ ఉద్యోగుల సంఘం వెలువరించింది. కేవలం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసమే నిర్వహించిన ఈ పోటీల్లో రాష్ట్రం నలు మూలల నుండి ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. శాస్త్రీయ సంగీతం, జానపద సంగీతం, వాయిద్య సంగీతం, గాత్ర సంగీతం, లఘు నాటికల విభాగాలల్లో ఈ పోటీలు నిర్వహించగా జడ్చర్లకు చెందిన ఉపాధ్యాయ బృందం లఘునాటిక విభాగంలో పాల్గొన్నారు. ఇందులో ఎంపికైన వారు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారు. జడ్చర్లకు చెందిన ఉపాధ్యాయులు లఘునాటిక విభాగంలో భువనవిజయం నాటిక ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో శ్రీకృష్ణదేవరాయలు గా చక్రవర్తుల వేంకట రమణాచార్యులు, అల్లసాని పెద్దన గా పూదత్తు కృష్ణమోహన్, నంది తిమ్మన గా మల్యాచి రాఘ వేంద్రాచారి, ధూర్జటి గా రత్నశేఖర్ కల్వోజు, తెనాలి రామకృష్ణుడుగా భాస్కర్ యలకంటి, రామరాజ భూషణుడు (భట్టు మూర్తి)గా గుంత శ్రీనివాసులు, పింగళి సూరనగా రాసమల్ల నర్సిములు, అయ్యల రాజు రామభద్రుడుగా బందారపు నిమ్మయ్యగౌడ్, మాదయగారి మల్లనగా దార్ల రాఘవేంద్రాచా ర్యులు,నరసకవిగా నరేష్ గౌడ్ సురగౌని, కవి శిఖామణిగా అలకుంట అనంతరాములు పాల్గొన్నారు.

# మద్యం నిబంధనలు అతిక్రమించొద్దు -తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల రాము

కొత్తగూడ మండల రిపోర్టర్ నవంబర్ 25(నిజం న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నూతన మద్యం టెండర్ల తో నూతన%శీ% గ మద్యం షాపులను డిసెంబర్ 01 2025 నుండి రాష్ట్ర వ్యాప్తంగ ప్రారంభించనుంది.ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల నాయకుల సమావేశంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ" రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల రాము మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం టెండర్లకు ఇచ్చినటువంటి గెజిట్ ను మద్యం లైసెన్స్ దారులు పాటి%శీ%చాలని ఉమ్మడి కొత్తగూడ మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతాలు కావున ఎక్సేంజ్ అధికారులు ఎప్పటికప్పుడు పరివేక్షించాలని రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం టెండర్ల కీ ఇచ్చిన గెజిట్ పాటించని యెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..కార్యక్రమం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ" జిల్లా అధ్యక్షులు కుంజ నర్సింగ రావు, ఆదివాసీ సేన జిల్లా అధ్యక్షులు కల్తీ నరేష్, "తుడుం దెబ్బ"కొత్తగూడ మండల అధ్యక్షులు పూనేం సందీప్,ప్రధాన కార్యదర్శి మల్లెల సారయ్య లు పాల్గొన్నారు.

# సింగరేణిలో..లేబర్ కోడుల పత్రాలను దగ్ధం చేసిన కార్మిక సంఘాలు

**- నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్...**



రామగుండం నవంబర్ 25,( నిజం న్యూస్)నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ..సింగరేణి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో.. మంగళవారం అర్జీ వన్ జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద, ఉద్యోగులు అందరు నల్ల బ్యాడ్జీలు ధరించి,లేబర్ కోడుల పత్రాలను దగ్ధం చేసి,కేంద్ర ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చేశారు.అనంతరం ఎస్ ఓ టూ జనరల్ మేనేజర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు,ఇజ్జగిరి రాజు,జబ్బార్,సాయి రెడ్డి,వడ్డెపల్లి శంకర్ లు పాల్గొన్నారు.

# సింగరేణి గనుల్లో నిరసన ధ్వనులు! మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయకపోతే?నిరవధిక సమ్మెలకు వెనకాడం





**- ఐ కృష్ణ జి ఎల్ బి కే ఎస్-ఐ ఎఫ్ టి యు వర్కింగ్ ప్రెసిడెంట్**

రామగుండం నవంబర్ 25,( నిజం న్యూస్)కేంద్రంలో అధికారంలో ఉన్న,భారతీయ జనతా పార్టీ మోడీ సర్కార్,29 కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చినందుకు నిరసనగా సింగరేణి వ్యాప్తంగా.. "నిరసనలకు" సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది.ఈ మేరకు రామగుండం రీజియన్ పరిధి లోని ఆర్ జి %×% ఏరియాలో..1,ఇంక్లైన్,2 ఇంక్లైన్, 2ఏ11ఇంక్లైన్ గనుల్లో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి ని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా..గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఐ క్రిష్ణ.మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం స్వతంత్ర భారతంలో అమలు జరుగుతున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి,కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా కార్పొరేట్ శక్తులకు పూర్తి స్వేచ్ఛ నిచ్చి కార్మికుల శ్రమను దోచుకోవడానికి కార్మిక ఉద్యమాలను అనచడానికి బడా పెట్టబడుదారుల ప్రయోజనాల కోసం మాత్రమే ఈ లేబర్ చట్టాల్ని తీసుకొచ్చారనీ అన్నారు.ఈ నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు ఉద్యమాలు ఆందోళన నలు నిర్వహించినప్పటికీ.కార్మిక ఉద్యమాలను కార్మిక సంఘాల చర్చలను పరిగణలోకి తీసుకోకుండా నిరంకుశంగా నేడు అమలు చేయుటకు మోడీ ప్రభుత్వం పూనుకుందని,ఈ నాలుగు కార్మిక చట్టాలు భవిష్యత్తులో..కార్మిక వర్గానికి ఉరి తాళ్ళుగా మారుతాయి అని. అన్నారు.ఈ నాలుగు లేబర్ కోడ్స్ ను నిలిపివేయక పోతే సింగరేణి కార్మికులు నిరవధిక సమ్మెలకు వెనకాడరని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో..జి ఎల్ బి కే ఎస్–ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ నరేష్,ఈదునూరి రామకృష్ణ, రామగుండం రీజియన్ అధ్యక్షులు,ఎస్ ప్రసాద్,చింతల శేఖర్ (ఆర్.జి1అధ్యక్ష కార్యదర్శులు) జి రాములు ఏఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు,ఐ రాజయ్య సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.కొమురయ్య, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడిపై ఘర్షణ

**- నీలం బిక్షపతి విమర్శలు..**



రామగుండం నవంబర్ 25,( నిజం న్యూస్)టీఆర్ఎస్ పార్టీ మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించడంపై,స్థానిక తెలంగాణ రాష్ట్ర సమితి డెమోక్రసీ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు నీలం బిక్షపతి మండిపడ్డారు. ఈ నిరసనపై తీవ్ర స్థాయిలో..విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే చందర్ చేపట్టిన ఈ నిరసన కార్యక్రమం సరియైన పద్ధతి కాదు.అని అన్నారు.గత పదేళ్ల టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో..రామగుండం నియోజకవర్గ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా,వారి స్వార్థం కోసం పనిచేశారని, పేర్కొన్నారు.గతంలో కాంట్రాక్ట్ కార్మికులు 45 రోజులు నిరసన చేస్తూ ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడించినప్పుడు, అప్పటి ఎమ్మెల్యేగా ఉన్న చందర్ వారిని "మీరు సింగరేణి కాంట్రాక్టులు కానే కారు"అని గర్జించి చెప్పారని విమర్శకులు గుర్తు చేశారు.ప్రస్తుత ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఠాకూర్ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల కష్టాల గురించి మాట్లాడారని, రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సుమారు..20 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారని, అసెంబ్లీలో ప్రస్తావించిన మక్కన్ సింగ్,గెలిచిన కొన్ని రోజుల వ్యవధిలోనే వారికి దసరా బోనసులు ఇప్పించారని గుర్తు చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే హయాంలో..రామగుండం చుట్టుపక్కల జరుగుతున్న అభివృద్ధి,రోడ్లు,డ్రైనేజీ పనులను చూసి ఓర్వలేకనే టీఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారాలు చేస్తున్నారని స్థానిక మండిపడుతున్నాయి. మంచి నాయకుడిపై అబాండాలు మోపాలని చూస్తున్న వీరిని ఏమనాలో అర్థం కావడం లేదు అంటూ..నీలం బిక్షపతి విమర్శలు చేశారు.

# 108 అత్యవసర సేవలు పకడ్బందీగా నిర్వహించాలి

**-ఆడిట్ అధికారి గుమడాల వెంకటేశ్వర్లు.**



బయ్యారం:నవంబర్.25.(నిజం చెపుతాం)జిల్లా వ్యాప్తంగా 108 అత్యవసర సేవలు నిర్వహణనుపకడ్బందీగా నిర్వహించాలని,108 అత్యవసర సేవల ఆడిట్ అధికారి గుమ్మడాల వెంకటేశ్వర్లు బుధవారం బయ్యారం మండల పరిధిలోని రెండు 108 వాహనాలను ఆడిట్ చేశారు.ఈ సందర్భంగా అత్యవసర సేవలలో 108 యొక్క ప్రాధాన్యత, ఔషధాల తనిఖీ,కాలం చెల్లిన మందులు,వాటి యొక్క పనితీరుని ఈఎంటి వేమిశెట్టి నరేష్,పైలెట్ రాంబాబులను అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీల్లో డిస్టిక్ మేనేజర్ బత్తిని మహేష్ కుమార్,ఉమ్మడి జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్,తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే పెద్ద ఆస్పత్రి సౌకర్యాల లేమితో రోగుల అవస్థలు

**- నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించిన ఎం సిపిఐ (యు) బృందం**
**- తక్షణమే సదుపాయాలు కల్పించాలి**
**- ఎం సిపిఐ (యు) నేతల డిమాండ్**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి నవంబర్ 25(నిజం న్యూస్)పేద ,మధ్యతరగతి ప్రజల రోగుల కోసం నిర్మించిన నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు లేమితో రోగులు నానా అవస్థలు పడుతున్నారని రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ , కొత్తకొండ రాజమౌళి అన్నారు . ఈరోజు ఎంసీపీఐ (యు) నాయకుల బృందం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించడం జరిగింది .రోగుల దగ్గరికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. వంద పడకల ఏరియా ఆసుపత్రి నుండి 250 పడకల జిల్లా ఆస్పత్రిగా అప్ గ్రేట్ అయిన సిబ్బంది కొరత చాలా స్పష్టంగా కనిపిస్తుందన్నారు .టెక్నీషియన్స్ , శానిటేషన్ , సెక్యూరిటీ సిబ్బంది ఆసుపత్రికి తగిన విధంగా లేదన్నారు .సిబ్బందిని కొత్తగా రిక్రూట్మెంట్ చేయకపోవడం మూలంగా చాలా సమస్యలు తలెత్తుతున్నాయి అన్నారు .డాక్టర్ల కొరత కూడా ఉందని కార్డియాలజిస్ట్ , న్యూరాలజిస్ట్ లేకపోవడం మూలంగా ఆ వ్యాధికి సంబంధించిన రోగులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు .వందలాదిమంది పేషెంట్స్ ఈ ఆసుపత్రికి వస్తున్నారని సౌకర్యాల లేమితో రోగులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు .ఇప్పటివరకు ఆపరేషన్ థియేటర్ లేకపోవడం శోచనీయమన్నారు .ఇప్పటికైనా సరిపడా సిబ్బందిని నియమించి సరైన సౌకర్యాలు కల్పించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చి ప్రజల ప్రాణాలను కాపాడాలని వారు కోరారు .ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కలకోట్ల యాదగిరి , డివిజన్ నాయకులు గొర్రె సామెల్ ,కల్లపెల్లి రాకేష్ ,జన్ను విజయ , బెజ్జంకి పుష్ప , ఈసంపెల్లి గీత తదితరులు పాల్గొన్నారు .

# నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి,లేకుంటే మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడతాం

రామగుండం నవంబర్ 25, (నిజం న్యూస్) గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో నల్ల జెండాల తో కేంద్ర ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చేసిన హమాలీ కార్మికులు. ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్.నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ..గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో ఏఐటియుసి అనుబంధ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో..కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పై హమాలీ కార్మికులు నల్ల జెండాల తో మోడీ ప్రభుత్వానికి నిరసన వ్యక్తం చేశారు.మంగళవారం జరిగిన ఈ నిరసన కార్యక్రమం లో ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్ పాల్గొని, మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో బలం ఉందని,ఇటీవల బీహార్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి అధికారం లోకి వచ్చామనే అహంకారంతొ తన మంద బలంతో కార్మిక వర్గం దశాబ్దాల పాటు,పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడు లుగా విభజించి నవంబర్ 21 నుండి అమలు కోసం నోటిఫికేషన్ జారి చేసి దేశంలో ఉన్న కోట్ల మంది సంఘటిత,అసంఘటిత రంగంలో ఉన్న కార్మికుల కు బిజేపి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని లేకుంటే బిజేపి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ఏఐటియుసితో మిగతా అన్ని కార్మిక సంఘాల ను కలుపుకొని,ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా,నవంబర్ 26 జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఇంకా ఈ నిరసన కార్యక్రమం లో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య,రాంచందర్, జానీమియ,బండారి రవి,గాలి పెల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడులను రద్దు చేసేంతవరకు కేంద్ర ప్రభుత్వం పై ఆందోళనలు చేపడతాం



రామగుండం నవంబర్ 25, (నిజం న్యూస్) గనులు డిపార్ట్మెంట్ లలో నల్ల బ్యాడ్జీలు ధరించి కేంద్ర ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చేసిన కార్మిక సంఘాలు, కార్మికులు.కేంద్ర ప్రభుత్వం నవంబర్ 21నుండి,దేశంలో అమలు చేయడానికి 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడులను ప్రవేశపెట్టినందుకు వ్యతిరేకంగా మంగళవారం సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు డిపార్ట్మెంట్ లలో ఏఐటియుసి,ఐఎన్టీయుసి, సిఐటియు మరియు టిబిజికెఎస్ యూనియన్ ల కేంద్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు,సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని,గనులు డిపార్ట్మెంట్ లలో కార్మిక సంఘాల నాయకులు కార్మికులకు నల్ల బ్యాడ్జీలు పెట్టి, అధికారుల కు వినతి పత్రాలు ఇచ్చి నిరసన వ్యక్తం చేయడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను తెలిపారు.ఈ సందర్భంగా ఆయన జిడికె 2 వ ఇంక్లైన్ లో జరిగిన నిరసన కార్యక్రమంలో..పాల్గొన్న అనంతరం మాట్లాడుతూ,దేశంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం దుర్మార్గంగా తన మంద బలంతో పార్లమెంటు లో కార్మిక చట్టాల సవరణ పేరు తో బిల్లు ను ప్రవేశ పెట్టి,నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందని ఆయన ఆరోపించారు.నాలుగు లేబర్ కోడులను నవంబర్ 21 నుండి అమలు చేయడానికి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని,ఆయన ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం ఈ గెజిట్ నోటిఫికేషన్ ను అమలు చేయాలని,రాష్ట్ర ప్రభుత్వాల పై ఒత్తిడి చేస్తుందని ఆయన విమర్శించారు.నాలుగు లేబర్ కోడ్ ల వల్ల ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న సంఘటిత,అసంఘటిత కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కనీస వేతనం అమలు కావని,ఏదైనా కార్మిక సమస్యల పై సమ్మె చేసే హక్కు కోల్పోతారని,కార్మికుల కు వేతనాల పెంపు కోసం యాజమాన్యం తో చర్చించే హక్కును కూడా లేకుండా చేశారని ఆయన ఆరోపించారు.లేబర్ కోడుల పేరుతో కార్మిక వర్గం పై కేంద్ర ప్రభుత్వం దాడి అని, ఇది అప్రజాస్వామికం అని,హక్కుల ను కాలరాయడమేనని ఆయన ఆరోపించారు.దేశంలో ఉన్న బడా పారిశ్రామిక సంస్థలకు,ప్రైవేటు సంస్థ లకు అనుకూలంగా లేబర్ కోడులను ప్రవేశ పెట్టారని ఆయన ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని గతంలో ఉన్న 29 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని లేకుంటే కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఒక్క తాటి పై నిలిచి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా నవంబర్ 26 న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు,సాయంత్రం 4 గంటలకు ఆర్జీ వన్ జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా ఏర్పాటు చేయనైనదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో.. ఏఐటియుసి నాయకులు మాదన మహేష్,బోగ సతీష్ బాబు,మానాల శ్రీనివాస్,పొన్నాల వెంకటయ్య,కారంపూరి వెంకన్న, అజీం పాషా,గుర్రం ప్రభుదాస్,నాయిని శంకర్,గొడిశల నరేశ్, చెప్యాల భాస్కర్, పొన్నం రంజిత్,దొంత సాయన్న,బండి మల్లేష్,దాసరి శ్రీనివాస్,అటికేటి రాజు,ఏవిఎస్ ప్రకాశ్, ఇజ్జగిరి రాజు దాసరి అనిల్,వేముల అశోక్ తదితరులు పాల్గొన్నారు.





# బయ్యారం పెద్ద చెరువులో చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే





**-కోరం కనకయ్య.**

బయ్యారం:నవంబర్. 25.(నిజం చెపుతాంరాష్ట్రంలో మత్స్యకార రైతులందరికి ప్రభుత్వం వంద శాతం రాయితీతో అందించే చేప పిల్లలను మత్స్యకార సంఘం రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు.బుధవారం బయ్యారం మండలంలో పెద్ద చెరువులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వంద శాతం రాయితీతో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా అందజేస్తున్న చాప పిల్లల పంపిణి కార్యక్రమానికి హజరై పెద్ద చెరువులో చేప పిల్లలను వదిలారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతాంగాన్ని అభివృద్ధి చేస్తూనే మత్స్య రైతులను కాపాడుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రాయితీతో చేప పిల్లలను పంపిణీ చేస్తుందని,బయ్యారం పెద్ద చెరువులో వరద వలన నష్టపోయిన మత్స్య రైతులందరికీ నష్ట పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,బిజ్జా వెంకటేశ్వర్లు,మత్స్య శాఖ డిపిఓ, ఎంపీడీవో దీపికా రెడ్డి,కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్,రాసమల్ల నాగేశ్వరరావు,తమ్మిశెట్టి వెంకటపతి, సంఘం అధ్యక్షులు సీతారాములు, ఏనుగులు రాకేష్,లడ్డు బాబు,కోరం సురేష్,చింత వెంకటరమణ,ఆర్ఐ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంట్రా డిస్టిక్ క్రికెట్ పోటీలకు ఎంపికైన మానుకోట16 మంది క్రీడాకారులు



మహబూబాబాద్, 25,నవంబర్, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్) అండర్ 14 ఇంట్రా డిస్టిక్ క్రికెట్ పోటీలకు ఎంపికైన మానుకోట కు చెందిన 16 మంది క్రీడాకారులు వివరాలు వెల్లడించిన మహబూబాబాద్ జిల్లా క్రికెటర్ అసోసియేషన్ అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి అండర్ 14 ఇంట్రా డిస్టిక్ క్రికెట్ సెలక్షన్స్ నవంబర్ 23 24 న వరంగల్ లోని కరుణాపురంలో జరగగా మానుకోటకు చెందిన 16 మంది క్రీడాకారులు ఇంట్రా డిస్టిక్ పోటీలకు ఎంపిక ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ ఇంట్రా డిస్ట్రిక్ట్ పోటీలకు మానుకోట కు చెందిన 16 మంది ఎంపికవడం సంతోషకరమని భవిష్యత్తులో రాష్ట్ర జాతీయ స్థాయికి మానుకోట టీం ఎదగాలని ఆకాంక్షించారు ఎంపికైన వారు ఎన్నో ఏళ్లుగా సమ్మర్ క్రికెట్ కోచింగ్ సెంటర్లో శిక్షణ తీసుకొని మంచి మేలుకోవాలి నేర్చుకొని ముందుకు పోతున్నారన్నారు భవిష్యత్తులో ఇంట్రా డిస్ట్రిక్ట్ పోటీలలో విజేతగా మానుకోట జిల్లా జట్టు ఎదగాలని ఆపై రంజీ ఐపీఎల్ జాతీయస్థాయికి మానుకోట క్రికెట్ కిరీటాకారులు ఎదిగి మానుకోటకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు వీరి ఎంపిక పట్ల కోచ్ మెతుకు కుమార్ ఆనందం వ్యక్తం చేశారు ఎంపికైన క్రీడాకారులు రాకేష్ ఈశ్వర్ తేజ్ వర్షిత్ విశ్వంత్ దర్శన్ మన్విత్ ఆకర్ష నందన్ రాజు తనై అభిలాష్ జిహాబ్ వర్షిత్ జీవన్ చంద్ ప్రేమ్ వర్షిత్ వంశీకృష్ణ తారక్ ఎంపికయ్యారు.

# బిసి జెఏసి ఆధ్వర్యంలో నర్సంపేటలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టి బొమ్మ దహనం






**- పాల్గొన్న బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

**- బీసీ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి నవంబర్ 25(నిజం న్యూస్)వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ జెఏసి వైస్ చైర్మన్ కడారి సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టి బొమ్మల దహనం కార్యక్రమంలో బీసీ జెఏసి వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను 42 శాతం అమలు చేయకుండా సర్పంచ్ ల ఎన్నికలకు వెళ్లడాన్ని నిరసిస్తూ రాష్ట్ర బిసి జెఏసి కమిటీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టి బొమ్మల దహనం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించిన తర్వాతనే ఏ ఎన్నికల నైనా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీని తుంగలో తొక్కి రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఎన్నికలకు వెళ్లడాన్ని తీవ్రంగా ఖండించారు. జిఓ 46 తో బీసీ లను రాజకీయ సమాధి చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో జిఓ నెంబర్ 9 విడుదల చేసిన ప్రభుత్వంమే ఇప్పుడు జీవో నెంబర్ 46 ను విడుదల చేసి బీసీలకు ద్రోహం చేసిందని జీవో నెంబర్ 46 ను రద్దు చేసే వరకు రాష్ట్ర ప్రభుత్వం పై బీసీల పోరాటం ఆగదని బీసీ రిజర్వేషన్లను తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 46 ను తక్షణమే రద్దు చేయాలని లేని పక్షంలో బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు చీకటి ఒప్పందం తోనే ఆగ మేఘాలతో జీవో నెంబర్ 46 తీసుకొచ్చిందని తెలంగాణ రాష్ట్రంలో అధిక శాతం రెడ్లను సర్పంచులుగా చేయడానికి అగ్రకుల నాయకులు బీసీలను రాజకీయంగా అణచివేయాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. అసెంబ్లీలో బిల్లు పెట్టి చట్టం చేసే సందర్భంలో రెండు పార్టీలు ఇప్పుడు మాట మార్చి బీసీలకు ద్రోహాన్ని తలపెడుతున్నాయని సర్పంచులను సైతం రాష్ట్రంలో అగ్రకులాలకే కట్ట పెట్టాలనే కుట్రతోనే 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్, బీసీ రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్, బిసి జేఏసీ వైస్ చైర్మన్ కడారి సురేష్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు విద్యాసాగర్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, నర్సంపేట మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్, దుగ్గొండి మండల నాయకులు దండు రాంబాబు ముదిరాజ్, కొలిపాక సుధాకర్, గౌరవ అధ్యక్షులు రామగిరి యాదగిరి స్వామి, బీసీ పవర్ రాష్ట్ర అధికార ప్రతినిధి మచ్చిక రాజు గౌడ్, బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ మండల కన్వీనర్ సంఘాల శివ, బీసీ పవర్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సంగినేని లకన్ ముదిరాజ్, జిల్లా కోఆర్డినేటర్ సునీల్, బీసీ నాయకులు శీరంశెట్టి రాజేందర్ పెరక, మద్దెల కొమురయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో మహిళలపై హింస నిర్మూలన దినోత్సవం

కాకినాడ, నవంబర్ 25 (నిజం ప్రతినిధి):స్థానిక ఆదిత్య డిగ్రీ , పీజీ కళాశాల జాతీయ సేవా పథకం మరియు శ్రీ సత్య దంత వైద్యశాలఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళలపై హింస నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్ నాయుడు తెలియజేశారు.మహిళలు మరియు బాలికలపై హింసను పరిష్కరించడం, పౌరులను రక్షించడంలో మరియు దీర్ఘకాలిక స్థిరత్వాన్ని కాపాడుకోవడం, మానవ హక్కులు మరియు గౌరవాన్ని నిలబెట్టడానికి మహిళలపై హింస నిర్మూలన దినోత్సవాన్ని అంతర్జాతీయ స్థాయిలో ప్రతి సంవత్సరం నవంబర్ 25 న నిర్వహిస్తారని అన్నారు.ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం జరిగింది. కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్లకార్డులతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ " సమాజం ప్రగతి సాధించాలంటే మహిళలను గౌరవించాలని" అన్నారు. నైతిక విలువలతో కూడిన గొప్ప సమాజాన్ని తయారు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ సత్య సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల అధినేత డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ "ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు ఉ ంటారని , హింసాత్మక ఘటనలకు అవకాశం లేకుండా మహిళామూర్తులను రక్షించుకోవాలని అన్నారు.



# ఆయా పోలీస్ స్టేషన్లో సందర్శించిన జిల్లా ఎస్పీ






**- సీరోలు మరిపెడ సర్కిల్ మరిపెడ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ డా.శబరీష్ ఐ పి ఎస్**

మహబూబాబాద్, 25,నవంబర్, క్రైం రిపోర్టర్ (నిజం న్యూస్) జిల్లా ఎస్పీ డా శబరీష్ మంగళవారం మహబూబాబాద్ జిల్లా పరిధిలోని సీరోల్, మరిపెడ సర్కిల్, మరిపెడ పోలీస్ స్టేషన్ను సందర్శించారు మరిపెడ కొత్త పోలీస్ భవన నిర్మాణ పనులు పరిశీలించారు ఆయా పోలీస్ స్టేషన్స్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ బయట లోపట పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నేరల గురించి పెండింగ్ కేసుల గురించి వివరాలు ఆరతీశారు రాబోయే గ్రామపంచాయితీ ఎన్నికల దృష్యా అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలన్నారు బౌగోలిక మ్యాప్ ద్వారా మండల పరిధిలో ఎన్ని గ్రామ పంచాయితీలు ఉన్నాయి అని విలేజ్ పోలీస్ ఆఫీసర్ (వీపీ ఓ) ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యత్మక గ్రామాల గురించి అడిగి శాంతియుతంగా గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగేలా చూసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాల వివరాలు వాటి పనితీరు తెలుసుకున్నారుగ్రామాలలో ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలన్నారుఅనంతరం పలు రికార్డులను, ఫైల్లను పరిశీలించి సూచనలు చేసారు సిబ్బందితో మాట్లాడి వారికీ ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి అన్నారుఆరోగ్యం పట్ల శ్రద్ధ వాహించాలని అన్నారు ఎస్పీ వెంట మరిపెడ సీఐ రాజకుమార్ గౌడ్, మరిపెడ ఎస్.ఐ విరభద్రం, సీరోల్ ఎస్.ఐ సంతోష్ అధికారులు సిబ్బంది ఉన్నారు.

# మత్స్య కార్మికులకు అండగా ప్రజా ప్రభుత్వం





**-పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

తొర్రూరు నవంబర్ 25(నిజం చెప్పుతాం)మత్స్యకారులకు ప్రజా ప్రభుత్వం అన్ని విధాలుగా నిలుస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.తొర్రూరు మండలంలోని అమ్మాపురం పెద్ద చెరువులో మత్స్యశాఖ 100 రాయితీతో ఉచిత చేప పిల్లలను మంగళవారం టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, మత్స్యశాఖ అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గంగపుత్రుల ఆర్థిక అభివృద్ధియే ధ్యేయంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేప పిల్లలు పంపిణీ చేసినట్లు తెలిపారు,అన్ని కుల వృత్తుల అభివృద్ధికి సీఎం రేవంత్ రేడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలోని చెరువులలో చేప పిల్లలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని,చేపల ఉత్పత్తి గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ముదిరాజులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ముదిరాజుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ మాట్లాడుతూ జిల్లాలో 350 చెరువులు 72 సొసైటీలు,4099 మంది సభ్యులు ఉన్నారని అన్నారు.ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులు కుంటలు మత్తడిపడి, తెగిపోవడం వల్ల మత్స్య కార్మికులకు నష్టం జరిగిందని, ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు.అమ్మాపురం చెరువు కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని నిధులు కేటాయించి కట్ట నిర్మించాలని కోరారు. నిరుపేద మత్స్యకారులకు 15 డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని, ముదిరాజుల గుడి నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి జనగాం శివప్రసాద్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి ముత్తినేని సోమేశ్వరరావు,ఎంపీడీవో కూస వెంకటేశ్వర్లు,ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకటాచారి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు మహబూబ్ రెడ్డి, ముద్దం విక్రం రెడ్డి, జూలూరు జగన్,అరవింద్, ముదిరాజ్ జిల్లా డైరెక్టర్లు ధనుంజయ్, నాగరాజు,నాయకులు ఉపేందర్, రమేష్, బ్రహ్మయ్య,బిక్షం,సాయిలు రాజు బాలయ్య, వీరేష్ నారాయణ, మత్స్యశాఖ అధికారులు శ్రీనివాస్, విష్ణు, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీ లేని రుణాలు మహిళలకు నిజమైన ఆర్థిక భరోసా





**- మహిళా గ్రూపులు బలపడితే కుటుంబాలు బలపడతాయి**

**- 2 కోట్ల66 లక్షలు రూపాయల చెక్కుల మహిళా సంఘాలకు పంపిణీ చేసిన**

**- పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి : సత్యనారాయణ మణుగూరు, నవంబర్ 25(నిజం చెపుతాం ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం గుట్ట మల్లారం గ్రామం నందు గల హనుమాన్ ఫంక్షన్ హాల్ నందు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మొత్తం 2,66,00,000 విలువగల చెక్కులను 2945 మహిళా సంఘాలకు అందజేశారు.మహిళల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం,స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించడం,గ్రామీణ కుటుంబాల ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేయడం.అనే లక్ష్యాలతో ఈ రుణాలు అందజేయబడినట్లు ఎమ్మెల్యే తెలిపారు.వడ్డీ లేని రుణాలు మహిళలకు నిజమైన ఆర్థిక భరోసాను అందించడమే కాకుండా, గ్రామస్థాయి అభివృద్ధిలో మహిళల పాత్రను మరింత బలోపేతం చేస్తున్నాయని ఆయన తెలిపారు.మహిళా గ్రూపులు బలపడితే కుటుంబాలు బలపడతాయి కుటుంబాలు బలపడితే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి ఇదే పినపాక అభివృద్ధి దిశ అని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ ప్రోత్సాహం తమ కుటుంబాలకు కొత్త ఆశలు, అవకాశాలు అందిస్తోందని అభినందనలు తెలిపారు.మహిళల ఆత్మవిశ్వాసం పినపాక పురోగతి, అభివృద్ధి యాత్రలో ప్రతి మహిళ భాగస్వామి.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్య చందన, ఎమ్ పి ఓ వెంకటేశ్వరరావు, బాబు, సి పి పి ఓ విజయలక్ష్మి, ఎమ్ ఎమ్ ఎస్ మౌనిక, ఏడు మండలాల ఏ పి ఎం లు, ప్రభుత్వ అధికారులు, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, పినపాక నియోజకవర్గం యూత్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, కాటబోయిన నాగేశ్వరరావు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.